# యదార్థస్మృతి ద్వారా సమర్థ స్వరూపంగా అయ్యి శక్తుల ద్వారా సర్వుల పాలన చేయండి .... 18-1-01

ఈరోజు అందరి మనస్సులో స్మృతులు వస్తున్నాయి. నలువైపుల ఉన్న పిల్లల నుండి అమృతవేళ నుండి స్నేహం యొక్క రకరకాల మాలలు బాప్‌దాదా మెడలో పడుతున్నాయి. వాటితో పాటూ స్మృతి మరియు ప్రేమతో కూడిన మనస్సు యొక్క పాటలు కూడా వింటున్నారు. వాటికి ఫలితంగా బాప్‌దాదాలు ఇద్దరు పిల్లలకు భిన్న, భిన్న శక్తుల యొక్క, వరదానాల మాలలను మెడలో వేస్తున్నారు. ఈ స్మృతిదివసం అంటే సమర్థ స్వరూపం యొక్క వరదానం ద్వారా సాకార ప్రపంచం యొక్క వేదికపై తండ్రిని ప్రత్యక్షం చేసే పిల్లల యొక్క విశేషస్మృతిదివసం. ఎందుకంటే సాకారంలో పిల్లలను సేవ కొరకు నిమిత్తం చేసి, సేవ అనే వేదికపై సింహాసనాధికారులుగా కూర్చోపెట్టి బాధ్యతా కిరీటాన్ని ధరింపచేసిన రోజు. పిల్లలందరూ బాబాకి సహయోగి అయ్యి నిమిత్తం అయ్యారు మరియు అవుతారు కూడా! పిల్లలు సేవలో ఉత్సాహ, ఉల్లాసాలతో ముందుకు వెళ్ళటం చూసి బాప్‌దాదా కూడా హర్షిస్తున్నారు. ప్రతి ఒక్క పిల్లవాడు నెంబర్‌వారీగా ధైర్యం మరియు ఉల్లాసంతో ముందుకు వెళ్తున్నారు. ఎక్కువ మంది పిల్లలు స్మృతి మరియు సేవలో నిమగ్నమై ఉంటున్నారు. ఈరోజు నలువైపుల ఉన్న పిల్లలందరూ ఏవిధంగా అయితే విశేషంగా బ్రహ్మాబాబా యొక్క ప్రేమలో లవలీనమై ఉంటారో అలాగే బ్రహ్మాబాబా కూడా పిల్లల యొక్క ప్రేమలో లవలీనమై ఉన్నారు.

ఈరోజు బ్రహ్మాబాబా పిల్లల యొక్క విశేషతలను చూస్తున్నారు. ప్రతి పిల్లవాని విశేషతలు ఎదురుగా వస్తుంటే బ్రహ్మాబాబా నోటి నుండి ఓహో పిల్లలు ఓహో, శభాష్ పిల్లలు శభాష్ అనే మాటలు వస్తున్నాయి. ఇంకా ఏమయ్యింది? ఎలాగైతే బ్రహ్మాబాబా ఓహో పిల్లలు, శభాష్ పిల్లలు అని అంటున్నారో అలాగే పిల్లలందరి నయనాల నుండి ప్రేమ యొక్క గంగా, యమునలు ప్రవహిస్తున్నాయి. ప్రతి బిడ్డ ప్రేమ అనే నదిలో లవలీనమై ఉన్నాడు. ఇది వతనం యొక్క దృశ్యం అలాగే సాకార ప్రపంచంలో కూడా ప్రతీ స్థానం యొక్క స్మృతి మరియు స్నేహం యొక్క దృశ్యాలను బాప్‌దాదా చూసారు. ఇప్పుడిక ముందు ఏమి చేయాలి? స్మృతి అయితే ఉంటుంది కానీ యదార్థస్మృతికి రుజువు స్మృతి ద్వారా సమర్థంగా అవ్వాలి. స్మృతి అనేది అతి శ్రేష్టమైనది. బ్రాహ్మణులుగా అయిన తర్వాత బాప్‌దాదా ద్వారా ఏదైతే జన్మసిద్ధ అధికారం లభించిందో అది ఒక్క సెకను స్మృతి ద్వారానే లభించింది. స్మృతి ద్వారానే అధికారాన్ని తెలుసుకున్నారు. నేను బాబా వాడిని, బాబా నావాడు అని హృదయంలో, మనస్సులో, బుద్ధిలో స్మృతి వచ్చింది. ఈ స్మృతి ద్వారా జన్మసిద్ధ అధికారానికి అధికారిగా అయ్యారు. ఈ స్మృతియే సర్వశక్తులకు తాళంచెవి. ఇది స్వర్ణిమ తాళంచెవి. బాబాకి పిల్లలుగా అయ్యారంటే నేను ఆత్మను అని స్మృతి వచ్చింది, నేను ఆత్మను, బాబా సంతానాన్ని అని ఎంత సమయంలో నిశ్చయం అయ్యింది? నిశ్చయం అవ్వటానికి సమయం పట్టవచ్చు కానీ ఎంత సమయంలో నిశ్చయం అయ్యింది? సెకనులో వ్యాపారం జరిగిపోయింది కదా! సెకనులో వారసత్వానికి అధికారులుగా అయిపోయారు. అధికారిగా అయితే అందరూ అయ్యారు. అయ్యారు కదా, అందరూ అయిపోయారా లేక అవుతున్నారా? అధికారిగా అయిపోయారా? ఇది పక్కాయేనా? మంచిది. డబల్ విదేశీయులు అధికారిగా అయిపోయారా?

Created by Universal Document Converter

పాండవులు అధికారిగా అయిపోయారు కదా! పక్కాయేనా? పక్కాయేనా? అయితే చాలా మంచిది. సర్వశక్తులను విశేషంగా బాబా నుండి వారసత్వంగా ప్రాప్తింప చేసుకున్నారా? ప్రాప్తింప చేసుకున్న వారు చేతులెత్తండి. మీరు సర్వశక్తులను పొందారా లేక కొందరు 8 శక్తులు, మరికొందరు 6 శక్తులు ఇలా పొందారా? మిమ్మల్ని మీరు మాస్టర్ సర్వశక్తివంతులుగా పిలుచుకుంటున్నారు కదా! శక్తివంతులు అని కాదు, సర్వశక్తివంతులు అని పిలుచుకుంటున్నారు. సర్వ అనే మాట గురించి బాప్‌దాదా అడుగుతున్నారు. మీ అందరికీ సర్వశక్తులు ఉన్నాయా? లేక కొందరికి కొన్ని శక్తులు మాత్రమే ఉన్నాయా? ఎవరూ లేరా? ఎవరూ చేతులు ఎత్తటం లేదు. అంటే మీరందరు మాస్టర్ సర్వశక్తివంతులు కదా, మంచిది. బాప్‌దాదా అడుగుతున్నారు - ఓ మాస్టర్ సర్వశక్తివంతులూ! ప్రకృతి, మాయ, స్వభావ సంస్కారాలు మరియు వాయుమండలం ద్వారా వచ్చే ప్రతి పరిస్థితిని సర్వశక్తుల ద్వారా ఎదుర్కోగలుగుతున్నారా? ప్రకృతి, మాయ, సంస్కారాలు, వాయుమండలం మరియు సాంగత్యదోషం ఈ అయిదింటినీ మీ శక్తితో ఆధీనం చేసుకున్నారా? చేసుకున్నారా? ఇది అయిదు ముఖాల సర్పం. ఈ అయిదు ముఖాలపై అధికారి అయ్యి నాట్యం చేస్తున్నారా? చేస్తున్నారా లేక సర్పం తలపైకెత్తి నృత్యం చేస్తుందా? సర్పం కూడా చాలా బాగా నృత్యం చేస్తుంది కదా! అలాగే ఏదైనా ఒక ముఖం మీకు నృత్యం చూపించటంలేదు కదా? ఎప్పుడైనా ఆ నృత్యం చూడాలనిపించటం లేదు కదా? ఈ అయిదు సర్పాలను మెడలో హారంగా చేసేసుకున్నారా? శేషశయ్యగా చేసేసుకున్నారా? మీ యొక్క అంతిమ మహాదేవ్, తపస్వీదేవ్, అశరీరీ స్థితి కలిగిన దేవాత్మకు, ఫరిస్తా ఆత్మకు స్మృతిచిహ్నంలో ఈ సర్పాలు కంఠహారంగా చూపించారు. ఎప్పుడైతే ఈ మాల ధరిస్తారో అప్పుడు బాబా యొక్క మాలలో మంచి నెంబర్‌లో సమీప మణిగా అవుతారు. విజయీమాల యొక్క సమీపమణిగా అవుతారు.

బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు, వర్తమాన సమయాను సారంగా విశేషంగా సహనశక్తి మరియు పరిస్థితులను ఎదుర్కునేశక్తి కర్మలో చాలా అవసరం. కేవలం మనస్సు లేదా వాణీ వరకే కాదు కర్మలో కూడా అవసరం. బాప్‌దాదా ఫలితం చూస్తే పిల్లల వద్ద శక్తులు ఉన్నాయి లేకుండా లేవు కానీ తేడా ఏమిటి? ఏ సమయానికి, ఏశక్తిని, ఏవిధితోకార్యంలో ఉపయోగించాలో ఆ సమయంలో విధిపూర్వకంగా ఉపయోగించటంలో లేదా కార్యంలో ఉపయోగించటంలో తేడా వస్తుంది. స్మృతి ఉంటుంది కానీ స్మృతిని సమర్థ స్వరూపంలోకి తీసుకురాలేకపోతున్నారు. స్మృతి మంచిగా ఉంది కానీ సమర్థత అప్పుడప్పుడు తక్కువగా, అప్పుడప్పుడు మంచిగా ఉంటుంది. స్మృతియే వారసత్వానికి అధికారిగా చేసింది. కానీ ఈ స్మృతి యొక్క సమర్థత విజయీగా చేసి విజయీమాల యొక్క మణులుగా చేస్తుంది. సమర్థతలను స్వరూపంలోకి తీసుకురండి. మనస్సులో ఉంది, బుద్ధిలో ఉంది కానీ మీ యొక్క స్వరూపంలో, ప్రతి కార్యంలో, ప్రతి శక్తిని ప్రత్యక్ష రూపంలోకి రావాలి. కనుక స్మృతిదినోత్సవం అయితే చాలా మంచిగా జరుపుకున్నారు కానీ ఇప్పుడు సమర్థతలను అంటే శక్తులను స్వరూపంలోకి తీసుకురండి. ఒకవేళ ఎవరైనా మిమ్మల్ని చూసినా మీ నయనాల ద్వారా సమర్థత యొక్క అనుభవం అవ్వాలి. ప్రతి మాట ద్వారా ఇతరులు కూడా సమర్థంగా అయిపోవాలి. సమర్థత యొక్క అనుభవం చేసుకోవాలి. సాధారణ మాటలు ఉండకూడదు, ప్రతి మాటలో ఏదైతే సమర్థత యొక్క వరదానం లభించిందో అది అనుభవం చేయిచండి. మనస్సు, బుద్ధి ద్వారా శ్రేష్టసంకల్పం మరియు యదార్ధ నిర్ణయం, శక్తి యొక్క వాయుమండలాన్ని స్వరూపంలోకి

Created by Universal Document Converter

తీసుకురండి. సాధారణ నడవడికలో కూడా ఫరిస్తాస్థితి యొక్క సమర్ధత కనిపించాలి. స్వయానికి మరియు ఇతరులకు కూడా డబల్‌లైట్ యొక్క అనుభవం అవ్వాలి. ఈవిధంగా ఉన్నారా? కనుక నడుస్తూ, తిరుగుతూ సమర్ధస్వరూపంగా అవ్వండి మరియు ఇతరులకు సమర్ధత ఇప్పించండి.

బాప్‌దాదా ఈరోజు బ్రహ్మాబాబాని ఒక విహారం చేయించారు. (బాప్‌దాదాలు ఇద్దరూ వెనువెంట ఉన్నారు) ఏమి విహారం చేయించారు? బ్రహ్మాబాబా అవ్యక్తమైన తర్వాత దేశ, విదేశాలలో అవ్యక్తజన్మ తీసుకున్నటువంటి బ్రాహ్మణులను చూపించారు. వారు ఎంతమంది ఉంటారు? సాకారరూపం కంటే అవ్యక్తరూపం యొక్క రచన చాలా పెద్దది. ప్రతి స్థానంలో అవ్యక్త రచన యొక్క ఆత్మలను బాబా ప్రత్యక్షం చేసారు. దానిలో మీరు కూడా ఉన్నారు కదా! మరియు ప్రతి ఒక్కరికీ బ్రహ్మాబాబా చాలా స్నేహం యొక్క సమీపదృష్టి ఇచ్చారు మరియు అవ్యక్త రచనకి ఒక విశేష బహుమతి కూడా ఇచ్చారు. ఇప్పుడు ఇక్కడ కూర్చున్న వారిలో సాకార బ్రహ్మ తర్వాత ఎవరైతే బ్రాహ్మణాత్మల రచనలోకి వచ్చారో వారు చేతులెత్తండి! చాలా మంది ఉన్నారు, మంచిది, చేతులు దించేయండి. ఎవరైతే సాకారరూపం యొక్క రచన ఉన్నారో వారు చేతులెత్తండి! చాలా కొద్ది మంది ఉన్నారు. ఇక్కడైతే కూర్చోలేరు కానీ వతనంలో అయితే అందరూ వస్తారు. అక్కడ (వతనంలో) ఎంత పెద్ద స్థానం కావాలంటే అంత పెద్ద స్థానం ఉంటుంది. కనుక బాప్‌దాదా అందరినీ వతనంలో ప్రతక్ష్యం చేసారు మరియు అహ్వానం ఇచ్చి పిలిచారు. అందరూ చాలా సంతోషిస్తున్నారు మరియు వారి కంటే ఎక్కువగా బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అటువంటి రత్నాలకు బాప్‌దాదా బహుమతి ఇచ్చారు. చాలా సుందరమైన, మచ్చలేని వజ్రం యొక్క కమలపుష్పం ఇచ్చారు. చాలా మెరుస్తూ ఉంది మరియు ఒక్కొక్క కమలం యొక్క ఆకులో రకరకాల శక్తులు ఉన్నాయి, రకరకాల రంగులతో మెరుస్తూ ఉన్నాయి. ఆవిధమైన మచ్చలేని వజ్రం యొక్క కమలపుష్పాన్ని మీ ఎదురుగా ప్రత్యక్షం చేసుకోండి. ఎంత శోభాయమానంగా ఉంటుందో! ప్రత్యక్షం అయ్యిందా? డబల్ విదేశీయులు ప్రత్యక్షం చేసుకున్నారా? టీచర్స్ ప్రత్యక్షం చేసుకున్నారా? పాండవులు ప్రత్యక్షం చేసుకున్నారా? మరియు మధురాతి మధురమైన మాతలు అయినందుకు శుభాకాంక్షలు. అధికారంలో విశేషంగా బాబా ద్వారా సర్వశక్తులు లభించాయా? లభించాయి అనేవారు చేతులెత్తండి! సర్వశక్తులు లభించాయి కదా? లేదా కొందరికి 7 శక్తులు, కొందరికి 6 శక్తులు ఇలా లభించాయా? మిమ్మల్ని మీరు మాస్టర్ సర్వశక్తివంతులు అని పిలుపించు కుంటున్నారు కదా, శక్తివంతులు అనటంలేదు, సర్వశక్తివంతులు అని అంటున్నారు. ముందు కూర్చున్నవారు సర్వశక్తివంతులేనా? బాప్‌దాదా సర్వ అనే మాట గురించి అడుగుతున్నారు. అందరూ సర్వశక్తివంతులేనా లేదా కొందరు శక్తివంతులా? అలా ఎవరైనా ఉన్నారా? ఎవరూ లేరా? నేను సర్వశక్తివంతుడిని కాదు, శక్తివంతుడిని అనేవారు ఎవరైనా ఉన్నారా? లేరా? ఎవరూ చేతులు ఎత్తడంలేదు. అయితే అందరూ మాస్టర్ సర్వశక్తివంతులు మంచిది. అయితే బాప్‌దాదా అడుగుతున్నారు – సర్వశక్తివంతులూ! ప్రకృతి యొక్క, మాయ యొక్క, మాయ యొక్క, స్వభావ, సంస్కారాల యొక్క, వాయుమండలం యొక్క పరిస్థితులలో సర్వశక్తివంతులేనా? ప్రకృతి, మాయ, సంస్కారాలు, వాయుమండలం – ప్రత్యక్షం చేసుకున్నారా? మాతలు ఈ విశ్వవిద్యాలయం యొక్క విశేషాత్మలు. అందరికీ ఏ విషయంలో ఆశ్చర్యం అనిపిస్తుంది? ఇంతమంది మాతలు శక్తులు అయ్యారు. ఇంతమంది మాతలు పవిత్రతా ప్రతిజ్ఞ ధారణ చేసి దేవీల రూపంలో పరివర్తన

Created by Universal Document Converter

అయ్యారు. ఎక్కువగా మాతలే కనిపిస్తున్నారు. కనుక బాప్‌దాదా ఈరోజు విశేషంగా అవ్యక్త రచనకి చాలా, చాలా ప్రేమ ఇచ్చారు మరియు వతనంలో పూలతోటను కూడా ప్రత్యక్షం చేసారు. పర్వతం కూడా ప్రత్యక్షం చేసారు వెనువెంట సాగరం కూడా ప్రత్యక్షం చేసారు మరియు చాలా ఎక్కువగా తిప్పించారు, ఆ సమయంలో బాబా తిరగడానికి ఫ్రీ ఇచ్చారు. బాల్, బ్యాట్‌తో ఆడించలేదు కానీ బాగా తిప్పారు. కొంతమంది స్నేహం యొక్క అలలలో తేలియాడు తున్నారు, కొంతమంది పర్వతంపై కూర్చున్నారు, కొంతమంది తోటలో తిరుగుతున్నారు. ఇలా బాబా ఈరోజు వతనంలో అవ్యక్త రచన యొక్క సభను ప్రత్యక్షం చేసారు.బాప్‌దాదా పిల్లలందరికీ ఇదే వరదానం ఇచ్చారు, సదా సర్వశక్తులతో జీవిస్తూ ఉండండి, ఎగురుతూ ఉండండి అని.

ఈరోజు స్మృతిదినోత్సవంలో బాప్‌దాదా యొక్క విశేషమంత్రం - స్మృతి స్వరూపంగా అయ్యి సమర్థతలను స్వరూపంలోకి తీసుకురండి. ఖజానాను గుప్తంగా ఉంచకండి. ప్రతి కర్మ ద్వారా బయటికి ప్రత్యక్షం చేయండి. ఏ ఆత్మకి అయినా దృష్టి ద్వారా అయినా, మాట ద్వారా అయినా, కర్మలో, సంబంధ, సంపర్కంలో అయినా వారికి సమర్థంగా అయ్యే సహయోగం ఇవ్వండి. సమర్థ స్వరూపం యొక్క స్నేహం ఇవ్వండి. బాప్‌దాదా ఇది కూడా చూస్తున్నారు, ఎవరైతే క్రొత్త,క్రొత్త పిల్లలు వస్తున్నారో వారిలో కొంతమంది ఏవిధంగా ఉంటారంటే వారికి బాప్‌దాదా యొక్క సహయోగం వెనువెంట బ్రాహ్మణాత్మల ద్వారా ధైర్యం మరియు ఉత్సాహ, ఉల్లాసాల యొక్క సమాధానం లభించే అవసరం ఉంది. చిన్న, చిన్న వారు కదా! చిన్నవారైనా ధైర్యం పెట్టుకుని బ్రాహ్మణులుగా అయితే అయ్యారు కదా! కనుక చిన్నవారిని శక్తులతో పాలన చేసే అవసరం ఉంది. ఇతర పాలన కాదు ఇప్పుడు శక్తినిచ్చే పాలన అవసరం. తొందర తొందరగా స్థాపనకి అవసరమైన బ్రాహ్మణాత్మలు తయారైపోవాలి. ఎందుకంటే తక్కువలో తక్కువ 9 లక్షల మంది తయారవ్వాలి కదా! కనుక శక్తుల యొక్క సహయోగం ఇవ్వండి. శక్తుల ద్వారా పాలన ఇవ్వండి. శక్తులను పెంచండి. ఎక్కువ వాదనలు చేసే శిక్షణ ఇవ్వకండి. శక్తి ఇవ్వండి. వారి యొక్క బలహీనతలు చూడకండి. వారిలో ఏ విశేషత లేదా ఏ శక్తి లోపంగా ఉందో అది నింపుతూ వెళ్ళండి. ఈరోజుల్లో నిమిత్తమైన ఆత్మలు ఈ పాలనకు నిమిత్తమయ్యే అవసరం ఉంది. జిజ్ఞాసువులు పెరగటం, సేవాకేంద్రాలు పెరగటం ఇది సాధారణమైన విషయమే కానీ ప్రతి ఆత్మను బాబా యొక్క సహాయం ద్వారా శక్తిశాలిగా తయారుచేయాలి. ఇప్పుడు ఇది అవసరం. సేవ అయితే అందరూ చేస్తున్నారు. సేవ చేయకుండా ఉండలేకపోతున్నారు కానీ సేవలో శక్తిస్వరూపం యొక్క తరంగాలు ఆత్మలకు అనుభవం అవ్వాలి. శక్తిశాలి సేవ చేయాలి. సాధారణ సేవ అయితే ఈరోజుల్లో ప్రపంచంలో చాలా మంది చేస్తున్నారు కానీ మీ యొక్క విశేషత, శక్తిశాలిసేవ చేయాలి. బ్రాహ్మణాత్మలకు కూడా శక్తి యొక్క పాలన అవసరంగా ఉంది. బాప్‌దాదా ఎదురుగా దేశ,విదేశాలలో పిల్లలు దూరంగా ఉన్నా కూడా ఎదురుగా ఉన్నారు. బాప్‌దాదాకి తెలుసు, అందరూ ఒకే మాట చెప్తున్నారు - మా యొక్క ప్రియస్మృతులు చెప్పండి, మా యొక్క ప్రియస్మృతులు చెప్పండి అని. బాప్‌దాదా దగ్గరికి అందరి యొక్క స్మృతి చేరుకుంటుంది. పత్రాల ద్వారా, నోటి ద్వారా, కార్డుల ద్వారా ఈరోజుల్లో అయితే ఈమైల్స్ ద్వారా కూడా పంపిస్తున్నారు. విజ్ఞాన సాధనాలు చాలా వచ్చేసాయి. బాప్‌దాదా దగ్గరికి సాధనాల ద్వారా కూడా స్మృతి చేసుకుంటుంది మరియు మనస్సు యొక్క ధ్వని ద్వారా కూడా స్మృతి చేరుకుంటుంది కానీ మనస్సు యొక్క ధ్వని తొందరగా

Created by Universal Document Converter

చేరుకుంటుంది. కనుక ఈరోజు ఎవరైతే మనస్సు ద్వారా, సాధనాల ద్వారా స్మృతి పంపించారో వారందరికీ బాప్‌దాదా ప్రియస్మృతులు చెప్తున్నారు.దానికి బదులుగా బాబా కోటానుకోట్ల ప్రియస్మృతులు ఇస్తున్నారు.

నలువైపుల మనస్సుతో సమీపంగా ఉండే సమర్ధ ఆత్మలకు, సదా సమయానికి ప్రతి శక్తిని స్వరూపం ద్వారా ప్రత్యక్షం చేసే శ్రేష్టాత్మలకు, సదా శక్తుల ద్వారా ఆత్మల యొక్క పాలనకు నిమిత్తమైన బాబాకి సహయోగి ఆత్మలకు, సదా ప్రతి ఒక్కరికి ధైర్యం, ఉత్సాహం మరియు ఉల్లాసం ఇచ్చి ఎగిరేకళలో ఎగిరేవారికి, సదా సమస్యలను సమాధాన రూపంలో పరివర్తన చేసుకునే విశ్వపరివర్తన ఆత్మలకు, స్మృతి స్వరూపం నుండి సమర్ధ స్వరూపంగా అయ్యే ఆత్మలకు బాప్‌దాదా యొక్క కోటానుకోట్ల ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సమయప్రమాణంగా స్వరాజ్యాధికారి అయ్యి సర్వ ఆత్మిక సాధనాలను తీవ్రంగా మరియు బేహద్‌గా కార్యంలో ఉపయోగించండి .... 4-2-01

ఈరోజు బాప్‌దాదా విశ్వం యొక్క అన్ని వైపుల ఉన్న తన యొక్క స్వరాజ్యాధికారి పిల్లల యొక్క రాజ్యసభను చూస్తున్నారు.ప్రతి ఒక్కరు స్వరాజ్యాధికారి, పవిత్రత యొక్క లైట్ కిరీటధారులు, అధికారం యొక్క స్మృతి తిలకధారులు, భృకిటి యొక్క అకాలసింహాసనాధికారులుగా కనిపిస్తున్నారు.ఈ సమయంలో ఎంతగా స్వరాజ్యాధికారిగా అనుభవం చేసుకుంటారో అంతగానే విశ్వరాజ్యం యొక్క అధికారం లభిస్తుంది. నేను ఎవరు? మరియు నా యొక్క భవిష్యత్తు ఏమిటి? అది ఇప్పుడు మీ స్వరాజ్యం యొక్క స్థితి ద్వారా స్వయమే చూసుకోవచ్చు.

బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క సదా స్వరాజ్యం యొక్క స్థితిని చూస్తున్నారు. నిరంతరం ప్రతి కర్మ చేస్తూ, లౌకిక, అలౌకిక కార్యం చేస్తూ స్వరాజ్యాధికారం యొక్క నషా ఎంత సమయం మరియు ఏ శాతంలో ఉంటుంది? అని. ఎందుకంటే కొంతమంది పిల్లలు తమ స్వరాజ్యం యొక్క స్థితిని సంకల్ప రూపంలో స్మృతి చేస్తున్నారు - నేను అధికారి ఆత్మను అని. 1.సంకల్పంలో ఆలోచించటం, నేనే అని మాటిమాటికి స్మృతిని రిఫ్రెష్ చేసుకోవటం. 2. అధికారం యొక్క స్వరూపంలో స్వయాన్ని అనుభవం చేసుకోవటం మరియు ఈ కర్మేంద్రియాల రూపీ కర్మచారి మనస్సు, బుద్ధి, సంస్కారాల రూపీ సహయోగులపై రాజ్యం చేయటం అంటే అధికారంతో నడిపించటం. మీ అందరికీ అనుభవం ఉంది కదా! ప్రతి సమయం బాప్‌దాదా శ్రీమతంపై నడిపిస్తున్నారు మరియు మీరందరూ శ్రీమతంపై నడుస్తున్నారు. నడిపించేవారు నడిపిస్తున్నారు, నడిచేవారు నడుస్తున్నారు అదేవిధంగా స్వరాజ్యధికారి ఆత్మలు మీ యొక్క స్వరాజ్యంలో మీ యొక్క కర్మేంద్రియాలు అంటే కర్మచారులు మీ యొక్క మనస్సు, బుద్ధి, సంస్కారాలు మీ యొక్క ఆజ్ఞలో నడుస్తున్నాయా? అన్నీ నడుస్తున్నాయా? ఒకటి, రెండు సంస్కారాలు కొద్దిగా ఒయ్యారం చూపించటంలేదు కదా? మీ యొక్క రాజ్యం లవ్ (ప్రేమ) మరియు లా (నియమం) ప్రకారం నడుస్తుందా? లా మరియు ఆర్డర్‌కి బదులు లవ్ మరియు లా లో యదార్ధంగా నడుస్తుందా?

Created by Universal Document Converter

చేరుకుంటుంది. కనుక ఈరోజు ఎవరైతే మనస్సు ద్వారా, సాధనాల ద్వారా స్మృతి పంపించారో వారందరికీ బాప్‌దాదా ప్రియస్మృతులు చెప్తున్నారు.దానికి బదులుగా బాబా కోటానుకోట్ల ప్రియస్మృతులు ఇస్తున్నారు.

నలువైపుల మనస్సుతో సమీపంగా ఉండే సమర్ధ ఆత్మలకు, సదా సమయానికి ప్రతి శక్తిని స్వరూపం ద్వారా ప్రత్యక్షం చేసే శ్రేష్టాత్మలకు, సదా శక్తుల ద్వారా ఆత్మల యొక్క పాలనకు నిమిత్తమైన బాబాకి సహయోగి ఆత్మలకు, సదా ప్రతి ఒక్కరికి ధైర్యం, ఉత్సాహం మరియు ఉల్లాసం ఇచ్చి ఎగిరేకళలో ఎగిరేవారికి, సదా సమస్యలను సమాధాన రూపంలో పరివర్తన చేసుకునే విశ్వపరివర్తన ఆత్మలకు, స్మృతి స్వరూపం నుండి సమర్ధ స్వరూపంగా అయ్యే ఆత్మలకు బాప్‌దాదా యొక్క కోటానుకోట్ల ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సమయప్రమాణంగా స్వరాజ్యాధికారి అయ్యి సర్వ ఆత్మిక సాధనాలను తీవ్రంగా మరియు బేహద్‌గా కార్యంలో ఉపయోగించండి .... 4-2-01

ఈరోజు బాప్‌దాదా విశ్వం యొక్క అన్ని వైపుల ఉన్న తన యొక్క స్వరాజ్యాధికారి పిల్లల యొక్క రాజ్యసభను చూస్తున్నారు.ప్రతి ఒక్కరు స్వరాజ్యాధికారి, పవిత్రత యొక్క లైట్ కిరీటధారులు, అధికారం యొక్క స్మృతి తిలకధారులు, భృకిటి యొక్క అకాలసింహాసనాధికారులుగా కనిపిస్తున్నారు. ఈ సమయంలో ఎంతగా స్వరాజ్యాధికారిగా అనుభవం చేసుకుంటారో అంతగానే విశ్వరాజ్యం యొక్క అధికారం లభిస్తుంది. నేను ఎవరు? మరియు నా యొక్క భవిష్యత్తు ఏమిటి? అది ఇప్పుడు మీ స్వరాజ్యం యొక్క స్థితి ద్వారా స్వయమే చూసుకోవచ్చు.

బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క సదా స్వరాజ్యం యొక్క స్థితిని చూస్తున్నారు. నిరంతరం ప్రతి కర్మ చేస్తూ, లౌకిక, అలౌకిక కార్యం చేస్తూ స్వరాజ్యాధికారం యొక్క నషా ఎంత సమయం మరియు ఏ శాతంలో ఉంటుంది? అని. ఎందుకంటే కొంతమంది పిల్లలు తమ స్వరాజ్యం యొక్క స్థితిని సంకల్ప రూపంలో స్మృతి చేస్తున్నారు - నేను అధికారి ఆత్మను అని. 1.సంకల్పంలో ఆలోచించటం, నేనే అని మాటిమాటికి స్మృతిని రిఫ్రెష్ చేసుకోవటం. 2. అధికారం యొక్క స్వరూపంలో స్వయాన్ని అనుభవం చేసుకోవటం మరియు ఈ కర్మేంద్రియాల రూపీ కర్మచారి మనస్సు, బుద్ధి, సంస్కారాల రూపీ సహయోగులపై రాజ్యం చేయటం అంటే అధికారంతో నడిపించటం. మీ అందరికీ అనుభవం ఉంది కదా! ప్రతి సమయం బాప్‌దాదా శ్రీమతంపై నడిపిస్తున్నారు మరియు మీరందరూ శ్రీమతంపై నడుస్తున్నారు. నడిపించేవారు నడిపిస్తున్నారు, నడిచేవారు నడుస్తున్నారు అదేవిధంగా స్వరాజ్యధికారి ఆత్మలు మీ యొక్క స్వరాజ్యంలో మీ యొక్క కర్మేంద్రియాలు అంటే కర్మచారులు మీ యొక్క మనస్సు, బుద్ధి, సంస్కారాలు మీ యొక్క ఆజ్ఞలో నడుస్తున్నాయా? అన్నీ నడుస్తున్నాయా? ఒకటి, రెండు సంస్కారాలు కొద్దిగా ఒయ్యారం చూపించటంలేదు కదా? మీ యొక్క రాజ్యం లవ్ (ప్రేమ) మరియు లా (నియమం) ప్రకారం నడుస్తుందా? లా మరియు ఆర్డర్‌కి బదులు లవ్ మరియు లా యదార్ధంగా నడుస్తుందా?

Created by Universal Document Converter

ఏమనుకుంటున్నారు? ఇలా నడుస్తుందా లేదా కొన్ని పెడచెవిని పెడుతున్నాయా? నా చేయి, నా సంస్కారం, నా బుద్ధి, నా మనస్సు అని అంటున్నారు. ఈ నాది అనే వాటిపై నేను అనే మీ యొక్క అధికారం ఉందా? లేదా అప్పుడప్పుడు నాది యొక్క అధికారిగా, అప్పుడప్పుడు నేను యొక్క అధికారిగా అవుతున్నారా? సమయానుసారం ఇప్పుడు సదా మరియు సహజంగా అకాలసింహాసనాధికారిగా అవ్వండి అప్పుడే ఇతరాత్మలకు బాబా ద్వారా ముక్తి, జీవన్ముక్తి యొక్క అధికారాన్ని తీవ్రంగా ఇప్పించగలరు. ఇప్పుడు సమయం యొక్క పిలుపు చాలా తీవ్రంగా మరియు బేహద్‌గా ఉంది. చిన్న రిహార్సల్ చూసారు మరియు విన్నారు. ఒకేసారి బేహద్ ఉదాహరణ చూసారు కదా! అరవటం కూడా బేహద్‌గా మరియు చనిపోవటం కూడా బేహద్‌గా, చనిపోయిన వారితో పాటు జీవించి ఉన్నవారు కూడా తమ జీవితం యొక్క అలజడితో చనిపోతున్నారు. అలాంటి సమయంలో స్వరాజ్యాధికారి పిల్లలైన మీరు ఏమి కార్యం చేసారు? పరిశీలించుకోండి. స్థూలసాధనాల గురించి చెప్పుకుంటున్నారు కదా, తుఫాను వస్తే ఇది చేయాలి, అగ్ని అంటుకుంటే ఇది చేయాలి, భూకంపం వస్తే ఇది చేయాలి అని అదేవిధంగా శ్రేష్టాత్మలైన మీ దగ్గర సర్వశక్తులు, యోగబలం, స్నేహం యొక్క శక్తి ఇలా ఏవైతే సాధనాలు ఉన్నాయో ఇవి సమయానికి తయారుగా ఉన్నాయా? సర్వశక్తులు ఉన్నాయా? ఎవరికైనా శాంతి యొక్క శక్తి కావాలంటే మీరు మరొక శక్తి ఇస్తే వారు సంతుష్టం అవుతారా? చూడండి - ఎవరికైనా నీరు కావల్సి వస్తే మీరు 36 రకాలతో భోజనం పెడితే వారు సంతుష్టం అవుతారా? కనుక ఎవరెడీగా అవ్వాలి. మీ కొరకు అశరీరీగా అవ్వటం కాదు అది అయితే అవ్వాలి కానీ ఏవైతే సాధనాలు స్వరాజ్యాధికారం ద్వారా లభించాయో , పరమాత్మ వారసత్వంలో లభించాయో వాటి అధికారంలో ఎవరెడీగా అయ్యారా? సమాచారాలలో విన్నారు కదా, ఆ సమయంలో కావల్సిన మిషనరీ విదేశం నుండి వచ్చిన తర్వాత కార్యంలో ఉపయోగించారు అంటే సాధనాలు ఎవరెడిగా లేవు కదా! అన్ని సాధనాలు సమయానికి ఉపయోగించ లేదు కనుక ఎంత నష్టం జరిగింది! కనుక ఇలా ఉండకూడదు. కనుక ఓ విశ్వకళ్యాణీ, విశ్వపరివర్తక ఆత్మలూ! అన్ని సాధనాలు ఎవరెడిగా ఉన్నాయా? సర్వశక్తులు మీ ఆజ్ఞలో ఉన్నాయా? ఆజ్ఞాపించగానే అంటే సంకల్పం చేయగానే నిర్ణయశక్తి కావాలి అని ఒక సెకను కంటే తక్కువ సమయంలో నిర్ణయశక్తి హాజరవ్వాలి. ఇలా మీ ఆర్డర్‌లో ఉన్నాయా? లేదా మీ దగ్గరకు తీసుకు రావడానికే ఒక నిమిషం పడితే ఇతరులకు ఇవ్వగలరా?

ఒకవేళ సమయానికి ఎవరికి ఏది కావాలంటే అది ఇవ్వలేకపోతే ఏమౌతుంది? పిల్లలందరి మనస్సులో ఈ సంకల్పమైతే నడుస్తుంది - ఇక ముందు ఏమౌతుంది మరియు ఏమి చేయాలి? అని. జరగవలసినవి చాలా ఉన్నాయి. చెప్పాను కదా, ఇదైతే రిహార్సల్ అంతే. ఇప్పుడు 6 నెలలు తయారవ్వడానికి గంట మ్రోగింది, ఇంకా వినాశనానికి గంట మ్రోగలేదు. మొదట గంట మ్రోగుతుంది, తర్వాత నగాడా మ్రోగుతుంది. కొద్ది,కొద్దిగా భయపడుతున్నారా? శక్తిస్వరూప ఆత్మలకు ఏమి స్వరూపం చూపించారు? (శక్తి స్వరూపంలో పాండవులు కూడా వస్తారు మరియు శక్తులు కూడా వస్తారు) సదా శక్తులకు కొంతమందికి 4 భుజాలు, కొంతమందికి 6 భుజాలు, కొంతమందికి 8 భుజాలు, కొంతమందికి 16 భుజాలు ఇలా సాధారణంగా చూపించరు. అందువలన సర్వశక్తివంతుని ద్వారా లభించిన మీ యొక్క శక్తులను ప్రత్యక్షం చేయండి. సమయం వచ్చినప్పుడు ప్రత్యక్షం అవుతాయి అని ఆలోచించకండి. కానీ యుద్ధ మైదానంలో స్వయం

Created by Universal Document Converter

సర్వశక్తులను ఉపయోగించి చూడండి. అన్నింటికంటే మొదటి అభ్యాసం, స్వరాజ్యం యొక్క అధికారాన్ని మొత్తం రోజంతటిలో ఎంత వరకు కార్యంలో ఉపయోగించాను? నేను ఆత్మను, యజమానినే కదా ఇలా కాదు. యజమాని అయ్యి ఆజ్ఞాపించండి మరియు పరిశీలించుకోండి, నా యొక్క ప్రతి కర్మేంద్రియం రాజునైన నా యొక్క లవ్ మరియు లా ప్రకారం నడుస్తుందా? అని. మీరు మన్మనాభవ అవ్వమని ఆజ్ఞాపించారు మరియు మీ మనస్సు వ్యర్ధఆలోచనలలోకి వెళ్తే ఇది లవ్ మరియు లాలో ఉన్నట్లు అవుతుందా? మీరు మధురతా స్వరూపంగా అవ్వమని ఆజ్ఞాపిస్తే సమస్యలననుసరించి, పరిస్థితుల ననుసరించి క్రోధం యొక్క మహారూపం రాలేదు కానీ సూక్ష్మరూపంలోనైనా ఆవేశం మరియు చిటపటలు వస్తే అది ఆజ్ఞను అంగీకరించినట్లు అవుతుందా? నిర్మాణంగా అవ్వాలి అని ఆజ్ఞ ఇచ్చారు కానీ వాయుమండలం అనుసరించి ఎంత వరకు అణిగి ఉండి నడుస్తాము, ఏదోకటి చూపించాలి, నేనే అణిగి ఉండాలా? నేనే చనిపోయి ఉండాలా? నేనే మారాలా? ఇలా అంటే లవ్ మరియు లా యొక్క ఆర్డర్‌లో ఉన్నట్లు అవుతుందా? అందువలన విశ్వాత్మలపై, అరిచేటువంటి దు:ఖీ ఆత్మలపై దయ చూపించే ముందు మీపై మీరు దయ చూపించుకోండి. మీ యొక్క అధికారాన్ని సంభాళించుకోండి. ఇక ముందు మీరు నలువైపుల శక్తినిచ్చేటువంటి, తరంగాలను ఇచ్చేటువంటి, మనస్సు ద్వారా వాయు మండలాన్ని తయారుచేసే కార్యం చాలా చేయాలి. ఇప్పటి వరకు ఏదైతే సేవకి నిమిత్తమయ్యారో చాలా బాగా చేసారు మరియు ఇంకా చేస్తారు కానీ ఇప్పుడు సమయానుసారం తీవ్రగతితో బేహద్‌సేవ చేసే అవసరం ఉంది. కనుక మొదట మిమ్మల్ని మీరు ప్రతి రోజు పరిశీలన చేసుకోండి. ఎంతవరకు స్వరాజ్యాధికారిగా ఉంటున్నాను? అని. ఆత్మ యజమానిగా అయ్యి కర్మేంద్రియలను నడిపించుకోవాలి. నేను యజమానిని, ఈ సహయోగుల ద్వారా కార్యం చేస్తున్నాను అనే స్మృతి ఉండాలి. స్వరూపంలో సంతోషం ఉంటే స్వతహాగానే సర్వకర్మేంద్రియాలు మీ ముందు హాజరవుతాయి. శ్రమ చేయాల్సిన అవసరం ఉండదు. ఈరోజు వ్యర్ధసంకల్పాలను తొలగించుకోవాలి, ఈరోజు సంస్కారాలను తొలగించుకోవాలి, ఈరోజు నిర్ణయశక్తిని ప్రత్యక్షం చేయాలి అని ఇలా శ్రమ చేయాల్సిన అవసరం ఉండదు. ఒక దెబ్బతో సర్వకర్మేంద్రియాలు మరియు మనస్సు, బుద్ధి, సంస్కారాలు ఏది కావాలంటే అది చేస్తాయి. ఇప్పుడు అంటున్నారు కదా - బాబా ఇలా అవ్వాలంటున్నారు కానీ అంతగా అవ్వలేదు అని. తర్వాత అంటారు ఎలా కావాలనుకుంటున్నారో అలా అయ్యాము అని. సహజం అయిపోతుంది. కనుక ఏమి చేయాలో అర్ధమైందా? మీ అధికారాల యొక్క సిద్ధులను కార్యంలోకి తీసుకురండి. సంస్కారాలకు ఆర్డర్ చేయండి. సంస్కారాలు మీకు ఎందుకు ఆర్డర్ చేస్తున్నాయి? సంస్కారాలు ఎందుకు తొలగటంలేదు? సంస్కారాలు మీ యొక్క ఆజ్ఞకు బంధీ అయ్యి ఉన్నాయా? యజమానిస్థితిలో ఉండండి. కనుక ఇప్పుడు ఇతరుల యొక్క సేవ చాలా, చాలా, చాలా, చాలా అవసరం. ఇప్పుడేమీ కాదు. ఇప్పుడింకా నాజుకు సమయం రానున్నది. అలాంటి సమయంలో మీరు ఎగిరేకళ ద్వారా ఫరిస్తా అయ్యి నలువైపుల చక్రం తిరుగుతూ కొంతమందికి శాంతి కావాలి, కొంతమందికి సంతోషం కావాలి, కొంతమందికి సంతుష్టత కావాలి ఇలా ఫరిస్తా రూపంలో చక్రం తిరిగితే వారు కూడా అనుభవం చేసుకుంటారు. ఎలా అయితే ఇప్పుడు నీరు లభించింది, చాలా మంది దాహం తీర్చింది, భోజనం లభించింది, టెంట్ లభించింది అని అనుభవం చేసుకుంటున్నారు కదా అదేవిధంగా ఫరిస్తా ద్వారా శాంతి

Created by Universal Document Converter

లభించింది అని అనుభవం చేసుకుంటారు. శక్తి లభించింది, సంతోషం లభించింది అని అనుభవం చేసుకుంటారు. ఇలా అంత:వాహకం అంటే అంతిమస్థితి, శక్తిస్వరూపస్థితి మీ యొక్క అంతిమ వాహనంగా అవుతుంది మరియు నలువైపుల నడుస్తూ, తిరుగుతూ సర్వులకు శక్తిని ఇస్తారు. మీ యొక్క ఫరిస్తా స్వరూపం వారి ఎదురుగా కనిపిస్తుంది. ఎన్ని ఫరిస్తాలు చక్రం తిరుగుతున్నాయి అని. శక్తినిస్తున్నారు అని. మీరు శక్తులు వచ్చారు అని పాట పాడతారు కదా! ఆ పాట ప్రత్యక్షం అవుతుంది. శక్తుల ద్వారా సర్వశక్తివంతుడు స్వతహాగానే ప్రత్యక్షం అవుతారు. విన్నారా! ఇప్పటి వరకు ఏదైతే చేసారో, ఏదైతే నడిచిందో అది సమయానుసారం చాలా మంచిగా జరిగింది. ఇక ముందు చాలా చాలా మంచిగా జరగాల్సిందే. మంచిది. భయపడటంలేదు కదా? సమాచారం చూస్తూ, వింటూ భయపడ్డారా? ఇదైతే ఏమీ కాదు, మీ దగ్గర అన్నీ ఉన్నాయి కానీ ఇదేమీ కాదు కానీ మీ యొక్క సోదరి, సోదరులు కదా అందువలన వారికి సేవ చేయటం కూడా మంచిది. ఇప్పుడు స్వరాజ్యాధికారి, అకాల సింహాసనంపై కూర్చోండి. పైకి, క్రిందికి అవ్వకండి. అప్పుడు చూడండి, గవర్నమెంట్‌కి కూడా సాక్షాత్కారం అవుతుంది, ఇదే, ఇదే, ఇదే అని. సింహాసనం నుండి క్రిందికి దిగకండి. అధికారాన్ని వదలకండి. ప్రతి సమయం అధికారాన్ని నడిపించండి. స్వయంపై నడిపించండి అంతేకానీ ఇతరులపై కాదు.

క్రొత్త, క్రొత్త పిల్లలు చాలా మంది వచ్చారు. వృద్ధి అయితే అవ్వాల్సిందే. ఎవరైతే ఈ కల్పంలో ఈసారి మొదటిగా వచ్చారో వారు చేతులు ఎత్తండి! మంచిగా చేసారు. ధైర్యం పెట్టుకుని చేరుకోవాలి అనుకున్నారు, చేరుకున్నారు కదా! ధైర్యం చాలా అవసరం. ఏ కార్యంలోనైనా ధైర్యం ఉంటే సఫలత లభించినట్లే. ధైర్యం తక్కువగా ఉంటే సఫలత కూడా తక్కువగా వస్తుంది. అందువలనే ధైర్యం మరియు నిర్భయత ఉండాలి. భయంలోకి రాకూడదు. నిర్భయంగా ఉండండి. వారికి శాంతి యొక్క సహయోగం ఇవ్వండి. ఆ ఆత్మకి దయాభావనతో సహయోగం ఇవ్వండి. భయంలోకి రాకండి. భయం చాలా పెద్ద భూతం. ఇతర భూతాలు తొలగిపోతాయి కానీ భయం యొక్క భూతం చాలా కష్టంగా తొలుగుతుంది. భయం అనేది అనేక రకాలుగా ఉంటుంది. కొంతమందికి తమ బలహీనత కారణంగా భయం వస్తుంది. ఈ అన్ని భయాల నుండి నిర్భయంగా అయ్యే సాధనం సదా స్వచ్ఛమైన మరియు సత్యమైన మనస్సుతో ఉండండి. స్వచ్ఛమైన మరియు సత్యమైన మనస్సుకి యజమాని రాజీ అయిపోతారు మరియు అందరూ రాజీ అయిపోతారు. ఇప్పుడు ఒక సెకనులో ఫరిస్తా అయ్యి ఎక్కడ భూకంపం వచ్చిందో ఆ నలువైపుల ఫరిస్తాగా అయ్యి ఎగిరేకళ ద్వారా శాంతి, శక్తి మరియు సంతుష్టత యొక్క శక్తిని వ్యాపింపచేసి రండి. ఒక్క సెకనులో చక్రం తిరిగిరండి. అందరు అన్నీ చక్రం తిరిగిరండి.

**నలువైపుల దేశ, విదేశాలలో ఫరిస్తా రూపంలో విరాజమానమై ఉన్న పిల్లలకు, స్వరాజ్యాధికారి పిల్లలకు, సదా మీ యొక్క సహయోగులను, సూక్ష్మ లేదా స్థూల సహయోగులను లవ్ మరియు లాతో నడిపించేవారికి, సదా బాప్‌దాదా ద్వారా లభించిన సాధనాలతో ఎవరెడిగా ఉండేవారికి, నేను ఆత్మ రాజు అని భావించి రాజ్యాధికారం అనుభవం చేసుకునేవారికి, సదా ఎగిరేకళ ద్వారా ఫరిస్తారూపం ద్వారా నలువైపుల శక్తినిచ్చే శక్తిస్వరూప ఆత్మలకు, సదా సత్యమైన హృదయం మరియు స్వచ్ఛమైన మనస్సు ద్వారా నిర్భయంగా అయ్యి నిరాకారి స్థితిని అనుభవం చేసుకునే విశ్వకళ్యాణి, విశ్వపరివర్తక ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# శివజయంతి అంటే వ్రతం తీసుకోవటం మరియు సమర్పణ అయ్యేటువంటి స్మృతిచిహ్నం .... 20-2-01

ఈరోజు త్రిమూర్తి రచయిత శివబాబా తన యొక్క పూజ్య సాలిగ్రామాలను కలుసుకునేటందుకు వచ్చారు. ఈరోజు కలుసుకోవాలి కూడా మరియు జరుపుకోవాలి కూడా! మీరందరూ విశ్వం యొక్క నలువైపుల నుండి బాప్‌దాదా యొక్క జయంతి  చాలా ఉత్సాహ, ఉల్లాసాలతో జరుపుకోవటానికి వచ్చారు. పిల్లలు అంటున్నారు - బాబా యొక్క జయంతి జరుపుకోవడానికి వచ్చాము అని మరియు బాబా పిల్లల యొక్క జయంతి జరపడానికి వచ్చాను అని అంటున్నారు. మీరందరూ మీ యొక్క అలౌకిక పుట్టినరోజు జరుపుకోవడానికి వచ్చారు. మొత్తం కల్పంలో ఈవిధమైన అతీతమైన మరియు ప్రియమైన పుట్టినరోజు ఎప్పుడూ ఉండదు.

తండ్రి మరియు పిల్లల యొక్క పుట్టినరోజు ఒకటే. ఈవిధమైన పుట్టినరోజు మొత్తం కల్పంలో ఎప్పుడైనా చూసారా? ఎందుకంటే విశ్వపరివర్తన యొక్క కార్యంలో శివబాబా మరియు బ్రహ్మాదాదా వెనువెంట బ్రాహ్మణులు కూడా తప్పకుండా కావాలి. బ్రాహ్మణులు లేకుండా యజ్ఞం సఫలం అవ్వదు. అందువలనే బాబా మరియు పిల్లల యొక్క జన్మదినం కలిసి ఉంటుంది అంటే జయంతి ఉంటుంది. కనుక పిల్లలు మనస్సులోనే బాబాకి శుభాకాంక్షలు ఇస్తున్నారు మరియు బాబా ప్రతి బ్రాహ్మణబిడ్డకు అలౌకిక జన్మ యొక్క కోటానుకోట్ల కంటే ఎక్కువ మనస్సు యొక్క ఆశీర్వాదాలతో పాటు శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు  కనుక  శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. చాలా మంచిది. ఒక చేతితో చప్పట్లు కొడితే (చేతులు ఊపటం) బావుంటుంది. రెండు చేతులతో వద్దు. చాలా సంతోషంగా ఉంది కదా! చేతులు ఊపటం అపటంలేదు, ఊపుతూనే ఉన్నారు.

ప్రపంచంలో భక్తులు శివజయంతి చాలా అట్టహాసంగా జరుపు కుంటున్నారు కానీ వారు ఒక రోజు యొక్క జాగరణ మరియు ఒక రోజు యొక్క వ్రతం పెట్టుకుంటారు. పిల్లలైన మీరు అజ్ఞానినిద్ర యొక్క జాగరణా సంకల్పం ఒక రోజు కోసం చేయలేదు, వారు కూడా జాగరణ చేస్తున్నారు కానీ మీరు సంగమయుగం యొక్క వజ్రతుల్యజన్మ యొక్క జాగరణ చేసారు మరియు చేస్తున్నారు. మేల్కొన్నారు కదా! ఇప్పుడు మరలా నిద్రపోరు కదా! లేక కొద్దికొద్దిగా నిద్రపోతారా! మంచిది, నిద్రపోకపోతే కొద్దిగా కునికిపాట్లు పడతారా? ఈ జాగరణ ఎటువంటి జాగరణ అంటే స్వయం కూడా మేల్కొంటారు మరియు ఇతరులను కూడా మేల్కొల్పుతారు. జ్ఞాని జీవితంలో జాగరణ అంటే అంధకారం నుండి వెలుగులోకి రావటం. ఈ అలౌకిక జాగరణ అందరికీ ఇష్టమనిపిస్తుంది కదా! ఎప్పుడైతే జన్మ తీసుకున్నారో, జయంతి జరుపుకున్నారో అప్పటినుండి ఏమి వ్రతం తీసుకున్నారు? జ్ఞాపకం ఉంది కదా! జ్ఞాపకం ఉండటమే కాదు మా జీవితమే పవిత్రంగా అయ్యింది అని పిల్లలు అంటున్నారు. పవిత్ర ఆహారం, పవిత్ర వ్యవహారం మరియు పవిత్ర ఆలోచన యొక్క జీవితం తయారయ్యింది. స్వతహాగా అయిపోయింది మరియు సంస్కారంగా అయిపోయింది. పవిత్రత అనేది సంస్కారంగా అయిపోయింది కదా! సంస్కారంగా అయిపోయిందా లేక అవ్వాలా? చేతులు ఊపండి చాలు. అపవిత్రత సంస్కారం నుండి సమాప్తి అయిపోయింది మరియు పవిత్రత అనేది జీవితంలోకి వచ్చింది. ఈవిధమైన వ్రతతుల్య శివజయంతి లేదా

Created by Universal Document Converter

సాలిగ్రామజయంతి జరుపుకున్నారు. నలువైపుల ఉన్న దేశ, విదేశాల యొక్క పిల్లలు కూడా జరుపుకుంటున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు, నలువైపుల బాబాతో పాటు, మీతో పాటు వారు కూడా ఎంతగా సంతోషిస్తున్నారు!

ఈరోజు విశేషంగా భక్తులు కూడా మీ యొక్క స్మృతిచిహ్నంగా బలి కూడా ఇస్తున్నారు. మీరు మనసా, వాచా, కర్మణా బాబా ముందు సమర్పణ అవుతున్నారు దీనికి స్మృతిచిహ్నంగా భక్తులు స్వయం సమర్పణ అవ్వటంలేదు కానీ మేకనే ఎందుకు బలి ఇస్తున్నారు? ఇంకేమీ దొరకలేదా? దీని యొక్క రహస్యం కూడా మీకు తెలుసు ఎందుకంటే సర్వ దేహాభిమానాలకు కారణం – నేను అనే భావన. ఈ నేను అనేది అర్పణ చేసినప్పుడే బ్రాహ్మణులుగా అవుతారు. మేక కూడా ఏమి చేస్తుంది? మే, మే అంటుంది. (మై అంటే హిందిలో నేను అని అర్థం) కనుక ఇది దేహాభిమానం యొక్క నేను అనే దానికి గుర్తు మరియు దేహాభిమానం యొక్క నేను అనేది చాలా సూక్ష్మమైనది కూడా మరియు రకరకాలుగా కూడా ఉంటుంది. అన్నింటికంటే మొట్టమొదటి నేను అంటే – నేను శరీరాన్ని, నేను ఫలానా అని. ఇంకా ముందుకు వెళ్తే సంబంధంలో చిక్కుకునేలాంటి రకరకాల నేను అనే భావం మరియు ఇంకా ముందుకి వెళ్తే రకరకాల పొజిషన్ (పదవి)కారణంగా నేను అనే భావం కూడా వస్తుంది. దీనికంటే సూక్ష్మమైనది, స్వయంలోని విశేషత కారణంగా నేను అనే భావం పై నుండి క్రిందికి తీసుకువచ్చేస్తుంది. విశేషత ప్రతి ఒక్కరిలో ఉంది, స్థూలంగా అయినా, సూక్ష్మంగా అయినా ఏ విశేషత లేకుండా ఏ మనుష్యాత్మ ఉండదు. జ్ఞాని జీవితంలో కూడా ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మలో తక్కువలో తక్కువ ఒక విశేషత తప్పకుండా ఉంటుంది. కానీ జ్ఞాని జీవితంలో విశేషత పరమాత్మ ఇచ్చినది. పరమాత్మ యొక్క కానుక. పరమాత్మ ఇచ్చిన దానిని దేహాభిమానానికి వశమై నాది అనే దానిలోకి వస్తున్నారు. నేను ఈవిధంగా ఉంటాను, ఈ రాయల్ అభిమానంలో చాలా పెద్ద నేను అనే భావన ఉంటుంది కనుక సమర్పణ అయితే అయిపోయారు. ఇక ముందు ఏమి చూసుకోవాలి?

టీచర్స్ అందరు తమని తాము ఏమని పిలిపించుకుంటున్నారు? సమర్పణ అయిన వారు అని కదా! టీచర్స్ అందరూ సమర్పణ అయిపోయారా? మంచిది. కుటుంబంలో ఉండేవారు సమర్పణ అయిపోయారా? అవునా, కాదా! సమర్పణ అయిపోయారు. పాండవులు సమర్పణ అయిపోయారా? చాలా మంచిది. శుభాకాంక్షలు. ఇక ముందు ఏమి చేయాలి? మీరయితే సమర్పణ అయిపోయాము అంటున్నారు సర్వం అనే విషయంపై అండర్‌లైన్ చేసుకోవాలి. మనస్సు, బుద్ధి, సంస్కార సహితంగా సమర్పణ అవ్వాలి ఎందుకంటే ఎంత ముందుకి వెళ్తారో, పురుషార్థంలో తీవ్రంగా ముందుకి అడుగు వేస్తారో, మరియు వేయిస్తారో వర్తమాన వాయుమండలం అనుసరించి బ్రాహ్మణ జీవితంలో కూడా ఎందుకంటే ఎక్కువగా బ్రాహ్మణులే కూర్చున్నారు కనుక మనస్సుపై వ్యర్థం ప్రభావం వేస్తుంది. చెడు లేదు కానీ వ్యర్థం మరియు వ్యతిరేకత యొక్క ప్రభావం వాయుమండలం అనుసరించి బుద్ధిపై ఉంటే బుద్ధికి యదార్థంగా మరియు సత్యంగా నిర్ణయించే అనుభూతి శక్తి తక్కువ అయిపోతుంది. తెలివితో ఇది తప్పు, ఇది మంచిది కాదు అని అనుభవం అవుతుంది కానీ 1.వివేకంతో అనుభవం అవ్వటం మరియు 2.మనస్సుతో అనుభవం అవ్వటం. ఒకవేళ మనస్సులో ఏదైనా విషయం అనుభవం చేసుకుంటే ప్రపంచం మారినా స్వయం మాత్రం మారరు. కనుక మనస్సు,బుద్ధి గురించి చెప్పాను. ఇప్పుడు సంస్కారం - పాత సంస్కారాలు 63

Created by Universal Document Converter

జన్మల నుండి ఉన్న కారణంగా స్వతహాగా అయిపోయాయి. దీనినే మీరు ఇంకొక మాటలో అంటారు – ఇది పొరపాటు కానీ నా యొక్క సంస్కారం అని అంటారు. కనుక పాత సంస్కారాలు కొన్ని తొలగిపోతున్నాయి, కొన్ని దాగి ఉంటున్నాయి అవి మరలా బయటికి వస్తున్నాయి. కానీ సర్వ సమర్పణ అంటే మనస్సు యొక్క భావన మరియు భావం ప్రతి ఆత్మ పట్ల పరివర్తన అవ్వాలి. దీనికే బాప్‌దాదా చెప్తారు, ఎటువంటి ఆత్మ అయినా, రకరకాలుగా ఉంటూనే ఉంటారు. కల్పవృక్షం కదా! కనుక వెరైటీ కాకపోతే శోభించదు కానీ ప్రతి ఆత్మ పట్ల శుభభావన, శుభకామన ఉండాలి. అశుభభావనని కూడా సమాప్తి చేసి శుభభావన పెట్టుకోవాలి. వీరు తప్పకుండా మారతారు అనే శుభభావన ప్రతి ఆత్మ పట్ల ఉండాలి, వీరు ఇక మారరు అని వారి పట్ల న్యాయాధికారి అయ్యి నిర్ణయం చేయకండి. ప్రకృతిని కూడా పరివర్తన చేస్తాం అని ప్రతిజ్ఞ చేస్తున్నారు కదా! తయారుచేయవలసిందే, తయారవుతుందా? లేదా అనే ప్రశ్నే లేదు. తయారుచేయవలసిందే అనే మాట అండర్‌లైన్ చేసుకున్నారు. ప్రకృతి మారుతున్నప్పుడు ఆత్మని మార్చలేరా? వర్తమాన సమయంలో మనస్సు, బుద్ధి, సంస్కారాల యొక్క స్వయం పరివర్తన మరియు సర్వుల యొక్క పరివర్తన – ఇదే సేవ చేయాలి.

అందరు అడుగుతున్నారు – ఈ సంవత్సరం ఏమేమి చేయాలి అని కనుక డబల్ సేవ చేయాలి. స్వయం యొక్క సర్వ సమర్పణ మరియు స్వయాన్ని ఎంతగా సమర్పణ చేయాలంటే మీ యొక్క వాయుమండలం, మీ యొక్క తరంగాలు, మీ యొక్క సాంగత్యం, మీ మనస్సు యొక్క సహయోగం, మీ మనస్సు యొక్క ఆశీర్వాదాలు ఇతరులను సహజంగా పరివర్తన చేయటంలో సహయోగిగా అవ్వాలి. ఇంతగా స్వయాన్ని పరివర్తన చేసుకోవాలి, సర్వ సమర్పితం చేయాలి. ఈవిధమైన సేవ మరియు విశ్వసేవా ఫలితంలో నలువైపుల దేశ, విదేశాలలో, గ్రామాలలో బ్రాహ్మణాత్మలు అందరు ఇప్పటి వరకు చేసిన సేవ ప్రేమతో చేసారు దానికి అయితే బాప్‌దాదా చాలా చాలా చాలా శుభాకాంక్షలు ఇస్తున్నారు ఇక ముందు ఏమి చేయాలి? బాప్‌దాదా చూసారు – ఎవరైతే బ్రాహ్మణులుగా అయ్యారో ఇంకా బ్రాహ్మణుల యొక్క వృద్ధి అనేది చాలా తీవ్రంగా అవుతుంది కానీ వెనువెంట ఏదైతే లోకానికి ప్రియమైన సేవ రకరకాల ప్రాజెక్టర్ల ద్వారా సేవ చేస్తున్నారో అది చాలా మంచిగా ఉంది. ఇప్పుడు రకరకాల స్థానాలలో సహయోగి ఆత్మలు మంచిగా నిమిత్తమయ్యారు. సహయోగులైతే చాలా మంచిగా ఉన్నారు ఒక అడుగు సహయోగం యొక్క అడుగు, ఒక అడుగు అయితే వేసారు కానీ రెండవ అడుగు – సహజయోగి, కర్మయోగి అవ్వాలి. కర్మయోగిగా, సహజయోగిగా కూడా కొంతమంది తయారయ్యారు. ఇది కూడా రెండవస్థితి. ఇప్పుడు ఈవిధమైన ఆత్మలు ప్రత్యక్షంగా వేదికపై పాత్ర అభినయించాలి. మైక్ వేదికపై ఉంటుంది కదా! కనుక మైక్‌గా అయ్యి సేవ యొక్క వేదికపై తప్పకుండా ప్రత్యక్షస్వరూపంలో వస్తారు. మీరు మైట్ (శక్తి)మరియు వారు మైక్. ఎలా అయితే బ్రహ్మాబాబా అవ్యక్త రూపంలో మైట్ కదా! అదేవిధంగా పిల్లలైన మీరు కూడా మైక్ తయారుచేసారు అలాగే మీరు కూడా మైట్ అవ్వండి మరియు ఆవిధమైన మైక్ తయారుచేయండి. చాలా మంచి, మంచి నమ్మకమైన ఫస్ట్ వెళ్ళే పిల్లలు ఉన్నారు. ఇప్పుడు కేవలం అటువంటి ఆత్మల కనక్షన్ పెంచే అవసరం ఉంది. వారు ఏమి చేయాలి? ఎలా చేయాలి? అనుకుంటున్నారు. వారికి మీరు మైట్ అయ్యి వారికి ఎలాంటి విధి వినిపించాలంటే వారు లౌకికవృత్తి మరియు అలౌకిక సేవ రెండింటి సమానత ఉంచుకుంటూ

Created by Universal Document Converter

లాస్ట్ సో ఫాస్ట్ (చివరిలో వచ్చినా కానీ తీవ్రంగా వెళ్ళటం) ఫాస్ట్ సో ఫస్ట్ (తీవ్రంగా వెళ్ళి మొదటి నెంబర్‌లోకి రావటం ) లైన్‌లోకి రావాలి. కనుక కేవలం కనక్షన్ మరియు కరెంట్ ఇవ్వండి. ఆత్మీయత యొక్క కరెంట్, తరంగాలు, వాయుమండలం యొక్క కరెంట్ మరియు విధి ఇవ్వండి. ఎవరైతే ఇలా సమానత కలిగిన జీవితం తయారుచేసుకోవటంలో నిమిత్తంగా అవుతారో వారి జీవితం చాలా మంచిగా మరియు సహజంగా అవుతుంది. మంచిది కదా! ఏమి చేయాలి? అనేది విన్నారు కదా!

చిన్న,చిన్న పుష్పగుచ్చాలను తయారుచేయండి. పెద్ద పెద్ద పుష్ప గుచ్చాలను కాదు. అయిదు పువ్వుల యొక్క, పది పువ్వుల యొక్క గుచ్ఛాన్ని తయారుచేయండి. ప్రతి ఒక్క వైపు నుండి తయారు చేయాలి. విన్నారా? పాండవులు విన్నారా? చాలా మంచిది. డబల్ విదేశీయులు జంప్ చేయటంలేదు కానీ ఎగురుతున్నారు కనుక మొదటి పుష్పగుచ్ఛం విదేశీయులు తీసుకువస్తారా లేదా భారతవాసీయులు తీసుకువస్తారా? ఎవరు తీసుకువస్తారు? లేక ఇద్దరూ వెనువెంట తీసుకువస్తారా? ఒకవైపు విదేశం నుండి, ఒకవైపు భారతదేశం నుండి రెండు పుష్పగుచ్ఛాలు వేదికపైకి తీసుకురావాలి. ఎలా అయితే ఈ ప్రోగ్రామ్ జరుపుకుంటున్నారు కదా! అదేవిధంగా దీనికి కూడా ప్రోగ్రామ్ ఉంటుంది. భారతదేశం యొక్క, విదేశం యొక్క రెండింటి పుష్పగుచ్ఛాలకు ఉంటుంది. మంచిదే కదా! తర్వాత సీజన్‌లో తీసుకువస్తారా? భారతవాసీయులు తీసుకువస్తారు కదా? లౌకికం మరియు అలౌకిక వృత్తి యొక్క సమానత కలిగినవారిగా కావాలి. మీ వలె కేవలం బ్రాహ్మణజీవితం కలిగినవారిగా కాదు. లౌకికం మరియు అలౌకికం కూడా ఉండాలి. వారి యొక్క ప్రభావం ఎక్కువగా పడుతుంది. మీ దగ్గరకు అయితే దృష్టి తీసుకోవడానికి వస్తారు.

టీచర్స్ కూడా చాలా మంది వచ్చారు. టీచర్స్‌కి శుభాకాంక్షలు. మీరే సేవ చేసారు కదా! కనుక సేవకి శుభాకాంక్షలు మంచిది. గుజరాత్‌కి ఏమి పరిస్థితి వచ్చింది? గుజరాత్ నుండి అలజడి ప్రారంభమయ్యింది. ఎక్కువ అలజడి గుజరాత్ నుండి మరియు విదేశం నుండి కూడా కొద్ది కొద్దిగా ప్రారంభమయ్యింది భయపడటంలేదు కదా? భూమి అయితే చలిస్తుంది కానీ మనస్సు చలించటం లేదు కదా! ఎక్కడైతే భూకంపం వచ్చిందో, నష్టం జరిగిందో అక్కడి నుండి వచ్చినవారు నిలబడండి! అహ్మదాబాద్ వారు కూడా నిలబడండి! మనస్సు కదిలిందా లేదా భూమి కదిలిందా? మనస్సులో కొద్ది కొద్దిగా అలా, ఇలా అయ్యిందా? అవ్వలేదు కదా? బలమైన వారు కదా! బాప్‌దాదా చూసారు, పిల్లలు తమ యొక్క ధైర్యం ద్వారా మరియు బాబా యొక్క ఛత్రఛాయ ద్వారా తమ యొక్క రికార్డ్ మంచిగా ఉంచుకున్నారు. ఎవరూ ఫెయిల్ అవ్వలేదు. అందరూ పాస్ అయ్యారు. కొంతమంది కొంచెం మరియు కొంతమంది ఎక్కువగా పాస్ అయ్యారు. ప్రతి స్థానంలో అందరూ నెంబర్‌వారీగా ఉంటారు కదా! కానీ పాస్ అయ్యారు. అన్నింటికంటే ఎక్కువగా నాజుకు స్థానం నుండి ఎవరు వచ్చారు? (ఒకరు భుజ్ నుండి, ఒకరు బచావ్ నుండి వచ్చారు) మంచిది. భుజ్‌లో మీరు సహస్ర భుజాల యొక్క తోడుతో ఉన్నారు కదా! మంచిది. పేపర్‌లో పాస్ అయ్యారు చాలా మంచిగా చేసారు. ఇక ముందు కూడా చలించకూడదు. ఇప్పుడైతే ఇంకా జరుగుతూనే ఉంటాయి. భయ పడకూడదు. (రోజూ భూకంపం వస్తుంది) జరగనివ్వండి. పరివర్తన అయితే అవ్వాలి కదా!

ప్రకృతి కూడా తన పని చేస్తుంది కదా! ఎప్పుడైతే మనుష్యాత్మలు ప్రకృతిని తమోప్రధానంగా చేసారో అది కూడా తన యొక్క పని చేస్తుంది కదా! కానీ ప్రతిది ఆట. ఆటలో కూడా ఆట. ఆటని

Created by Universal Document Converter

చూస్తూ మీ స్థితిని అలజడి చేసుకోకూడదు. పర -స్థితి మాస్టర్ సర్వశక్తివాన్ ఆత్మల యొక్క స్వస్థితిపై ప్రభావం వేయకూడదు. ఇంకా ఆత్మల యొక్క అలజడుల నుండి విడిపించడానికి నిమిత్తం అవ్వండి. ఎందుకంటే మనస్సు యొక్క అలజడి మీరు మెడిటేషన్ (యోగం) ద్వారానే తొలగించగలరు. వైద్యులు తమ యొక్క పని చేస్తారు, వైజ్ఞానికులు తమ పని చేస్తారు, గవర్నమెంట్ తన పని తాను చేస్తుంది కానీ మీ పని - మనస్సు యొక్క అలజడి మరియు భయాన్ని తొలగించటం. భయం యొక్క జీవితం నుండి విముక్తి అయ్యేవిధంగా చేయాలి. ఆ జీవితాన్ని దానం చేయాలి. సహయోగం ఇవ్వాలి.

వర్తమాన సమయంలో దేశ,విదేశాల వారు సహయోగం ఇస్తున్నారు కదా! (భూకంప బాధితులకు) ఇది బాగా చేస్తున్నారు. అంటే దేశం వారు అయినా, విదేశం వారైనా ఎవరైనా కానీ భారతదేశం అంటే అందరికీ చాలా ప్రేమ ఉంది. ప్రతి ఒక్కరు ఎవరి పని వారు చేస్తున్నారు, మీరు మీ పని చేయండి. ఎలా అయితే ఎక్కడ అయినా అగ్ని అంటుకుంటుంటే అగ్నిని ఆర్పేవారు భయపడరు దానిని ఆర్పుతారు కనుక మీరందరు కూడా మనస్సు యొక్క అలజడి యొక్క అగ్నిని ఆర్పేవారు. మంచిది. కనుక గుజరాత్ వారు గట్టిగా ఉన్నారు కదా! సహస్ర భుజాల యొక్క ఛత్రఛాయలో ఉన్నారు. ఇప్పుడు ఎక్కడి నుండి వచ్చినా గుజరాత్‌ని చూసి అందరూ అనుభవీ అయిపోయారు కదా! ప్రకృతిని ఎవరూ ఆపలేరు. గుజరాత్‌లో రా, ఆబూలో రావద్దు, బొంబాయిలో రావద్దు అని. అది స్వతంత్రమైనది. కానీ అందరు మీ యొక్క స్వస్థితిని అచంచలంగా, స్థిరంగా మరియు మీ యొక్క బుద్ధిని, మనస్సు యొక్క లైన్‌ని స్పష్టంగా ఉంచుకోండి. లైన్ స్పష్టంగా ఉంటే ప్రేరణ వస్తుంది. బాప్‌దాదా ముందుగానే చెప్పారు - వారిది వైర్‌లెస్ మీది వైస్‌లెస్ బుద్ధి (నిర్వికారి బుద్ధి) కనుక ఏమి చేయాలి? ఏమి అవ్వాలి? ఈ యొక్క నిర్ణయం అనేది స్పష్టంగా మరియు వెంటనే ఉంటుంది. ఇలా ఆలోచిస్తూ ఉండకండి, బయటికి వచ్చేస్తాం, లోపల కూర్చుంటాం, తలుపు దగ్గర కూర్చుంటాం, ఇంటిపైన కూర్చుంటాము అని. మీ యొక్క పాదాలు స్వతహాగానే రక్షణా స్థానం వైపుకి నడిచేస్తాయి. భయపడవలసిన అవసరం లేదు. ఒకవేళ బాగా భయం అనిపిస్తే మధువనం యొక్క ఇల్లు ఉంది. భయపడవలసిన అవసరం లేదు. ఇప్పుడైతే ఏమీ లేదు, ఇక ముందు అన్నీ జరగవలిందే. భయపడవద్దు. పరివర్తన అవ్వాలి కదా! వినాశనం కాదు, పరివర్తన అవ్వాలి. అందరిలో వైరాగ్యం రావాలి కదా! దయాహృదయులుగా అయ్యి సర్వశక్తుల ద్వారా శక్తినిచ్చే దయ చూపించండి. అర్థమైందా!

**నలువైపుల ఉన్నటువంటి సర్వ బ్రాహ్మణాత్మలకు, నలువైపుల సదా దృఢసంకల్పం యొక్క వ్రతం పెట్టుకునే అచంచలమైన ఆత్మలకు, నలువైపుల ధైర్యం మరియు ఉల్లాసం ద్వారా స్వసేవ మరియు లోక కళ్యాణం యొక్క సేవ చేసే మహాన్ సేవాధారి ఆత్మలకు శివజయంతి యొక్క అతీతమైన, ప్రియమైన జయంతి యొక్క శుభాకాంక్షలు మరియు ఆశీర్వాదాలతో పాటు ప్రియస్మృతులు మరియు నమస్తే.**

**65 వ త్రిమూర్తి శివజయంతికి బాప్‌దాదా తన యొక్క హస్తాలతో శివుని యొక్క జెండా ఎగురవేసారు మరియు పిల్లలందరికీ శుభాకాంక్షలు ఇచ్చారు, క్రొవ్వొత్తులు వెలిగించారు, కేక్ కట్ చేసారు.**

Created by Universal Document Converter

అందరు జెండా ఎగురవేసారు. చేతులు కొద్దిమందివే కానీ మీ అందరి చేతులు బాబా వెంట ఉన్నాయి. చివరిలో వెనుక కూర్చున్నవారి చేత కూడా జెండా ఎగురవేయించారు. ప్రతి ఒక్కరి మనస్సులో బాబా యొక్క జెండా ఎగురవేసారు. ఈవిధంగా ప్రతి ఒక్కరి ముఖం కనిపిస్తుంది. కనుక మనస్సులో కూడా జెండా ఎగురవేసారు. మరియు స్థూలజెండా కూడా ప్రతి ప్రాంతంలో ఎగురవేసారు. ఇప్పుడు ప్రత్యక్షతా జెండా కూడా తొందరగా ఎగురవేయాల్సిందే. ఇప్పుడు దుఃఖం యొక్క ప్రపంచం నుండి ముక్తిధామానికి, జీవన్ముక్తి ధామానికి తీసుకువెళ్ళండి. చాలా దుఃఖిగా ఉన్నారు కదా! కనుక దయ చూపించండి, దుఃఖం నుండి విడిపించండి. ఇప్పుడు అందరికీ బాబా యొక్క వారసత్వం ముక్తి ఇప్పించండి ఎందుకంటే చాలా అలజడిగా ఉన్నారు. మీరు మీ స్థితిలో ఉన్నారు, వారు అలజడిలో ఉన్నారు. ఇప్పుడు మీరు మీ మనసాసేవ నుండి వేరు అవ్వకూడదు. సదా సేవ చేస్తూ ఉండండి. వాయుమండలం వ్యాపింప చేస్తూ ఉండండి. ఇదే జరుపుకోవటం.శివరాత్రి జరుపుకున్నారు. ఇక్కడి వారే జరుపుకున్నారా? కుర్చీలో కూర్చున్నవారు కూడా జరుపుకున్నారా? వెనుక ఉన్నవారు జరుపుకున్నారా? ఇటువైపు ఉన్నవారు జరుపుకున్నారా? గ్యాలరీలో కూర్చున్నవారు జరుపుకున్నారా? అందరు కలిసి జరుపుకున్నారు, అందరికీ శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

## సత్యవాదిగా అవ్వండి మరియు సమయం అనుసరించి బేహద్ వృత్తి, దృష్టి మరియు కృతిని తయారుచేసుకునే దృఢసంకల్పమనే దీపాన్నివెలిగించండి ....4-11-01

ఈరోజు ప్రేమసాగరుడైన బాప్‌దాదా తన యొక్క అతి ప్రియమైన మధురాతి మధురమైన పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. మీరందరు కూడా కలయిక జరుపుకోవడానికి వచ్చారు కదా! పరుగు, పరుగున వచ్చారు. కనుక బాప్‌దాదా కూడా పిల్లలను కలుసుకునేటందుకు పరుగు, పరుగున వచ్చారు. మీరందరు ఈ లోకం నుండి వచ్చారు మరియు బాప్‌దాదా పరలోకం నుండి, సూక్ష్మలోకం నుండి వచ్చారు అయితే అందరికంటే దూరం నుండి ఎవరు వచ్చారు? అందరికంటే దూరదేశి ఎవరు? డబల్ విదేశీయులు దూరదేశీలా? కాదు. అందరికంటే దూరాతిదూరం యొక్క దూరదేశీ బాబాయే. బాప్‌దాదా ఈసారి డబల్‌విదేశీ మరియు భారతవాసీ ప్లిలల యొక్క ఒక విషయంలో గర్వంగా ఉంది.ఏ విషయం గురించి గర్వంగా ఉంది? చెప్పండి. పిల్లల యొక్క విశేషంగా డబల్‌విదేశీ పిల్లల యొక్క ధైర్యం చూసి బాప్‌దాదాకి గర్వంగా ఉంది – ఎట్టి పరిస్థితులలో అయినా బాబాని కలుసుకునేటందుకు వచ్చేస్తారు. వచ్చేసారు కూడా! డ్రామా ఆట కూడా చూపించింది కానీ బాబా మరియు పిల్లల యొక్క కలయికను డ్రామా కూడా ఆపలేకపోయింది. అటువంటి ధైర్యవంతులైన పిల్లలపై బాప్‌దాదా కూడా వరదానాల యొక్క పుష్పవర్షాన్ని కురిపిస్తున్నారు.

Created by Universal Document Converter

అందరు జెండా ఎగురవేసారు. చేతులు కొద్దిమందివే కానీ మీ అందరి చేతులు బాబా వెంట ఉన్నాయి. చివరిలో వెనుక కూర్చున్నవారి చేత కూడా జెండా ఎగురవేయించారు. ప్రతి ఒక్కరి మనస్సులో బాబా యొక్క జెండా ఎగురవేసారు. ఈవిధంగా ప్రతి ఒక్కరి ముఖం కనిపిస్తుంది. కనుక మనస్సులో కూడా జెండా ఎగురవేసారు. మరియు స్థూలజెండా కూడా ప్రతి ప్రాంతంలో ఎగురవేసారు. ఇప్పుడు ప్రత్యక్షతా జెండా కూడా తొందరగా ఎగురవేయాల్సిందే. ఇప్పుడు దుఃఖం యొక్క ప్రపంచం నుండి ముక్తిధామానికి, జీవన్ముక్తి ధామానికి తీసుకువెళ్ళండి. చాలా దుఃఖిగా ఉన్నారు కదా! కనుక దయ చూపించండి, దుఃఖం నుండి విడిపించండి. ఇప్పుడు అందరికీ బాబా యొక్క వారసత్వం ముక్తి ఇప్పించండి ఎందుకంటే చాలా అలజడిగా ఉన్నారు. మీరు మీ స్థితిలో ఉన్నారు, వారు అలజడిలో ఉన్నారు. ఇప్పుడు మీరు మీ మనసాసేవ నుండి వేరు అవ్వకూడదు. సదా సేవ చేస్తూ ఉండండి. వాయుమండలం వ్యాపింప చేస్తూ ఉండండి. ఇదే జరుపుకోవటం.శివరాత్రి జరుపుకున్నారు. ఇక్కడి వారే జరుపుకున్నారా? కుర్చీలో కూర్చున్నవారు కూడా జరుపుకున్నారా? వెనుక ఉన్నవారు జరుపుకున్నారా? ఇటువైపు ఉన్నవారు జరుపుకున్నారా? గ్యాలరీలో కూర్చున్నవారు జరుపుకున్నారా? అందరు కలిసి జరుపుకున్నారు, అందరికీ శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

## సత్యవాదిగా అవ్వండి మరియు సమయం అనుసరించి బేహద్ వృత్తి, దృష్టి మరియు కృతిని తయారుచేసుకునే ధృడసంకల్పమనే దీపాన్నివెలిగించండి ....4-11-01

ఈరోజు ప్రేమసాగరుడైన బాప్‌దాదా తన యొక్క అతి ప్రియమైన మధురాతి మధురమైన పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. మీరందరు కూడా కలయిక జరుపుకోవడానికి వచ్చారు కదా! పరుగు, పరుగున వచ్చారు. కనుక బాప్‌దాదా కూడా పిల్లలను కలుసుకునేటందుకు పరుగు, పరుగున వచ్చారు. మీరందరు ఈ లోకం నుండి వచ్చారు మరియు బాప్‌దాదా పరలోకం నుండి, సూక్ష్మలోకం నుండి వచ్చారు అయితే అందరికంటే దూరం నుండి ఎవరు వచ్చారు? అందరికంటే దూరదేశి ఎవరు? డబల్ విదేశీయులు దూరదేశీలా? కాదు. అందరికంటే దూరాతిదూరం యొక్క దూరదేశీ బాబాయే. బాప్‌దాదా ఈసారి డబల్‌విదేశీ మరియు భారతవాసీ ప్లిలల యొక్క ఒక విషయంలో గర్వంగా ఉంది.ఏ విషయం గురించి గర్వంగా ఉంది? చెప్పండి. పిల్లల యొక్క, విశేషంగా డబల్‌విదేశీ పిల్లల యొక్క ధైర్యం చూసి బాప్‌దాదాకి గర్వంగా ఉంది – ఎట్టి పరిస్థితులలో అయినా బాబాని కలుసుకునేటందుకు వచ్చేస్తారు. వచ్చేసారు కూడా! డ్రామా ఆట కూడా చూపించింది కానీ బాబా మరియు పిల్లల యొక్క కలయికను డ్రామా కూడా ఆపలేకపోయింది. అటువంటి ధైర్యవంతులైన పిల్లలపై బాప్‌దాదా కూడా వరదానాల యొక్క పుష్పవర్షాన్ని కురిపిస్తున్నారు.

Created by Universal Document Converter

ఈరోజు ఈ ఘడియలో ఏ బిడ్డకి ఏ వరదానం కావాలంటే ఆ వరదానం లభిస్తుంది. వరదానం సహజంగా లభిస్తుంది కానీ ఆ వరదానాన్ని రోజూ అమృతవేళ మరియు కర్మయోగిస్థితిలో మాటిమాటికి మనస్సుతో స్మృతి చేయండి. బలహీనం అవ్వకండి. వరదానం లభించింది కానీ ఆ వరదానం సదా నయనాలలో ఉండాలి. ఎలా అయితే స్థూల నయనాల మధ్య ఏమి మెరుస్తుంది? అందరి నయనాల మధ్య ఏమి మెరుస్తూ కనిపిస్తుంది? బిందువు మెరుస్తుంది కదా! నిరంతరం నయనాల మధ్య బిందువు మెరుస్తూ కనిపిస్తుంది కదా! లేదా అప్పుడప్పుడు మెరుస్తుందా? నిరంతరం మెరుస్తుంది కదా! అదేవిధంగా సదా నయనాలలో బాబా యొక్క బిందువు ఇమిడి ఉండాలి. ఉంచుకోగల్గుతున్నారు కదా? కష్టమా? కష్టం కాదు కదా? సహజమేనా? మంచిది. ఏవిధంగా అయితే స్థూలమైన బిందువు నిరంతరం మెరుస్తూ ఉంటుందో అదేవిధంగా నయనాలలో నిరంతరం బాబా యొక్క బిందువు ఇమిడి ఉండాలి. ఇముడ్చుకున్నారా? అమరి ఉందా? తొలగిపోవటం లేదు కదా? ఒకవేళ నయనాలలో నిరంతరం బాబా యొక్క బిందువు ఇమిడి ఉంటే ఇక ఏ వైపు నయనాలు ఆకర్షితం అవ్వవు. శ్రమ నుండి విడిపించ బడతారు. ఇక వేరే వైపు దృష్టి వెళ్ళదు. పూర్తిగా రక్షణగా ఉంటారు. ఏమైపోయినా కానీ నయనాలలో సదా బాబా యొక్క బిందువు ఇమిడి ఉండాలి. సదా నయనాలలో నిండి ఉంటే మనస్సులో కూడా వారే నిండి ఉంటారు. కనుక మనస్సులో మరియు నయనాలలో ఇముడ్చుకునే విధి – బాప్‌దాదాని అంటే యజమానిని రాజీ చేసుకోవాలి. యజమాని రాజీ అయ్యారా? బాప్‌దాదా యజమాని మీపై రాజీ అయినట్లు మీరు భావిస్తున్నారా? రాజీ అయ్యారా? ఎంత శాతంలో రాజీ అయ్యారు? (కొంతమంది 75 శాతం కొంమంతి 99 శాతం అనిచెప్పారు) బాప్‌దాదాని రాజీ చేసుకోవటం చాలా సహజం. సహజమా లేదా కష్టమా? సహజమేనా? వెనుకవారు చెప్పండి, సహజమేనా? చేతులైతే చాలా బాగా ఎత్తారు.

బాప్‌దాదాని రాజీ చేసుకునే సహజమైన విధి – సత్యమైన మనస్సు. సత్యమైన మనస్సుకే యజమాని రాజీ అవుతారు. ప్రతి కర్మలో సత్యవాదిగా ఉండాలి. ఎవరైతే సత్యమైన మనస్సుతో ఉంటారో వారు సదా సంకల్పంలో, మాట మరియు కర్మలో, సంబంధ, సంపర్కంలో రాజయుక్తంగా ఉంటారు అంటే రహస్యాన్ని అర్థం చేసుకునేవారు మరియు నడిచేవారు. రాజయుక్త్ అయిన వారి గుర్తు – రహస్యం తెలుసుకున్నవారు ఎప్పుడు తమ స్వస్థితిలో కోపంలోకి రారు అంటే చింతించరు. ఈ గుర్తు ద్వారా ఎంత వరకు రాజయుక్తంగా అయ్యాము అనేది పరిశీలించుకోవచ్చు. వారు సంకల్పంలో కూడా, వృత్తి ద్వారా కూడా, స్మృతి ద్వారా కూడా, దృష్టి ద్వారా కూడా ఎవరిపై కోపంలోకి రారు ఎందుకు? అందరి యొక్క మరియు తమ యొక్క స్వభావ, సంస్కారాలను తెలుసుకునే రాజయుక్త్‌గా ఉంటారు. కనుక బాబాని కూడా రాజీ చేసుకునే విధి – రాజయుక్తంగా అయ్యి నడవటం మరియు రాజయుక్త్ అంటే స్వయంపై కోపంలోకి రాకూడదు మరియు ఇతరుల పట్ల కోపంలోకి రాకూడదు. సదా సమయం అనుసరించి మీ మనస్సు, బుద్ధి, స్వప్నం వరకు కూడా సదా శుభంగా మరియు శుద్ధంగా ఉంచుకోండి. కొందమంది పిల్లలు ఆత్మిక సంభాషణలో చెప్తున్నారు – బాప్‌దాదా అయితే శక్తులు ఇస్తున్నారు కానీ సమయానికి ఆ శక్తులను ఉపయోగించలేక పోతున్నాము. బాప్‌దాదా విశేషంగా పిల్లలందరి యొక్క తోడు కనుక ఆ సంబంధంతో విశేషంగా అటువంటి సమయంలో ఎగ్స్ట్రా సహాయం ఇస్తారు. ఎందుకు? ఎందుకంటే పిల్లలను సంపన్నం చేసి వెంట తీసుకువెళ్ళటం బాబా యొక్క బాధ్యత. బాధ్యత బాబాది. కనుక అటువంటి సమయంలో

Created by Universal Document Converter

తన బాధ్యతను నిలుపుకుంటారు కానీ అప్పుడప్పుడు పిల్లల యొక్క మనస్సు యొక్క క్యాచింగ్ పవర్ (గ్రహణశక్తి) యొక్క స్విచ్ ఆఫ్ అయ్యి ఉంటుంది. అప్పుడు బాబా ఏం చేస్తారు? బాబా మరలా స్విచ్ ఆన్ చేయటానికి, తెరవడానికి ప్రయత్నం చేస్తారు. కానీ దీనిలో సమయం పట్టేస్తుంది. అందువలనే అలా స్విచ్ ఆన్ అయిన తర్వాత అంటున్నారు – చేయాలనుకోలేదు కానీ అయిపోయింది అని. కనుక సదా మీ మనస్సు యొక్క క్యాచింగ్‌పవర్ దీనినే మీరు టచ్చింగ్ (ప్రేరణ) మరియు క్యాచింగ్ పవర్ అంటారు వాటి యొక్క స్విచ్ ఆన్ చేసి ఉంచండి. మాయ ఆఫ్ చేయటానికి ప్రయత్నం చేస్తుంది. సెకనులో ఆఫ్ చేసేసి వెళ్ళిపోతుంది. ఇప్పుడు సమయం చాలా నాజుకుగా అవుతూ ఉంటుంది. ఇంకా అవుతుంది. భయపడటంలేదు కదా? ఏమీ ఫర్వాలేదు. బాప్‌దాదా మొదటే చెప్పారు కదా, ఈ సంవత్సరం ఏ సంవత్సరంగా జరుపుకున్నారు? సంస్కారాల పరివర్తన ద్వారా ప్రపంచ పరివర్తన. పక్కాయే కదా! జరుపుకున్నారు కదా! లేక మర్చిపోయారా? లేక జరుపుకుంటున్నారా? ప్రకృతి, బాబాని అడుగుతుంది. పిల్లలు ప్రపంచ పరివర్తన యొక్క సంకల్పం తీసుకున్నారు. అయితే పక్కాగా తీసుకున్నారు కదా? వెనుకవారు తీసుకున్నారా? సంకల్పం పక్కాయే కదా; అందరి సంకల్పమే కదా? అయితే ప్రకృతి బాబాని అడుగుతుంది – నేను శుభ్రం చేయడానికి తయారవుతున్నాను కానీ శుభ్రం చేయడానికి నిమిత్తమైనవారు చేయమా, వద్దా, తొందరగా చేద్దామా లేదా నెమ్మదిగా చేద్దామా అని ఆలోచిస్తున్నారు. సంశయంలో ఉన్నారు మరి నేనేమి చేయను అని ప్రకృతి అడుగుతుంది. జవాబు ఏమిటి? బాప్‌దాదా ప్రకృతికి ఏమి జవాబు చెప్పాలి? చెప్పండి. డబల్ విదేశీయులు చెప్పండి? (కొద్దిగా ఎదురుచూడమనండి) ఇది సరైన జవాబు కాదు. ఒకవేళ డబల్ విదేశీయులు ఎదురు చూస్తూ ఉంటే విమానం దొరకదు. ఇప్పుడైతే విమానం దొరికింది కదా! విమానంలో నిద్రపోతూ, నిద్రపోతూ వచ్చారు కదా! విశ్రాంతిగా వచ్చారు కదా! సభ మొత్తంలో ఎవరికైనా రావటానికి కష్టం అనిపించిందా? చేతులు ఎత్తండి! ఎవరికైనా అనిపించిందా? చేరుకున్నారు కదా? సమయానికి చేరుకున్నారు. ఇది ధైర్యంతో కూడిన విషయం. కొంచెం భయపడినవారు ఆగిపోయారు. మీరయితే వెళ్ళవలసిందే అని ధృఢసంకల్పం చేసారు, చేరుకున్నారు, కేవలం ఒక విమానమే తిరిగి వచ్చింది. అంతే కదా! అదేమీ పెద్ద విషయం కాదు. తర్వాత మంచిగా లభిస్తుంది. ఇప్పుడు ప్రకృతిని శుభ్రం చేసే విషయంలో ఆలోచనలో పడేయకండి. ఎందుకంటే స్థాపన చేసేవారు అప్పుడప్పుడు ఏమి చేయము? ఇలా చేద్దామా, వద్దా? సరిగా అవుతుందా, అవ్వదా?.... ఇలా ఆలోచిస్తున్నారు. అవునా, కాదా అనేది ఒక్కసారిగా స్పష్టం అవ్వాలి. ఇది సత్యం, ఇది అసత్యం అని స్పష్టం అవ్వాలి. మీరు ఈ సంవత్సరం జరుపుకున్న కారణంగా, ప్రకృతి అయితే తయారీలు చేస్తుంది. ఇప్పుడు కూడా చేయిస్తుంది కానీ స్థాపనకి నిమిత్తమైన ఆత్మలు ఇప్పుడు ఏదోక విషయంలో స్వయం పట్ల అయినా, ఇతరుల పట్ల అయినా ఆలోచించటంలో సమయం పోగొట్టుకోకూడదు. సెకనులో స్పష్టమైన ప్రేరణ రావాలి.

బిందువు పెట్టటంలో ఎంత సమయం పడుతుంది? (సెకను పడుతుంది) ప్రత్యక్ష జీవితంలో బిందువు పెట్టటంలో సెకను పడుతుందా? ఏ విషయానికైనా బిందువు పెట్టటంలో లేదా బిందురూప స్థితిలో స్థితులవ్వటంలో సెకను పడుతుందా? సెకను పడుతుందా? లేదా ప్రత్యక్షంలో సెకను కంటే తక్కువ పడుతుందా? ఏదైనా విషయం మీ ఎదురుగా వచ్చినప్పుడు బిందువు పెట్టటంలో సెకను పడుతుందా? పాండవులకు సెకను పడుతుందా? (అప్పుడప్పుడు సమయం పడుతుంది

Created by Universal Document Converter

అని చెప్పారు) పాండవులు అయితే బిందువు పెట్టటంలో సమయం పడుతుంది అని చెప్పారు. శక్తులలో శక్తి ఉందా? (పాండవులు సత్యం చెప్పారు అని చెప్పారు) కాదు పాండవులు, శక్తులు ఇద్దరూ సత్యమైనవారే. ఎందుకంటే వారు (పాండవులు) ఇప్పుడు బిందువు పెట్టగలరు కానీ మీరు అప్పుడు పెట్టలేరేమో అందువలనే తేడా వచ్చింది. కానీ అందరూ సత్యమైనవారే. అందరూ సత్యమైన హృదయం కలిగినవారే. హాలు అయితే నిండిపోయింది క్రింద కూడా కూర్చున్నారు. క్రింద కూర్చున్నా కానీ బాప్‌దాదా ఎదురుగా ఉన్నారు. మధువనంలో బాప్‌దాదా వచ్చారు అని దేశ,విదేశాలలో పిల్లలందరు ఇదే స్మృతిలో ఉన్నారు. తమ, తమ దూరదేశి దృష్టి అనే దుర్భిణి ద్వారా చూస్తున్నారు. వారు కూడా బాప్‌దాదా ఎదురుగా వస్తున్నారు అంటే అటువంటి వారు దూరంలో ఉన్నా కానీ మనస్సుతో మధువనంలో ఉన్నారు. సాకారలోకం యొక్క స్థూలసాధనాలైతే అలజడి అవ్వచ్చు కానీ ఈ ఆధ్యాత్మిక దూరదృష్టి, దూరదేశీ దృష్టి ఎప్పుడూ పాడవ్వదు. ఈవిధంగా నలువైపుల ఉన్న సేవాకేంద్రాలలోని పిల్లలందరూ బాప్‌దాదాకి ఎదురుగా కనిపిస్తున్నారు. మంచిది. దీపావళి జరుపుకున్నారా? సంగమయుగం అంటే జరుపుకునేయుగం. అంతర్ముఖి అయ్యి అతీంద్రియసుఖం యొక్క మజా చేసుకోండి. సేవలో మహాదాని అయ్యి ఆత్మల కొరకు మహాదానం చేసుకుంటూ వెళ్ళండి, పరస్పరం ఆత్మికసంభాషణ చేసుకోండి. నాట్యం చేయండి లేదా సంబంధ, సంపర్కాల ద్వారా పరస్పర విశేషతలు చూడండి, విశేషతల యొక్క సువాసనను స్వీకరించండి.... ఇలా జరుపుకోవటమే జరుపుకోవటం. పోగొట్టుకునే సమయం సమాప్తి అయిపోయింది. పోగొట్టుకునే యుగం కాదు. జరుపుకునే మరియు సంపాదించుకునే యుగం. ఇలా ప్రతి పిల్లవాడు సదా జరుపుకుంటూ ఉండాలి అని బాప్‌దాదా చూస్తూ ఉంటారు. ఏదోరకంగా జరుపుకుంటూనే ఉండాలి. పోగొట్టుకోవటం మరియు జరుపుకోవటం రెండింటి జ్ఞానం ఈ సంగమయుగంలోనే ఉంటుంది. పోగొట్టుకునేవారు తిరిగి జరుపుకుంటున్నారు దీనికి గొప్పతనం ఉంటుంది. ఇప్పుడు పోగొట్టుకోవడానికి బిందువు పెట్టండి. ఆపేయండి. పోగొట్టుకోకూడదు. ఒక సంకల్పం కూడా పోగొట్టుకోకూడదు. సంపాదించుకునే సమయంలో పోగొట్టుకుంటే ఇక ఎప్పుడు సంపాదించు కుంటారు? మరలా సమయం లభించదు. అన్నింటికంటే పెద్ద ఖజానా ఏది? సంకల్పం, సమయాన్ని సఫలం చేసుకోవాలి. జ్ఞానం యొక్క ఖజానా ప్రత్యక్ష జీవితంలోకి రావాలి. జ్ఞానం వినటం మరియు వినిపించటం అనేది మొదటిస్థితి కానీ జ్ఞానాన్ని ఏమంటారు? జ్ఞానాన్ని ప్రకాశం, శక్తి అని అంటారు కదా! అంటే జ్ఞానం యొక్క అర్ధం – సంకల్పం, మాట మరియు కర్మలలో ప్రకాశం మరియు శక్తి ఉండాలి అప్పుడే జ్ఞానస్వరూపులు అని అంటారు.

కుమారీలు జ్ఞానస్వరూపంగా అయ్యేవారే కదా! కేవలం కోర్సు ఒకటే చెప్పేవారిగా అవ్వకూడదు. ఉపన్యాసమే చెప్పేవారిగా కాకూడదు. జ్ఞానం యొక్క శక్తి మరియు ప్రకాశం సంకల్పం, మాట మరియు కర్మలలో వెనువెంట ఉండాలి. కుమారీలంటే బాప్‌దాదాకి విశేషమైన ప్రేమ. ఎందుకు? తమ జీవితం యొక్క నిర్ణయం చేసుకున్నారు. చేసుకున్నారు కదా? లేక చేసుకోవాలా? బాగా ఆలోచించుకున్నారా? పక్కాగా ఆలోచించకుంటే శుభాకాంక్షలు. అప్పుడు మీకు ఇంతమంది తయారైన సహయోగులు దొరుకుతారు. ట్రైనింగ్ అయ్యే కుమారీలు చేతులు ఎత్తండి! ఎంతమంది ఉన్నారు? (80 మంది ఉన్నారు) ఇంత వరకు సేవలో పాల్గొనివారు చేతులెత్తండి! ఎవరైతే సేవాకేంద్రాన్ని నడిపించటంలేదో వారు చేతులు ఎత్తండి! లెక్క పెట్టండి. సగం మంది ఉన్నారు.

Created by Universal Document Converter

అంటే ఇంతమంది సహయోగులైతే లభిస్తారు కదా! కుడిభుజాలా లేక ఎడమభుజాలా? కుడిభుజాలుగా అవుతారు కదా! మంచిది. కుమారీలకు బాప్‌దాదా సేవాకేంద్రం యొక్క ఇల్లు కూడా ఇస్తారు మరియు వరుడు అయితే లభించే ఉన్నారు. ఇల్లు మరియు వరుడు తప్పకుండా కావాలి కదా! కుమారీలకు వరుడు అయితే లభించారు, ఇప్పుడు ఇల్లు కూడా లభిస్తుంది. సేవాకేంద్రం కూడా లభిస్తుంది. కుమారులకు కూడా లభిస్తుంది. కుమారులు మేము వెనుక ఎందుకు ఉండాలి అనుకుంటున్నారు. వెనుక లేరు, ముందే ఉన్నారు. కుమారులు లేకుండా కూడా సేవ ఎంత వరకు నడుస్తుంది! ఏ సేవా కేంద్రంలోనైనా చూడండి, హార్డ్‌వర్క్ చేసే కుమారుడు లేకపోతే అక్కయ్యలు కూడా ఏమీ చేయలేరు. ఇద్దరూ అవసరమే. కనుక పాండవులకు కూడా పేరు ఉంది మరియు శక్తులకు కూడా పేరు ఉంది. ఇద్దరికీ పేరు ఉంది. మంచిది. మీ అందరి మీటింగ్స్ యొక్క సమాచారం బాప్‌దాదా దగ్గరికి చేరుకుంది. భారతవాసీయుల యొక్క సమాచారం మరియు విదేశీయుల యొక్క సమాచారం కూడా చేరింది.

ఈ సంవత్సరం దేశవిదేశాలలో కాన్ఫరెన్స్‌లు మరియు స్నేహం యొక్క కలయికలు చాలా జరిగాయి మరియు విదేశంలో రకరకాలైన ప్రాజెక్టర్లు కూడా నడుస్తున్నాయి కానీ బాప్‌దాదా ఏమి చూసారంటే – సేవ యొక్క సంలగ్నత కూడా ఉంది మరియు సేవ యొక్క వేగం కూడా తీవ్రంగా ఉంది రెండు ఉన్నాయి. సమయం అనుసరించి ప్రతి ప్రాజెక్ట్ లేదా కాన్‌ఫ్రెన్స్ లేదా స్నేహం యొక్క కలయిక అనండి లేదా ఏ ప్రోగ్రామ్ జరుగుతున్నా సమయానుసారంగా ఆ రూపంతోనే టాపిక్ పెట్టవలసిన అవసరం ఉంది. ఎందుకంటే నీరు అవసరం అయిన వారికి ఆ సమయంలో 36 రకాల భోజనం పెడితే వారు స్వీకరిస్తారా? ప్రాజెక్ట్ ఏదైనా అవ్వనివ్వండి, టాపిక్ ఏదైనా అవ్వనివ్వండి కానీ ఈ సమయంలో అందరికీ కావలసినది శాంతి మరియు స్నేహం. శాంతి యొక్క దాహంతో, స్నేహం యొక్క దాహంతో ఉన్నారు. మంచి సేవ చేస్తున్నారు, మంచి ప్లాన్స్ తయారుచేస్తున్నారు, ఏదైతే సేవ జరుగుతుందో అది మంచిగా జరుగుతుంది.ఫలితం కూడా వస్తుంది మరియు ధైర్యం ఉంది. అందువలనే బాప్‌దాదా సేవ యొక్క సమాచారం వింటూ సంతోషిస్తున్నారు మరియు ఏమి పాట పాడుతున్నారు? బాప్‌దాదా ఏమి పాట పాడుతున్నారు? ఓహో పిల్లలు ఓహో.....మరియు ఈ సమయంలో ప్రోగ్రామ్స్ అయితే నడవాలి ప్రోగ్రామ్స్ ఆపకూడదు. సమయం యొక్క పరిస్థితులు ప్రోగ్రామ్‌ని ఆపితే ఆపనివ్వండి కానీ మీరు ప్రోగ్రామ్స్‌ని ఆపకూడదు. ఒకవేళ మీరు ఏమైనా ప్రోగ్రామ్స్ పెట్టినప్పుడు సమస్యలు వస్తే వచ్చేవారు, వెళ్ళేవారు వారే అర్ధం చేసుకుంటారు. మీరెందుకు చేయకూడదు! మీరు దాత యొక్క పిల్లలు కనుక ఇవ్వటం, ప్రోగ్రామ్ చేయటం ఆపకూడదు. రండి, భలే రండి, సంతోషంతో రండి. స్వాగతం చేస్తాము అనాలి. పరిస్థితులు వచ్చినప్పుడు పరిస్థితులే వారిని ఆపేస్తాయి కానీ మీరు ఆపకండి. ఇప్పుడు చూడండి అమెరికా పీస్‌విలేజ్‌లో కార్యక్రమాలు జరుగుతున్నాయి కదా! అలజడి జరిగినప్పటికీ అమెరికాలో కూడా ప్రోగ్రామ్స్ జరుగుతున్నాయి కదా! ఇంకా మంచిగా జరిగాయి. ఆపినా ఆగలేదు కదా! ఇప్పటి వరకు అంటే ఈ 4వ తారీఖు వరకు ఏవైతే ప్రోగ్రామ్స్ తయారుచేసారో అవి ఎవరైనా ఆపారా! బాంబ్స్ కూడా వేస్తున్నారు. వేయనివ్వండి. యుద్ధం అయితే జరుగుతుంది కదా! వింటూ ఉండండి. వినటం ద్వారా బ్రాహ్మణులైన మీ యొక్క విశేష సంస్కారం – దయాహృదయం ప్రత్యక్షం అవుతుంది మరియు ప్రత్యక్షం అవ్వటమే అవసరం. ఈ సమయంలో

Created by Universal Document Converter

ప్రతి ఒక ఆత్మ పట్ల దయా హృదయులుగా, దాతగా అవ్వాలి. ఏదోకటి ఇవ్వవలసిందే. మనసాసేవ ద్వారా అయినా, శుభభావనతో అయినా, శ్రేష్టశక్తి ఇచ్చే వృత్తి ద్వారా అయినా. ఆధ్యాత్మికశక్తి నిండిన మాట ద్వారా అయినా, మీ యొక్క సంబంధ, సంపర్కాల ద్వారా అయినా....ఏదోకటి ఇవ్వాలి కానీ ఏ ఆత్మ వంచితం కాకూడదు. దాతగా అవ్వండి, దయాహృదయులుగా అవ్వండి. అందరు అరుస్తున్నారు. బాబా ముందు ఎవరి భాషలో వారు శాంతి ఇవ్వండి, స్నేహం ఇవ్వండి అని అరుస్తున్నారు. మనస్సు యొక్క ప్రేమ ఇవ్వండి, సుఖం యొక్క కిరణాలు ఇవ్వండి అని వారికి బాబా ఎలా ఇస్తారు? పిల్లలైన మీ ద్వారానే ఇస్తారు కదా! బాబాకి మీరందరు కుడిభుజాలు. ఏదైనా ఇవ్వాలంటే చేతుల ద్వారానే ఇస్తారు కదా! కనుక మీరందరు బాబాకి కుడిభుజాలు కదా? పాండవులు కుడిభుజాలేనా? ఇంతమంది బాబాకి కుడిభుజాలుగా ఉన్నారు. కుడిభుజాలైన మీకు స్మృతిచిహ్నం కూడా ఉంది. ఏమి స్మృతిచిహ్నమో తెలుసా? విరాటరూపం యొక్క చిత్రం చూసారా, దానిలో ఎన్ని చేతులు చూపిస్తారు? ఇది బాబాకి ఇంతమంది కుడిభుజాలైన దానికి గుర్తు. దానిలో కుమారీల యొక్క చిత్రం ఉంది కదా? కనుక ఇప్పుడు బాబా తన యొక్క కుడిభుజాల ద్వారా ఆత్మలకు సుఖం, శాంతి యొక్క బిందువు ఇప్పిస్తారు కదా! తపనతో ఉన్నవారికి బిందువు ఇవ్వకపోతే ఎంతగా తపిస్తారు!

ఇప్పుడు అందరు హద్దు యొక్క విషయాల నుండి అతీతంగా అయిపోండి. హద్దు యొక్క విషయాలలో ,హద్దు యొక్క సంస్కారాలలో సమయం పోగొట్టుకోకండి. బాప్‌దాదా ఈరోజు కూడా పిల్లలందరికీ ఇక్కడ కూర్చున్నా, సేవాకేంద్రంలో కూర్చున్నా, విదేశంలో ఉన్నా కానీ దయాహృదయం యొక్క భావనతో సైగ చేస్తున్నారు - బాప్‌దాదా ప్రతి పిల్లవాడిలో ఇప్పటి వరకు హద్దు యొక్క విషయాలు, హద్దు యొక్క స్వభావ, సంస్కారాలు లేదా తుంటరితనం, లేదా చతురత యొక్క సంస్కారాలు, సోమరితనం యొక్క సంస్కారం చాలా సమయం నుండి చూస్తున్నారు. కొంతమంది పిల్లలు అందరూ అలాగే నడుస్తున్నారు, ఎవరు చూస్తున్నారు, ఎవరికి తెలుసు అని అనుకుంటున్నారు కానీ ఇప్పటి వరకు బాప్‌దాదా దయాహృదయులుగా ఉన్నారు అందువలన చూస్తూ, వింటూ కూడా దయ చూపిస్తున్నారు. కానీ ఎంత వరకు ఇలా దయాహృదయులుగా ఉండమంటారు? అని బాప్‌దాదా అడుగుతున్నారు. ఎంత వరకు? ఇంకా సమయం కావాలా? బాబా నుండి సహాయం అడుగుతున్నారు కానీ ఎంత వరకు అడుగుతూ ఉంటారు? ప్రకృతి కూడా అడుగుతుంది. మీరు జవాబు ఇవ్వండి. ఇప్పుడైతే కేవలం తండ్రి యొక్క రూపం నడుస్తుంది. శిక్షకుడు మరియు సద్గురువు యొక్క రూపం అయితే ఉంది కానీ తండ్రి యొక్క పాత్ర నడుస్తుంది. క్షమాసాగరుని పాత్ర నడుస్తుంది. కానీ ధర్మరాజు యొక్క పాత్ర నడిస్తే ఏమి చేస్తారు? బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు - ధర్మరాజు రూపంలో కూడా ఓహో పిల్లలు ఓహో... అనే ధ్వని చెవులలో వినిపించాలి అని. మరలా ఇక బాబాని నిందించకూడదు. బాబా మీరు చెప్పలేదు మేము తయారవుతున్నాము కదా అని. అందువలన ఇప్పుడు హద్దు యొక్క చిన్న చిన్న విషయాలలో, స్వభావాలలో, సంస్కారాలలో సమయం పోగొట్టుకోకండి. నడుస్తున్నాము, నడుస్తాము అని కాదు, రెండు రెట్లు, మూడు రెట్లు, వంద రెట్లు జమ అయిపోతూ ఉంటుంది. నడిచిపోదు. అందువలన మనస్సులో ఈ ధృఢసంకల్పం యొక్క దీపం వెలిగించండి. హద్దు నుండి బేహద్ దృష్టి, వృత్తి, కృతి తయారుచేసుకోవాలి. అందువలనే బాప్‌దాదా తయారవ్వవలసిందే అని చెప్తున్నారు. ఈరోజు

Created by Universal Document Converter

తయారు అవ్వవలసిందే అని చెప్తున్నారు తర్వాత ఏమంటారు? టూ లేట్ (బాగా ఆలశ్యం అయ్యింది) అంటారు. సమయాన్ని చూడండి, సేవని చూడండి, సమయం ముందుకు పరుగు పెడుతుంది, సేవ కూడా పెరుగుతుంది కానీ స్వయం హద్దులో ఉన్నారా లేక బేహద్‌లో ఉన్నారా? హద్దు యొక్క విషయాల వెనుక మీరు పరుగు పెట్టకండి. అప్పుడు బేహద్‌వృత్తి, స్వమానం యొక్క స్థితి మీ వెనుక పరుగు పెడుతుంది. బాప్‌దాదా ఈ సంవత్సరం ఈ సమయం వరకు చేసిన దానిలో సంతుష్టం అవుతున్నారు.

ఇప్పుడు సేవలో అనుభూతి చేయించాలి. దీపంపై దీపపు పురుగులను బలి చేయాలి, సహయోగిగా చేసినా, ఎలా తయారుచేసినా ఇప్పుడు అనుభూతి యొక్క ఖజానాను తెరవండి. బావుంది అనేంత వరకు చక్రం తిరిగే దీపపు పురుగులుగా చేయకండి. అనుభూతి యొక్క కోర్సు ద్వారా పక్కా దీపపుపురుగులుగా అవుతారు. చాలా బావుంది, స్వర్గంలా ఉంది... ఇంత వరకు అనుభవం అవుతుంది. ఇదే యదార్ధజ్ఞానం..... ఇంత వరకు సేవ యొక్క ఫలితం మంచిగా ఉంది. ఇప్పుడు అనుభూతి స్వరూపంగా అయ్యి అనుభవం చేయించండి. అనుభవం చేసుకునేవారు బాబాతో డైరెక్ట్ సంబంధం పెట్టుకునేవారు. ఈవిధమైన అనుభవీ దీవపుపురుగులను తయారుచేయండి. సహయోగులుగా చేసారు దీనికి శుభాకాంక్షలు ఇంకా తయారుచేయండి ఇదే స్థానం, ఈ స్థానం నుండే ప్రాప్తి లభిస్తుంది అని ఇంత వరకు అనుభవం చేసుకుంటున్నారు కానీ బాబాతో సంబంధం జోడింపచేయండి. వారు దీపం వెనుకే తిరుగుతూ ఉండాలి. కనుక ఈ సంవత్సరం విశేషంగా బాప్‌దాదా యొక్క అనుభూతి చేయించే కోర్సు సేవలో చూడాలను కుంటున్నారు. దీని ద్వారానే సాక్షాత్కారాలు కూడా అవుతాయి మరియు సాక్షాత్ బాబా ప్రత్యక్షం అవుతారు. కనుక ఏమి చేయాలో అర్ధమైందా? ప్లాన్ లభించింది కదా? ఈ సంవత్సరం ఎంతమందిని దీపమైన బాబాకి బలి చేస్తారు అనే ఫలితం చూస్తాను. స్వాహా అవ్వకపోయినా బాబా, బాబా అనే చక్రం అయితే తిరుగుతారు. మంచిది, కుమారీలు మంచిగా ఉన్నారు కదా! మంచిది.

నలువైపుల పిల్లల యొక్క ఉత్తరాలు కూడా బాప్‌దాదాకి లభిస్తున్నాయి. పిల్లలు వ్రాయటం ప్రారంభిస్తున్నారు దాని కంటే ముందే అది బాబా దగ్గరికి చేరిపోతుంది. మనస్సు యొక్క ధ్వని కదా! ఇది అయితే చేతులతో వ్రాస్తున్నారు కానీ మొదట మనస్సు యొక్క ధ్వని మనోభిరామునికి చేరిపోతుంది. ఇది కూడా మంచిది. దీని ద్వారా కూడా బాప్‌దాదా స్మృతి వస్తున్నారు కదా! సమాచారం వ్రాసే సమయంలో ఎంత ఆనందంగా ఉంటుంది! కనుక ఎవరైతే బాప్‌దాదాకి ఉత్తరాల ద్వారా, ఈ మెయిల్ ద్వారా, సాధనాల ద్వారా ప్రియస్మృతులు మరియు సమాచారం పంపించారో వారందరికీ ఒక్కొక్కరి పేరు,పేరున ప్రియస్మృతులు మరియు శుభాకాంక్షలు ఇస్తున్నారు. మీరందరు అయితే సమ్ముకంగా ఇస్తున్నారు కదా! వారికైతే ఇవ్వవలసి ఉంటుంది కదా! కనుక అందరికీ నలువైపుల ఉన్న పిల్లలకు దీపావళి యొక్క శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు. ఏ దీపావళి జరుపుకోవాలో చెప్పాను కదా! మంచిది.

**నలువైపుల ఉన్న బాప్‌దాదా హృదయసింహాసనాధికారి శ్రేష్టాత్మలకు, సదా హద్దు యొక్క స్వభావ, సంస్కారాలను పరివర్తన చేసుకుని బేహద్ విశ్వపరివర్తకులకు, సదా ఒక సెకను, ఒక సంకల్పం కూడా వ్యర్ధంగా పోగొట్టుకోకుండా ఉండేవారికి, జమ చేసుకునే తీవ్రపురుషార్థి పిల్లలకు,**

Created by Universal Document Converter

సదా దయాహృదయులుగా అయ్యి దాతగా అయ్యి ప్రతి ఆత్మకు, బ్రాహ్మణాత్మ అయినా, దాహంతో ఉన్న ఆత్మలకు ఏదోక బిందువు ఇచ్చేవారికి, శక్తినిచ్చేవారికి, ఇటువంటి విశాలహృదయులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఆశీర్వాదాలు తీస్కోండి, కారణాన్ని నివారించి సమస్యలను పరిష్కరించండి .... 25-11-01

ఈరోజు ప్రేమసాగరుడైన బాప్‌దాదా తన యొక్క ప్రేమస్వరూప పిల్లలను ప్రేమ యొక్క బంధంలోకి ఆకర్షించి కలుసుకోవడానికి వచ్చారు. పిల్లలు పిలిచారు భగవంతుడు హాజరు అయిపోయారు. అవ్యక్త మిలనం అయితే సదా జరుపుకుంటూనే ఉంటారు, అయినా కానీ సాకార కలయిక కొరకు పిలిచారు అందువలన బాప్‌దాదా పిల్లల యొక్క విశాలమేళాకి చేరుకున్నారు. పిల్లల యొక్క స్నేహం మరియు ప్రేమ చూసి బాప్‌దాదాకి చాలా సంతోషంగా ఉంది. నలువైపుల ఉన్న అటువంటి పిల్లల గురించి మనస్సులోనే పాట పాడుకుంటున్నారు - ఓహో శ్రేష్టభాగ్యవంతమైన పిల్లలూ ఓహో! భగవంతుని ప్రేమకు పాత్రులైన పిల్లలూ ఓహో! ఇంత గొప్ప భాగ్యం అదీ ఇంత సాధారణరూపంలో సహజంగా ప్రాప్తిస్తుంది అని కలలోనైనా ఆలోచించారా? కానీ ఈరోజు సాకారరూపంలో ఆ భాగ్యాన్ని చూస్తున్నారు. దూరంగా ఉన్నా కానీ పిల్లలు మిలనం జరుపుకోవటం బాప్‌దాదా చూస్తున్నారు.బాప్‌దాదా వారిని చూసి కూడా మిలనం జరుపుతున్నారు. ఎక్కువగా మాతలకి స్వర్ణిమ అవకాశం లభించింది మరియు విశేషంగా శక్తిసేనని చూసి బాప్‌దాదాకి కూడా సంతోషంగా ఉంది - నాలుగు గోడల మధ్య ఉండే మాతలు బాబా ద్వారా విశ్వకళ్యాణకారిగా అయ్యి, విశ్వరాజ్యాధికారిగా అయ్యారు అని. అయిపోయారా లేదా అవుతూ ఉన్నారా? ఏమంటారు? తయారైపోయారు కదా! విశ్వరాజ్యం అనే వెన్న కల్గిన గోళం మీ అందరి చేతిలో ఉంది కదా! ఎవరైతే మధువనానికి వచ్చిన మాతలు ఉన్నారో వారికి ఒక విషయం గురించి చాలా సంతోషంగా ఉండటం బాప్‌దాదా చూసారు. అది ఏ విషయం? బాప్‌దాదా మాతలైన మమ్మల్ని విశేషంగా పిలిచారు అని వారికి చాలా సంతోషంగా ఉంది. అంటే బాబాకి మాతలంటే విశేష ప్రేమ కదా! బాప్‌దాదా పిలిచారు, మమ్మల్ని పిలిచారంటే ఎందుకు రాము అని సంతోషంతో అంటున్నారు. అందరి ఆత్మికసంభాషణ బాప్‌దాదా వింటూ ఉంటారు. సంతోషం యొక్క ఈ నషాని కూడా చూస్తుంటారు. అలాగైతే పాండవులు కూడా తక్కువైనవారు కాదు.విశ్వకార్యం యొక్క సమాప్తి పాడవులు లేకుండా జరుగదు. కానీ ఈరోజు విశేషంగా పాండవులు కూడా మాతలను ముందు ఉంచారు. బాప్‌దాదా పిల్లలందరికీ పురుషార్ధం యొక్క చాలా సహజవిధి చెప్తున్నారు. మాతలకి సహజ విషయం కావాలి కదా! అయితే మాతలకి లేదా పిల్లలందరికీ బాప్‌దాదా ఇదే సహజ విషయం చెప్తున్నారు - నడుస్తూ, తిరుగుతూ, సంబంధ, సంపర్కంలోకి వస్తూ ప్రతి ఒక్క ఆత్మకి మనస్సుతో శుభభావన యొక్క ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఇతరుల నుండి కూడా ఆశీర్వాదాలు

Created by Universal Document Converter

సదా దయాహృదయులుగా అయ్యి దాతగా అయ్యి ప్రతి ఆత్మకు, బ్రాహ్మణాత్మ అయినా, దాహంతో ఉన్న ఆత్మలకు ఏదోక బిందువు ఇచ్చేవారికి, శక్తినిచ్చేవారికి, ఇటువంటి విశాలహృదయులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఆశీర్వాదాలు తీసుకోండి, కారణాన్ని నివారించి సమస్యలను పరిష్కరించండి .... 25-11-01

ఈరోజు ప్రేమసాగరుడైన బాప్‌దాదా తన యొక్క ప్రేమస్వరూప పిల్లలను ప్రేమ యొక్క బంధంలోకి ఆకర్షించి కలుసుకోవడానికి వచ్చారు. పిల్లలు పిలిచారు భగవంతుడు హాజరు అయిపోయారు. అవ్యక్త మిలనం అయితే సదా జరుపుకుంటూనే ఉంటారు, అయినా కానీ సాకార కలయిక కొరకు పిలిచారు అందువలన బాప్‌దాదా పిల్లల యొక్క విశాలమేళాకి చేరుకున్నారు. పిల్లల యొక్క స్నేహం మరియు ప్రేమ చూసి బాప్‌దాదాకి చాలా సంతోషంగా ఉంది. నలువైపుల ఉన్న అటువంటి పిల్లల గురించి మనస్సులోనే పాట పాడుకుంటున్నారు - ఓహో శ్రేష్ఠభాగ్యవంతమైన పిల్లలూ ఓహో! భగవంతుని ప్రేమకు పాత్రులైన పిల్లలూ ఓహో! ఇంత గొప్ప భాగ్యం అదీ ఇంత సాధారణరూపంలో సహజంగా ప్రాప్తిస్తుంది అని కలలోనైనా ఆలోచించారా? కానీ ఈరోజు సాకారరూపంలో ఆ భాగ్యాన్ని చూస్తున్నారు. దూరంగా ఉన్నా కానీ పిల్లలు మిలనం జరుపుకోవటం బాప్‌దాదా చూస్తున్నారు.బాప్‌దాదా వారిని చూసి కూడా మిలనం జరుపుతున్నారు. ఎక్కువగా మాతలకి స్వర్ణిమ అవకాశం లభించింది మరియు విశేషంగా శక్తిసేనని చూసి బాప్‌దాదాకి కూడా సంతోషంగా ఉంది - నాలుగు గోడల మధ్య ఉండే మాతలు బాబా ద్వారా విశ్వకళ్యాణకారిగా అయ్యి, విశ్వరాజ్యాధికారిగా అయ్యారు అని. అయిపోయారా లేదా అవుతూ ఉన్నారా? ఏమంటారు? తయారైపోయారు కదా! విశ్వరాజ్యం అనే వెన్న కల్గిన గోళం మీ అందరి చేతిలో ఉంది కదా! ఎవరైతే మధువనానికి వచ్చిన మాతలు ఉన్నారో వారికి ఒక విషయం గురించి చాలా సంతోషంగా ఉండటం బాప్‌దాదా చూసారు. అది ఏ విషయం? బాప్‌దాదా మాతలైన మమ్మల్ని విశేషంగా పిలిచారు అని వారికి చాలా సంతోషంగా ఉంది. అంటే బాబాకి మాతలంటే విశేష ప్రేమ కదా! బాప్‌దాదా పిలిచారు, మమ్మల్ని పిలిచారంటే ఎందుకు రాము అని సంతోషంతో అంటున్నారు. అందరి ఆత్మికసంభాషణ బాప్‌దాదా వింటూ ఉంటారు. సంతోషం యొక్క ఈ నషాని కూడా చూస్తుంటారు. అలాగైతే పాండవులు కూడా తక్కువైనవారు కాదు.విశ్వకార్యం యొక్క సమాప్తి పాడవులు లేకుండా జరుగదు. కానీ ఈరోజు విశేషంగా పాండవులు కూడా మాతలను ముందు ఉంచారు. బాప్‌దాదా పిల్లలందరికీ పురుషార్థం యొక్క చాలా సహజవిధి చెప్తున్నారు. మాతలకి సహజ విషయం కావాలి కదా! అయితే మాతలకి లేదా పిల్లలందరికీ బాప్‌దాదా ఇదే సహజ విషయం చెప్తున్నారు - నడుస్తూ, తిరుగుతూ, సంబంధ, సంపర్కంలోకి వస్తూ ప్రతి ఒక్క ఆత్మకి మనస్సుతో శుభభావన యొక్క ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఇతరుల నుండి కూడా ఆశీర్వాదాలు

Created by Universal Document Converter

తీసోకండి. మీకు ఎవరు ఏది ఇచ్చినా, శాపం ఇచ్చినా, కానీ మీరు ఆ శాపాన్ని కూడా మీ యొక్క శుభభావన యొక్క శక్తి ద్వారా ఆశీర్వాదంగా పరివర్తన చేసోకండి. మీ ద్వారా ప్రతి ఒక్కరికీ ఆశీర్వాదాలు అనుభవం అవ్వాలి. ఏ సమయంలోనైనా ఎవరైనా శాపం ఇస్తున్నారు అంటే ఆ సమయంలో వారు ఏదొక వికారానికి వశీభూతం అయ్యి ఉన్నారు అని భావించండి. వశీభూత ఆత్మ పట్ల లేదా పరవశ ఆత్మ పట్ల ఎప్పుడూ శాపం ఇవ్వరు కదా! సదా వారికి సహయోగం ఇవ్వాలనే ఆశీర్వాదం ఇవ్వాలి. కేవలం ఒక్క విషయాన్ని జ్ఞాపకం ఉంచుకోండి - సంకల్పం ద్వారా, మాట ద్వారా, కర్మ ద్వారా, సంబంధ, సంపర్కాల ద్వారా ఆశీర్వాదాలు ఇవ్వాలి మరియు ఆశీర్వాదాలు తీసుకోవాలి. నిరంతరం ఇదే పని చేయాలి. ఒకవేళ ఏ ఆత్మ పట్ల అయినా ఏదైనా వ్యర్థ సంకల్పం లేదా అశుద్ధసంకల్పం వచ్చినా కానీ నా కర్తవ్యం ఏమిటి? అని జ్ఞాపకం చేసోకండి. ఎక్కడైనా అగ్ని అంటుకుంటే అగ్నిని ఆర్పేవారు ఆ అగ్నిని చూస్తూ నీరు వేయాలి అనే తమ కార్యాన్ని మర్చిపోరు మేము నీటి ద్వారా అగ్నిని ఆర్పేవాళ్ళము అని వారికి జ్ఞాపకం ఉంటుంది. అదేవిధంగా ఒకవేళ ఎవరైనా ఏదైనా వికారం అనే అగ్నికి వశమై ఏదైనా పని చేస్తుంటే, అది మీకు మంచిగా అనిపించకపోతే, ఏ రకమైన అగ్నిని అయినా ఆర్పటం, ఆశీర్వాదాలు ఇవ్వటం, శుభభావన ద్వారా సహయోగం ఇవ్వటం నా పని అని మీ కర్తవ్యాన్ని మీరు జ్ఞాపకం చేసోకండి. ఆశీర్వాదాలు ఇవ్వాలి మరియు ఆశీర్వాదాలు తీసుకోవాలి - కేవలం ఈ ఒక్క మాట మాతలు జ్ఞాపకం ఉంచుకోవాలి. మాతలు ఇది చేయగలరా? మాతలందరూ చేతులు ఎత్తుతున్నారు. చేయగలరా లేక చేయాల్సిందేనా? పాండవులు చేయలరా, పాండవులు అంటున్నారు - చేయాల్సిందే అని. పాండవులు సదా విజయీలు అని మహిమ చేయబడి ఉంది. శక్తులు విశ్వకళ్యాణకారులు అనే పేరుతో ప్రసిద్ధం అయ్యి ఉన్నారు. బాప్‌దాదాకి నలువైపుల ఉన్న పిల్లల గురించి ఒక ఆశ మిగిలి ఉంది. అది ఏ ఆశయో చెప్పనా? తెలిసే ఉంటుంది. టీచర్స్‌కి తెలుసు కదా! పిల్లలందరూ శక్తిననుసరించి పురుషార్థం అయితే చేస్తున్నారు, పురుషార్థాన్ని చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. కానీ ఒక్క ఆశ ఏమిటంటే ఇప్పుడు పురుషార్థంలో తీవ్రవేగం కావాలి. దీనికి విధి - కారణం అనే మాట సమాప్తి అయిపోయి సదా నివారణా స్వరూపంగా అయిపోవాలి. సమయానుసారం కారణాలు అయితే తయారవుతాయి మరియు అవుతూనే ఉంటాయి కానీ మీరందరు నివారణాస్వరూపంగా అవ్వండి. ఎందుకంటే మీరందరూ విశ్వంలోని ఆత్మలందరినీ, మెజార్టీ ఆత్మలను నిర్వాణధామానికి పంపాలి. స్వయాన్ని నివారణాస్వరూపంగా తయారు చేసుకున్నప్పుడు ఆ నివారణా స్వరూపం ద్వారా, విశ్వంలోని సర్వాత్మల యొక్క సమస్యలన్నింటినీ నివారణ చేసి నిర్వాణధామానికి పంపగలరు. ఇప్పుడు విశ్వంలోని ఆత్మలు ముక్తిని కోరుకుంటున్నాయి అయితే బాబా ద్వారా ముక్తి యొక్క వారసత్వం ఇవ్వటానికి మీరే నిమిత్తమయ్యారు. అందువలన నిమిత్త ఆత్మలైన మీరు మొదట స్వయాన్ని భిన్నభిన్న సమస్యల యొక్క కారణాన్ని నివారణ చేసుకుని ముక్తులుగా తయారుచేసుకున్నప్పుడు విశ్వానికి ముక్తి యొక్క వారసత్వాన్ని ఇవ్వగలరు. అయితే ముక్తులేనా? ఈ కారణంగా, ఈ కారణంగా, ఈ కారణంగా.... ఇలా ఏ రకమైన సమస్య యొక్క కారణం ఎదురుగా రాకూడదు.

ఎప్పుడైనా ఏ సమస్య అయినా ఎదురైతే సెకనులో నివారణ ఆలోచించండి. విశ్వాన్ని నివారణ చేసే నేను నా యొక్క చిన్న,చిన్న సమస్యలను నివారించలేనా? చేయలేనా? ఇప్పుడైతే

Created by Universal Document Converter

ఆత్మల యొక్క క్యూ మీ ముందు ఉంటుంది - ఓ ముక్తి దాతలు ముక్తి ఇవ్వండి అని. ఎందుకంటే ముక్తిదాత యొక్క డైరెక్ట్ పిల్లలు, అధికారి పిల్లలు మాస్టర్ ముక్తిదాతలు కదా! కానీ క్యూ ముందు మాస్టర్ ముక్తిదాతలైన మీ ముందు ఒక ఆటంకం తలుపు మూసేస్తుంది. క్యూ తయారుగా ఉంది కానీ ఏ తలుపు మూసి ఉంది? పురుషార్థంలో బలహీనత యొక్క ఒక మాట తలుపు - ఎందుకు? ప్రశ్నార్థకం అంటే ఇది ఎందుకు అనే మాట.ఇది ఇప్పుడు క్యూని ఎదురుగా రానివ్వటంలేదు. కనుక బాప్‌దాదా ఇప్పుడు దేశ, విదేశ పిల్లలందరికీ ఇదే స్మృతి ఇప్పిస్తున్నారు - మీరు సమస్యల యొక్క తలుపు అయిన ఎందుకు అనే విషయాన్ని సమాప్తి చేయండి. చేస్తారా? టీచర్స్ చేస్తారా? పాండవులు చేస్తారా? అందరు చేతులు ఎత్తుతున్నారా లేక కొంతమందే ఎత్తుతున్నారా? ఇక్కడ విదేశీయులు ఎత్తడంలేదు ఎందుకంటే వారికి అనువాదం తర్వాత అవుతుంది. విదేశీయులు ఎవరెడి కదా! ఎవరెడియేనా? అవునా లేక కాదా చెప్పండి? ఒకవేళ అవును అంటే చేతులు ఎత్తండి! కొంతమంది సరిగా చేతులు ఎత్తటం లేదు. ఇప్పుడు ఏ సేవాకేంద్రంలో సమస్య యొక్క నామరూపాలు ఉండకూడదు. ఇలా అవుతుందా? (ఇక్కడ కూర్చున్న మోహిని బెహన్ మరియు మున్ని బెహన్ చెప్పండి, కూర్చున్న వారు చెప్పండి, ఇలా అవుతుందా?) అందరూ నిశ్చయించుకోవాలి కదా! నేను చేయాలి అని ప్రతి ఒక్కరు భావించండి. టీచర్స్ నేను చేయాలి అని భావించాలి, విద్యార్థులు నేను చేయాలి అనుకోవాలి, కుటుంబంలో ఉండేవారు నేను చేయాలి అనుకోవాలి. మధువనం వారు మేము చేయాలి అనుకోవాలి. మధువనం వారు కూడా చేయాలి కదా? మధువనం వారు చేతులు ఎత్తండి! మీకైతే చాలా మంచి స్థానం లభించింది కదా! అధికారులు కదా! మంచిది, మధువనం వారు చేస్తారా? సమస్య అనే మాటే సమాప్తి అయిపోవాలి. కారణం సమాప్తి అయ్యి నివారణ కావాలి. ఇది అవుతుంది కదా! అవ్వలేనిది ఏమి ఉంది! స్థాపన యొక్క ఆదిలో వచ్చిన పిల్లలందరు ఏమి ప్రతిజ్ఞ చేసారు మరియు దానిని చేసి చూపించారు? అసంభవాన్ని సంభవం చేసి చూపించారు. చూపించారు కదా? ఇప్పుడు ఎన్ని సంవత్సరాలు అయ్యాయి? స్థాపన జరిగి ఎన్ని సంవత్సరాలు అయ్యింది? (65 సంవత్సరాలు) ఇన్ని సంవత్సరాలైతే అసంభవం సంభవం అవ్వదా? అవుతుందా? ముఖ్యమైన టీచర్స్ చేతులు ఎత్తండి! పంజాబ్ వారు చేతులు ఎత్తటం లేదు. అసలు సాధ్యమేనా? కొంచెం ఆలోచిస్తున్నారు, ఆలోచించకండి. చేయాల్సిందే. ఇతరుల గురించి ఆలోచించకండి. ప్రతి ఒక్కరు తమ గురించి తాము ఆలోచించుకోండి. ఎవరి గురించి వారు ఆలోచించుకోగలరు కదా? ఇతరుల గురించి వదిలేయండి. స్వయం గురించి ధైర్యం పెట్టుకోగలరు కదా? పెట్టుకోలేరా? విదేశీయులు పెట్టుకోగలరా? శుభాకాంక్షలు. ఇప్పుడు ఎవరైతే ధైర్యం పెట్టుకోగలము అంటున్నారో వారు మనస్సుతో చేతులు ఎత్తండి! చూపించడానికి కాదు. అందరూ ఎత్తుతున్నారు కదా నేను కూడా ఎత్తుతాను అని ఎత్తకండి. మనస్సులో ధృఢసంకల్పం చేయండి - కారణాన్ని సమాప్తి చేసి నివారణా స్వరూపంగా అవ్వవలసిందే. ఏది ఏమైనా, సహించవలసి వచ్చినా, మాయని ఎదుర్కోవలసి వచ్చినా, ఒకరికొకరు సంబంధ, సంపర్కంలో సహించవలసి వచ్చినా సమస్యగా అవ్వకూడదు అని. ఇలా అవ్వగలరా? ఒకవేళ ధృఢసంకల్పం ఉంటే వెనుక నుండి ముందు వరకు అందరూ చేతులు ఎత్తండి! (బాప్‌దాదా అందరిచే చేతులు ఎత్తించారు మరియు దృశ్యానంతటినీ టి.వి.లో చూసారు)బావుంది కదా! వ్యాయామం అయ్యింది కదా! చేతులు ఎందుకు ఎత్తిస్తారు అంటే ఒకరు ఎత్తడం చూసి ఇంకొకరికి చేతులు ఎత్తడంలో

Created by Universal Document Converter

ఉత్సాహం వస్తుంది కదా! ఎప్పుడైనా ఏదైనా సమస్య ఎదురుగా వస్తే బాప్‌దాదాని ఎదురుగా చూడండి. మనస్సుతో బాబా అనండి అప్పుడు బాబా హాజరైపోతారు, సమస్య సమాప్తి అయిపోతుంది. సమస్య మీ ఎదురుగా ఉండదు, తొలగిపో తుంది మరియు బాప్‌దాదా ఎదురుగా హాజరైపోతారు. మీ బిరుదు - మాస్టర్ సర్వశక్తివాన్, ఇది సదా స్మృతి ఉంచుకోండి. లేకపోతే ఇప్పుడు బాప్‌దాదా ప్రియస్మృతులు చెప్పేటప్పుడు మాస్టర్ సర్వశక్తివంతులకి అనకుండా సర్వశక్తివంతులకి అని అనమంటారా? శక్తివాన్ పిల్లలకు ప్రియస్మృతులు అని అంటే బావుంటుందా? మాస్టర్ సర్వశక్తివంతులు కనుక ఏదైనా చేయగలరు. మీ యొక్క బిరుదు మరియు కర్తవ్యం స్మృతిలో ఉంచుకోండి. మీ యొక్క బిరుదు - మాస్టర్ సర్వశక్తివంతులు మరియు మీ యొక్క కర్తవ్యం - విశ్వకళ్యాణకారులు. కనుక సదా మీ యొక్క బిరుదుని మరియు కర్తవ్యాన్ని స్మృతి ఉంచుకోవటం ద్వారా శక్తులు ప్రత్యక్షం అవుతాయి. మాస్టర్‌గా అవ్వండి, శక్తులకు కూడా మాస్టర్‌గా అవ్వండి, ప్రతి శక్తిని సమయానికి అజ్ఞ ఇవ్వండి. శక్తులను ధారణ చేస్తున్నారు కానీ సమయానికి ఉపయోగించటం రావటంలేదు. సమయం అయిపోయిన తర్వాత ఇలా చేస్తే బావుండేది అని స్మృతి వస్తుంది. ఇప్పుడు మీలో నిండి ఉన్న శక్తులను సమయానికి ఉపయోగించే అభ్యాసం చేయండి. స్థూలమైన చేతులను, పాదాలను మీ ఆజ్ఞానుసారం నడిపించు కుంటున్నారు కదా అదేవిధంగా ప్రతి శక్తిని ఆజ్ఞతో నడిపించండి. కార్యంలో ఉపయోగించండి. నింపుకుంటున్నారు కానీ కార్యంలో తక్కువగా ఉపయోగి స్తున్నారు. సమయానికి కార్యంలో ఉపయోగిస్తే శక్తులు తమ యొక్క పని తప్పకుండా చేస్తాయి మరియు సదా సంతోషంగా ఉండండి. అప్పుడప్పుడు కొంతమంది పిల్లల యొక్క ముఖం బాగా ఆలోచనలలో ఉండి ఎక్కువగా గంభీరంగా కనిపిస్తుంది. సంతోషంగా ఉండండి, నాట్యం చేయండి, పాడండి, మీ యొక్క బ్రాహ్మణజీవితం సంతోషంలో నాట్యం చేయడానికి మరియు మీ యొక్క భాగ్యం మరియు భగవంతుని పాటలు పాడటానికి ఉన్నది. నాట్యం చేసేవారు, పాడేవారు అలా గంభీరంగా అయ్యి నాట్యం చేస్తే వీరికి నాట్యం చేయటం రాదు అంటారు. గంభీరత మంచిదే కానీ అతి గంభీరంగా ఉండకూడదు. బాప్‌దాదా ఇప్పుడు విన్నారు - ఢిల్లీలో తయారుచేసిన హాల్ యొక్క ప్రారంభోత్సవం కానున్నది. కానీ ఇప్పుడు బాప్‌దాదా ఒక ప్రారంభోత్సవాన్ని చూడాలనుకుంటున్నారు అది ఏమిటి? దాని యొక్క తారీఖు నిర్ణయించండి. ఈ చిన్నచిన్న ప్రారంభోత్సవాలు అయితే అవే అయిపోతాయి. విశ్వం అనే వేదికపై పిల్లలైన మీరందరూ బాబా సమానంగా, సాక్షాత్తు ఫరిస్తా వలె ఎదురుగా రావాలి మరియు పరదా తొలగిపోవాలి. ఇటువంటి ప్రారంభోత్సవ కార్యక్రమం మీ అందరికీ కూడా ఇష్టంగా ఉంటుంది కదా! అందరూ బాబాతో ఆత్మిక సంభాషణ చేస్తూ ఉన్నారు మరియు బాబా కూడా వింటున్నారు, అందరికీ బాబాని ప్రత్యక్షం చేయాలనే కోరిక ఉంది మరియు బాబాకి ముందు పిల్లలు ప్రత్యక్షం కావాలనే కోరిక ఉంది. బాబా పిల్లలతో పాటు ప్రత్యక్షం అవుతారు. ఒంటరిగా అవ్వరు. బాప్‌దాదా ఇటువంటి కార్యక్రమాన్ని చూడాలను కుంటున్నారు. ఉల్లాసం కూడా బాగా ఉంది, ఆత్మిక సంభాషణ చేసే సమయంలో అందరికీ ఉల్లాసం చాలా బాగా ఉంటుంది కానీ కర్మయోగి అయ్యే సమయంలో కొద్దిగా తేడా వస్తుంది. అయితే మాతలు ఏమి చేస్తారు? మాతలది చాలా పెద్ద గుంపు ఉంది. మాతలను చూసి బాప్‌దాదాకి చాలా సంతోషంగా ఉంటుంది. ఎవరూ కూడా మాతలను ఇంత ముందుకు తీసుకు రాలేదు. మాతలు ముందుకు వెళ్ళటం చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు.

Created by Universal Document Converter

ఎవరూ చేసి చూపించనది మాతలైన మేము బాబాని తోడు ఉంచుకుని చేసి చూపిస్తాము అని మాతలకు ఇదే విశేష సంకల్పం ఉంది. చేసి చూపిస్తారా? అయితే ఇప్పుడు చేతులు ఊపండి. మాతలు అన్నీ చేయగలరా? మాతలలో ఉల్లాసం బాగా ఉంది. ఏమీ అర్థం కాకపోయినా నేను బాబా వాడిని, బాబా నా వాడు అనేది అయితే అర్థం చేసుకున్నారు కదా! నా బాబా అని అందరు అంటున్నారు కదా! మనస్సుతో ఈ పాట పాడుకుంటూ ఉండండి. నా బాబా, నా బాబా, నా బాబా....

మంచిది, టీచర్స్ చేతులు ఎత్తండి! చాలా మంది టీచర్స్ వచ్చారు. (1300 మంది వచ్చారు) టీచర్స్ మాతలను మంచిగా తీసుకుని వచ్చారు కదా! మీకు లాభమే అయ్యింది కదా! వారిని తీసుకువచ్చారు అంటే మీ పుణ్యం యొక్క ఖాతాను జమ చేసుకున్నారు. మీకు లాభమే అయ్యింది కదా! మీ పుణ్యఖాతా పెరిగింది. మంచిది, డబల్ విదేశీయులు చేతులు ఎత్తండి! డబల్ విదేశీయుల ఒక విశేషత బాప్‌దాదా చూసారు. డబల్ విదేశీయులు లేని గ్రూప్ ఉండదు. సర్వవ్యాపి అయిపోయారు. మిమ్మల్ని చూసి బాప్‌దాదా విశేషంగా సంతోషిస్తారు మంచిది భలే రండి, ఇక మధువనం నివాసీయులు. ఈ సభ మొత్తంలో కుమారీలు ఎవరైతే ఉన్నారో వారు చేతులు ఎత్తండి! కుమారీలు చాలా మంది ఉన్నారు. కుమారీలు అయితే అద్భుతం చేసి చూపించేవారు.చూపించేవారు కదా! కుమారీలకు విశేష అదృష్టం లభించింది. పాండవులు నవ్వుతున్నారు, నిందిస్తున్నారు - కుమారీలు సేవాకేంద్రంలో ఉంటే దీదీ అని పిలుస్తారు పాండవులను దాదా అని పిలవరు అని. అంటే చూడండి, కుమారీలకు విశేషంగా, మనస్సుతో సమర్పణ అవ్వగానే బాప్‌దాదా మురళీ వినిపించే సింహాసనం లిఫ్ట్‌గా లభిస్తుంది. ఈ సింహాసనం తక్కువైనది కాదు.పాండవులు కూడా మురళి చెప్తారు కానీ ఎక్కువమంది అక్కయ్యలే అంటే ఇది కుమారీల అదృష్టం.ఈ బహుమతి ఎంత కావాలంటే అంత కుమారీలు తీసుకోవచ్చు. మంచిది. కుమారులు ఎంతమంది? కుమారులు కూడా తక్కువ కాదు. కుమారులు ఇప్పుడు మంచి కుమారులుగా అయిపోయారు. కుమారులు లేకుండా సేవాకేంద్రం నడవదు. టీచర్స్ చెప్పండి - కుమారులు లేకుండా సేవాకేంద్రం నడుస్తుందా? నడవదు. కుమారులలో ఒక మంచి విశేషత ఉంది. కుమారులు ఏదైతే ధృఢసంకల్పం చేస్తారో దానిని ప్రత్యక్షంలోకి తీసుకురాగలరు. కానీ మంచి కుమారులు వ్యతిరేఖ విషయాలు చేయరు. సరైనవే చేస్తారు. ఏది కావాలంటే అది చేయగల ధృఢసంకల్పం యొక్క బహుమతి కుమారులకు లభించింది. ఇది బహుమతి కానీ దీనిని ఉపయోగించటం మీ చేతుల్లోనే ఉంది. మంచి కుమారుల యొక్క అతి పెద్ద గ్రూప్ తయారవ్వాలి అని గవర్నమెంట్ వారు కూడా అనుకుంటున్నారు.మొత్తం విశ్వంలోని కుమారుల గ్రూప్ మధువనం రావాలి. ప్రధానమంత్రి, మంత్రులు ఇక్కడికి రావాలి. రాగలరా? మంచిది. కుమారులు తమ ఘనతను చూపించగలరు. అక్కడి వారు, ఇక్కడి వారు.... ఇలా అన్ని దేశాల వారు రావాలి. ఆహ్వానం పంపాలి. దీనికి తారీఖు నిర్ణయించండి. కుమారులపై బాప్‌దాదాకి చాలా,చాలా,చాలా శుభ ఆశలు ఉన్నాయి మరియు ఆ ఆశలు పూర్తి అవ్వాల్సిందే. మంచిది.

(రెండు నెలలు యాత్ర చేసినవారు వచ్చారు) అందుకే ఇంతమంది మాతలు వచ్చారు. మూడు వంతుల హాల్ మాతలతో నిండిపోయింది. 13 వేల మంది మాతలు వచ్చారు.మాతలు చేతులెత్తండి! మాతలు చాలా మంది ఉన్నారు.పాండవులకి మాతలే శోభ.యాత్రకు వచ్చిన

Created by Universal Document Converter

మాతలు,కన్యలు నిల్చోండి. కొద్దిమంది వచ్చారు. మిగిలిన వారికి స్మృతి అందుతుంది. బాప్‌దాదా వారిని టి.విలో చూస్తున్నారు. వారందరికీ కూడా ధన్యవాదాలు. ప్రవృతిలో ఉండే అధర్ కుమారులు చేతులెత్తండి! మంచి యాత్ర చేసారు. నలువైపుల మంచి సేవ జరిగింది.అందువలన చాలా చాలా ధన్యవాదాలు. అధర్‌కుమారుల విశేషత ఏమిటి? అధర్ కుమారులు విశ్వంలో ఆత్మల యొక్క ఒక భ్రాంతిని పోగొట్టారు. అది ఏమిటంటే, ప్రజలు అనుకునేవారు బ్రాహ్మణులుగా అవ్వటం అంటే ఇంటిని, గృహస్తాన్ని వదిలేయాలి అని కానీ అధర్ కుమారీ, కుమారులను చూసి వారు కూడా ప్రేరణ పొందుతున్నారు మేము కూడా బ్రాహ్మణులుగా కాగలం అని అనుకుంటున్నారు. మొదట్లో భ్రాంతులు ఉండేవి, బ్రహ్మకుమారీల దగ్గరికి ఎవరు వెళ్ళకూడదు అనుకునేవారు వాటిని ఇప్పుడు మీరు పోగొట్టారు.అంటే అధర్ కుమారులు సేవావృద్ధి యొక్క ద్వారాన్ని తెరిచారు. (బాగా కొట్టండి చప్పట్లు) అందువలన అధర్ కుమారులు కూడా తక్కువ కాదు. బాప్‌దాదా దగ్గర ప్రతి వర్గానికి బ్రాహ్మణజీవితంలో గొప్పతనం ఉంది. మంచిది, చిన్న పిల్లలు ఎంతమంది వచ్చారు? చిన్న పిల్లలను చూసి అందరు సంతోషపడతారు. ఎందుకంటే చిన్నతనంలో ఎంత గొప్ప భాగ్యం పొందారు అని. నేను బ్రహ్మకుమారుడను అని ప్రతి చిన్న పిల్లవాడు నషాగా చెప్తాడు. చిన్న పిల్లలు మంచి అనుభవాలు చెప్తారు. మేము భగవంతుడిని కలుసుకుంటున్నాము అని చెప్తుంటారు. అందుకే చిన్న పిల్లల యొక్క విషయాలు అందరికీ ఇష్టం అనిపిస్తాయి.అందువలన మీరు చిన్నవారు అయినా కానీ సేవకి నిమిత్తమైన చాలా మంచివారు.అందువలన బాప్‌దాదా చిన్న పిల్లలందరికీ చాలా-చాలా-చాలా-చాలా ప్రేమనిస్తున్నారు మంచిది, అందరూ అయిపోయారు కదా! సేవాధారులు మిగిలిపోయారు, చాలా మంచి పద్ధతి తయారుచేసారు, సేవాఖాతాను జమ చేసుకోవడానికి ప్రతి ఒక్కరికీ అవకాశం లభిస్తుంది.సేవాకేంద్రంలో సేవ అయితే చేస్తూనే ఉంటారు కానీ యజ్ఞసేవకి విశేష గొప్పతనం ఉంటుంది.

ఇప్పుడు బాప్‌దాదా ఒక్క సెకను ఇస్తున్నారు అందరూ జాగ్రత్తగా (అలర్ట్‌గా) కూర్చోండి. అందరికీ బాప్‌దాదా అంటే 100 శాతం ప్రేమ ఉంది కదా! శాతంలో లోపం లేదు కదా! 100 శాతం ఉందా? అయితే 100 శాతం ప్రేమకి ఫలితం ఇవ్వడానికి తయారేనా? 100 శాతం ప్రేమ ఉంది కదా! కొద్దిగా తక్కువ ఉన్నవారు చేతులు ఎత్తండి! ప్రేమ అనే విషయం గురించి అడుగుతున్నాను. ఎవరైనా ఒకరిద్దరు ఉన్నారా? లేదా ప్రేమ సరే అదే వచ్చేస్తుంది. ఎక్కడికి వెళ్తారు, ప్రేమించాల్సిందే. మంచిది. ఇప్పుడు జాగ్రత్తగా కూర్చున్నారు కదా! ఇప్పుడు అందరూ బాబాపై ఉన్న ప్రేమకు ఫలితంగా ఒక్క సెకను బాబా ఎదురుగా అంతర్ముఖి అయ్యి కూర్చుని మీ మనస్సులో మీరే సంకల్పం చేయండి. ఇప్పుడు మేము స్వయం పట్ల లేదా ఇతరుల పట్ల సమస్యగా అవ్వము. ప్రేమకి ఫలితంగా ఈ ఈ ధృఢసంకల్పం చేయగలరా? చేయగలరా? ఏమైనా కానీ అంటే ఒకవేళ ఏమి జరిగినా కానీ స్వయాన్ని పరివర్తన చేసుకుంటాం అని మనస్సులో సంకల్పాన్ని ధృడంగా చేయండి. బాప్‌దాదా సహాయం చేస్తారు కానీ సహాయాన్ని తీసుకునే విధి - ధృడసంకల్పం యొక్క స్మృతి. బాప్‌దాదా ఎదురుగా సంకల్పం చేసారు, ఈ స్మృతి యొక్క విధి మీకు సహయోగం ఇస్తుంది. అయితే చేయగలరా? చేతులు ఊపండి! చూడండి, సంకల్పంతో చేయలేనిది ఏముంది! భయపడకండి. బాప్‌దాదా యొక్క విశేష సహాయం తప్పక లభిస్తుంది. బాప్‌దాదా కేవలం తన శుభసంకల్పం గురించి చెప్పారు. ఇక చేయటమనేది పిల్లల యొక్క కర్తవ్యం. ఎవరు ఎంతగా

Created by Universal Document Converter

చేస్తారో వారికి అంతగా ఖాతా జమ అవుతుంది. బాప్‌దాదా అనుకుంటున్నారు - పిల్లలందరి ఖాతా మొత్తం కల్పానికి ఎంతగా జమ అవ్వాలి అంటే రాజ్యం కూడా చేయాలి మరియు అర్ధకల్పం పూజ్యులుగా కూడా అవ్వాలి. పూజ్యులుగా అయ్యే ఖాతా మరియు రాజ్యాధికారిగా అయ్యే ఖాతా రెండూ జమ అవ్వాలి. ఏ ఒక్కరి ఖాతా తక్కువ అవ్వకూడదు. అందరూ నిండుగా అవ్వాలి. సంపన్నంగా, సంపూర్ణంగా అవ్వాలి. మంచిది, ఈనాటి విజ్ఞాన సాధనాల ద్వారా దూర,దూరాలలోని పిల్లలందరూ కూడా మురళి వింటున్నారు, చూస్తున్నారు. (ఈరోజు బాప్‌దాదా యొక్క మురళి భారతదేశంలో టి.వి ద్వారా, విదేశాల వారు ఇంటర్‌నెట్ ద్వారా అందరూ వింటున్నారు లేదా చూస్తున్నారు) ఆ పిల్లలందరినీ కూడా బాప్‌దాదా చూస్తున్నారు. మంచిది, పిల్లలందరికీ బాప్‌దాదా మిలనమేళా యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. కొందరు ఉత్తరాల ద్వారా, కొందరు గ్రీటింగ్ కార్డుల ద్వారా, కొందరు సన్ముఖంగా మిలనమేళా జరుపుకుంటున్నారు. తమ స్థానాలలో ఉంటూ కూడా మిలనమేళా జరుపుకుంటున్నారు. నలువైపుల ఉన్న ఒకొక్క పిల్లవాడు అంటే బాప్‌దాదాకి అతి ప్రియమైనవారు. ఒకొక్కరినీ చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు. పిల్లలు అంటున్నారు - బాబాపై లెక్కలేనంత ప్రేమ ఉంది అని. వర్ణన చేయలేనంత ప్రేమ ఉంది అని అదేవిధంగా బాబా కూడా అంటున్నారు - గారాభమైన, ప్రియమైన,విశేషాత్మలైన పిల్లల యొక్క ప్రేమ కూడా వర్ణించలేనిది. ఇటువంటి పిల్లలు కూడా మొత్తం కల్పంలో ఇంకెవరికి లభించరు.

**ఈవిధంగా సర్వ తీవ్రపురుషార్థి ఆత్మలకు, సదా బాబాపై ఉన్న ప్రేమకు ఫలితాన్ని ఇచ్చే ధైర్యవంతులైన పిల్లలకు, సదా తమ విశేషతల ద్వారా ఇతరులను కూడా విశేషాత్మలుగా తయారుచేసే పుణ్యాత్మలకు, సదా సమస్యకు బదులు సమాధాన స్వరూపంగా అయ్యి విశేషంగా ముందుకి ఎగిరే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఏకవ్రతగా అయ్యి పవిత్రత యొక్క ధారణ ద్వారా ఆత్మీయతలో ఉంటూ మనసాసేవ చేయండి .... 15-12-01

ఈరోజు ఆత్మికతండ్రి నలువైపుల ఉన్నటువంటి ఆత్మిక పిల్లల యొక్క ఆత్మీయతను చూస్తున్నారు. ప్రతి ఒక పిల్లవానిలో ఆత్మీయత యొక్క మెరుపు ఎంత వరకు ఉంది! అని. ఆత్మికశక్తి కలిగిన ఆత్మ సదా నయనాల ద్వారా ఇతరులకు కూడా ఆత్మికశక్తినిస్తుంది. ఆత్మిక చిరునవ్వు ఇతరులకు కూడా సంతోషం యొక్క అనుభూతిని చేయిస్తుంది. వారి యొక్క నడవడిక, ముఖం ఫరిస్తాల సమానంగా డబల్‌లైట్‌గా కనిపిస్తుంది. ఈవిధమైన ఆత్మీయతకు అధారం - పవిత్రత. ఎంతెంతగా మనసా, వాచా, కర్మణాలో పవిత్రత ఉంటుందో అంతగానే ఆత్మీయత కనిపిస్తుంది. పవిత్రత బ్రాహ్మణజీవితం యొక్క శృంగారం. పవిత్రత బ్రాహ్మణజీవితం యొక్క మర్యాద. కనుక బాప్‌దాదా ప్రతి పిల్లవాని యొక్క పవిత్రత ఆధారంగా ఆత్మీయతను చూస్తున్నారు. ఆత్మిక ఆత్మ ఈ లోకంలో ఉంటూ కూడా అలౌకిక ఫరిస్తాగా కనిపిస్తుంది. మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి

Created by Universal Document Converter

చేస్తారో వారికి అంతగా ఖాతా జమ అవుతుంది. బాప్‌దాదా అనుకుంటున్నారు - పిల్లలందరి ఖాతా మొత్తం కల్పానికి ఎంతగా జమ అవ్వాలి అంటే రాజ్యం కూడా చేయాలి మరియు అర్ధకల్పం పూజ్యులుగా కూడా అవ్వాలి. పూజ్యులుగా అయ్యే ఖాతా మరియు రాజ్యాధికారిగా అయ్యే ఖాతా రెండూ జమ అవ్వాలి. ఏ ఒక్కరి ఖాతా తక్కువ అవ్వకూడదు. అందరూ నిండుగా అవ్వాలి. సంపన్నంగా, సంపూర్ణంగా అవ్వాలి. మంచిది, ఈనాటి విజ్ఞాన సాధనాల ద్వారా దూర,దూరాలలోని పిల్లలందరూ కూడా మురళి వింటున్నారు, చూస్తున్నారు. (ఈరోజు బాప్‌దాదా యొక్క మురళి భారతదేశంలో టి.వి ద్వారా, విదేశాల వారు ఇంటర్‌నెట్ ద్వారా అందరూ వింటున్నారు లేదా చూస్తున్నారు) ఆ పిల్లలందరినీ కూడా బాప్‌దాదా చూస్తున్నారు. మంచిది, పిల్లలందరికీ బాప్‌దాదా మిలనమేళా యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. కొందరు ఉత్తరాల ద్వారా, కొందరు గ్రీటింగ్ కార్డుల ద్వారా, కొందరు సన్ముఖంగా మిలనమేళా జరుపుకుంటున్నారు. తమ స్థానాలలో ఉంటూ కూడా మిలనమేళా జరుపుకుంటున్నారు. నలువైపుల ఉన్న ఒకొక్క పిల్లవాడు అంటే బాప్‌దాదాకి అతి ప్రియమైనవారు. ఒకొక్కరినీ చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు. పిల్లలు అంటున్నారు - బాబాపై లెక్కలేనంత ప్రేమ ఉంది అని. వర్ణన చేయలేనంత ప్రేమ ఉంది అని అదేవిధంగా బాబా కూడా అంటున్నారు - గారాభమైన, ప్రియమైన,విశేషాత్మలైన పిల్లల యొక్క ప్రేమ కూడా వర్ణించలేనిది. ఇటువంటి పిల్లలు కూడా మొత్తం కల్పంలో ఇంకెవరికి లభించరు.

**ఈవిధంగా సర్వ తీవ్రపురుషార్ధి ఆత్మలకు, సదా బాబాపై ఉన్న ప్రేమకు ఫలితాన్ని ఇచ్చే ధైర్యవంతులైన పిల్లలకు, సదా తమ విశేషతల ద్వారా ఇతరులను కూడా విశేషాత్మలుగా తయారుచేసే పుణ్యాత్మలకు, సదా సమస్యకు బదులు సమాధాన స్వరూపంగా అయ్యి విశేషంగా ముందుకి ఎగిరే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఏకవ్రతగా అయ్యి పవిత్రత యొక్క ధారణ ద్వారా ఆత్మీయతలో ఉంటూ మనసాసేవ చేయండి .... 15-12-01

ఈరోజు ఆత్మికతండ్రి నలువైపుల ఉన్నటువంటి ఆత్మిక పిల్లల యొక్క ఆత్మీయతను చూస్తున్నారు. ప్రతి ఒక పిల్లవానిలో ఆత్మీయత యొక్క మెరుపు ఎంత వరకు ఉంది! అని. ఆత్మికశక్తి కలిగిన ఆత్మ సదా నయనాల ద్వారా ఇతరులకు కూడా ఆత్మికశక్తినిస్తుంది. ఆత్మిక చిరునవ్వు ఇతరులకు కూడా సంతోషం యొక్క అనుభూతిని చేయిస్తుంది. వారి యొక్క నడవడిక, ముఖం ఫరిస్తాల సమానంగా డబల్‌లైట్‌గా కనిపిస్తుంది. ఈవిధమైన ఆత్మీయతకు ఆధారం - పవిత్రత. ఎంతెంతగా మనసా, వాచా, కర్మణాలో పవిత్రత ఉంటుందో అంతగానే ఆత్మీయత కనిపిస్తుంది. పవిత్రత బ్రాహ్మణజీవితం యొక్క శృంగారం. పవిత్రత బ్రాహ్మణజీవితం యొక్క మర్యాద. కనుక బాప్‌దాదా ప్రతి పిల్లవాని యొక్క పవిత్రత ఆధారంగా ఆత్మీయతను చూస్తున్నారు. ఆత్మిక ఆత్మ ఈ లోకంలో ఉంటూ కూడా అలౌకిక ఫరిస్తాగా కనిపిస్తుంది. మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి

Created by Universal Document Converter

– మా యొక్క సంకల్పంలో, మాటలో పవిత్రత ఉందా? అని. ఆత్మిక సంకల్పం మీలో కూడా శక్తి నింపుతుంది మరియు ఇతరులకు కూడా శక్తినిస్తుంది. దీనినే ఇంకొక మాటలో ఆత్మిక సంకల్పం మనసాసేవకు నిమిత్తమవుతుంది అని అంటారు. ఆత్మికమైన మాట స్వయానికి మరియు ఇతరులకు కూడా సుఖం యొక్క అనుభూతిని చేయిస్తుంది. శాంతి యొక్క అనుభవం చేయిస్తుంది. ఆత్మికమైన ఒక మాట ఇతరాత్మలను జీవితంలో ముందుకు తీసుకువెళ్ళడానికి నిమిత్తమవుతుంది. ఆత్మికమాట మాట్లాడేవారు వరదాని ఆత్మగా అవుతారు. ఆత్మికకర్మ స్వయానికి కూడా సహజంగా కర్మయోగిస్థితి యొక్క అనుభవం చేయిస్తుంది మరియు ఇతరులను కూడా సహజయోగిగా చేసే ఉదాహరణ అవుతుంది. వారి సంపర్కంలోకి ఎవరు వచ్చినా వారు సహజయోగి, కర్మయోగి యొక్క జీవితాన్ని అనుభవం చేసుకుంటారు కానీ బాబా చెప్పారు కదా – ఆత్మీయతకు ఆధారం – పవిత్రత. కలలో కూడా పవిత్రత భంగం అవ్వకూడదు అప్పుడే ఆత్మీయత కనిపిస్తుంది. పవిత్రత అంటే కేవలం బ్రహ్మచర్యవ్రతమే కాదు కానీ ప్రతి మాటలో బ్రహ్మచారిగా ఉండాలి, ప్రతి సంకల్పంలో బ్రహ్మచారిగా ఉండాలి. ఏవిధంగా అయితే లౌకికంలో కొంతమంది పిల్లల యొక్క ముఖం వారి తండ్రి వలె ఉంటే వీరిలో వారి తండ్రి కనిపిస్తున్నారు అని అంటారు కదా! అదేవిదంగా బ్రహ్మాచారి బ్రాహ్మణాత్మ యొక్క ముఖంలో ఆత్మీయత ఆధారంగా బ్రహ్మాబాబా సమానంగా అనుభవం అవ్వాలి. సంపర్కంలోకి వచ్చిన ఆత్మలు వీరు బాబా సమానమైనవారు అని అనుభవం చేసుకోవాలి. 100 శాతం లేకపోయినా కానీ ఎంత శాతం కనిపించాలి? ఎంత వరకు చేరుకున్నారు? 75 శాతం వరకు చేరుకున్నారా, 80 శాతం వరకు చేరుకున్నారా, 90 శాతం వరకు చేరుకున్నారా? ఇక్కడ ముందు వరసలో కూర్చున్నవారు చెప్పండి! కూర్చోవటంలో అయితే ముందు నెంబర్ లభించింది కనుక బ్రహ్మాచారి అవ్వటంలో కూడా ముందు నెంబర్‌లో ఉంటారు కదా!

బాప్‌దాదా ప్రతి పిల్లవాని యొక్క పవిత్రత ఆధారంగా ఆత్మీయతను చూడాలనుకుంటున్నారు. బాప్‌దాదా దగ్గర అందరి చార్ట్ ఉంది. ఏమేమి చేస్తున్నారు. ఎలా చేస్తున్నారు ఈ చార్ట్ అంతా బాప్‌దాదా దగ్గర ఉంది కానీ బాబా చెప్పటంలేదు. పవిత్రతలో కూడా కొంతమంది పిల్లల యొక్క శాతం ఇప్పటి వరకు చాలా తక్కువగా ఉంది. సమయం అనుసరించి ఇప్పుడు విశ్వ ఆత్మలు మీ ఆత్మీయత యొక్క ఉదాహరణ చూడాలనుకుంటున్నారు. దీనికి సహజసాధనం – కేవలం ఒక మాట ధ్యాసలో ఉంచుకోండి. మాటిమాటికి ఒక మాట అండర్‌లైన్ చేసుకోండి – ఏకవ్రతభవ. ఎక్కడ ఒకరే ఉంటారో అక్కడ ఏకాగ్రత స్వతహాగానే వస్తుంది. అచంచలంగా, స్థిరంగా స్వతహాగా అవ్వగలరు. ఏకవ్రత అవ్వటం ద్వారా ఒకే మతంపై నడవటం చాలా సహజం అవుతుంది. ఏకవ్రత అవ్వటం ద్వారా, ఒకే మతంపై నడవటం ద్వారా, సహజంగా ఏకమతిగా అంటే సద్గతి సహజంగా లభిస్తుంది. ఏకీరసస్థితి కూడా సహజంగా తయారవుతుంది. కనుక ఏకవ్రతగా అయ్యానా? అని పరిశీలించుకోండి. మొత్తం రోజంతటిలో మనస్సు, బుద్ధి ఏకాగ్రంగా ఉంటున్నాయా? అని పరిశీలన చేసుకోండి. లెక్క ప్రారంభం అయ్యేటప్పుడు కూడా ఒకటితోనే లెక్క ప్రారంభం అవుతుంది. ఒక బిందువు మరియు ఒక మాట, ఒకటి అంకె ప్రక్కన ఒక బిందువు అంటే సున్న పెడుతూ వెళ్తే ఎంతగా పెరిగిపోతూ ఉంటుంది! ఏ విషయం స్మృతి లేకపోయినా ఒక మాట అయితే స్మృతి ఉంటుంది కదా! ఏకవ్రత ఆత్మలైన మిమ్మల్ని సమయం మరియు ఆత్మలు పిలుస్తున్నారు. దేవాత్మలైన మీకు సమయము మరియు ఆత్మల యొక్క పిలుపు

Created by Universal Document Converter

వినబడటంలేదా? ప్రకృతి కూడా ప్రకృతిపతులైన మిమ్మల్ని చూసి ఇప్పుడు పరివర్తన చేయండి అని పిలుస్తుంది. ప్రకృతి మధ్యమధ్యలో చిన్న, చిన్న ఆకస్మిక విపత్తులు చూపిస్తుంది. దీనాత్మలకు మాటిమాటికి దు:ఖం లేదా భయం యొక్క ఆకస్మిక విపత్తులు కలగనివ్వకండి. ముక్తినిచ్చే మాస్టర్ ముక్తి దాతలైన మీరు ఈ ఆత్మలకు ఎప్పుడు ముక్తినిస్తారు? మనస్సులో దయ రావటంలేదా? వార్తలు విని, విన్నాము అయిపోయింది....ఇలా నిశ్శబ్దం అయిపోతున్నారా! అందువలనే బాప్‌దాదా ఇప్పుడు ప్రతి పిల్లవాని యొక్క దయాస్వరూపం చూడాలనుకుంటున్నారు. ఇప్పుడు మీ హద్దు యొక్క విషయాలను వదిలేయండి, దయాహృదయులుగా అవ్వండి. మనసాసేవలో నిమగ్నమవ్వండి. శక్తి ఇవ్వండి, శాంతి ఇవ్వండి, తోడు ఇవ్వండి. దయా హృదయులుగా అయ్యి ఇతరులకు సహాయం చేయటంలో బిజీ అయిపోతే ఇక ఈ హద్దు యొక్క ఆకర్షణల నుండి, హద్దు యొక్క విషయాల నుండి సహజంగానే దూరం అవుతారు. శ్రమ నుండి రక్షించబడతారు. వాచా సేవలో చాలా సమయం ఉపయోగించారు, సమయాన్ని సఫలం చేసుకున్నారు, సందేశం ఇచ్చారు, ఆత్మలను సంబంధ, సంపర్కంలోకి తీసుకువచ్చారు, ఇలా డ్రామానుసారం ఇప్పటి వరకు చేసిన సేవ చాలా మంచిగా చేసారు. కానీ ఇప్పుడు వాచా సేవతో పాటూ మనసాసేవ యొక్క అవసరం చాలా ఉంది మరియు ఈ మనసాసేవ అందరూ చేయవచ్చు అంటే క్రొత్తవారు, పాతవారు, మహారథులు, గుఱ్ఱపుసవారీలు, కాల్బలం వారు అందరూ చేయగలరు. ఈ సేవ పెద్దవారు చేస్తారు, మేము చిన్నవారము, మేము అనారోగ్యంతో ఉన్నాము, మాకు సాధనాలు లేవు ఇలా ఏవిధమైన ఆధారం అవసరం లేదు. ఈ సేవ చిన్న,చిన్న పిల్లలు కూడా చేయగలరు. పిల్లలు చేస్తున్నారు కదా? (చేస్తున్నాము అని చెప్పారు) అందువలనే ఇప్పుడు వాచాసేవ మరియు మనసాసేవ రెండింటి సమానత ఉంచుకోండి. మనసాసేవ చేయటం ద్వారా మీకు చాలా లాభం ఉంటుంది. ఎందుకు ఉంటుంది? ఏ ఆత్మకైతే మీరు మనసాసేవ అంటే సంకల్పం ద్వారా శక్తిని ఇస్తారో ఆ ఆత్మ మీకు ఆశీర్వాదాలను ఇస్తుంది మరియు మీ యొక్క ఖాతాలో స్వపురుషార్ధం యొక్క ఖాతా అయితే ఉంది కానీ దానితో పాటు ఆశీర్వాదాల యొక్క ఖాతా కూడా జమ అవుతుంది. మీ యొక్క జమాఖాతా రెండు రకాలుగా పెరిగిపోతూ ఉంటుంది. అందువలన క్రొత్తవారైనా, పాతవారైనా చేయవచ్చు ఎందుకంటే ఈసారి క్రొత్తపిల్లలు చాలా మంది వచ్చారు కదా! మొదటిసారిగా బాబా దగ్గరికి వచ్చినవారు చేతులు ఎత్తండి! మొదటిసారి బాబా దగ్గరికి వచ్చిన పిల్లలను బాప్‌దాదా అడుగు తున్నారు - మీరు మనసాసేవ చేస్తున్నారా? (బాప్‌దాదా పాండవులను మరియు మాతలను వేర్వేరుగా మనసాసేవ చేస్తున్నారా? అని అడిగారు) చాలా మంచిగా చేతులు ఎత్తారు. ఇప్పుడు బాప్‌దాదా అందరికీ అంటే టి.విలో బాప్‌దాదాని చూస్తూ మురళి వినేవారికి మరియు ఎదురుగా కూర్చుని వినేవారికి అందరికీ బాధ్యత ఇస్తున్నారు - ప్రతి రోజు మొత్తం రోజంతటిలో ఎన్ని గంటలు యదార్ధంగా మనసాసేవ చేసాము అని పరిశీలించుకోవాలి. చేసేసాము అని చెప్పటం కాదు. యదార్ధరూపంలో ఎన్ని గంటలు మనసాసేవ చేసారు? ప్రతి ఒక్కరు ఈ చార్ట్ పెట్టుకోవాలి. మరలా బాప్‌దాదా అకస్మాత్తుగా చార్ట్ అడిగిస్తారు. తారీఖు చెప్పరు. అకస్మాత్తుగా అడిగిస్తారు. బాధ్యతాకిరీటం ధరించారా లేదా చలిస్తూ ఉందా అనేది చూస్తారు. బాధ్యతాకిరీటం పెట్టుకున్నారు కదా! టీచర్స్ అయితే బాధ్యతాకిరీటం పెట్టుకునే ఉన్నారు కదా! ఇప్పుడు దానిలో ఈ మనసాసేవ యొక్క బాధ్యతను కూడా కలపండి. డబల్ విదేశీయులు చేతులు ఎత్తండి! ఈ బాధ్యతాకిరీటం

Created by Universal Document Converter

మంచిగా అనిపిస్తుందా? చేతులు ఎత్తండి! టీచర్స్ చేతులు ఎత్తండి! మిమ్మల్ని చూసి అందరికీ ప్రేరణ వస్తుంది. కనుక చార్ట్ పెట్టుకుంటారా? బాప్‌దాదా అకస్మాత్తుగా ఒక రోజు చార్ట్ అడుగుతారు. మీ యొక్క చార్ట్ వ్రాసి పంపించండి. ఎందుకంటే ఇది వర్తమాన సమయంలో చాలా అవసరం. మీ పరివారం యొక్క దు:ఖం, అలజడి మీరు చూస్తున్నారా? దు:ఖీ ఆత్మలకు బిందువు ఇవ్వండి. మీ యొక్క  పాట ఉంది కదా - మేము ఒక బిందువు దాహంతో ఉన్నాము...... అని. ఈ సమయంలో ఆత్మలందరు ఒక బిందువు యొక్క సుఖ, శాంతులకు దాహంతో ఉన్నారు, సుఖ,శాంతుల యొక్క ఒక బిందువు లభించటం ద్వారా సంతోషం అయిపోతారు. బాప్‌దాదా మాటిమాటికి చెప్తున్నారు - సమయం మీ కోసం ఎదురు చూస్తూ ఉంది. బ్రహ్మాబాబా ఇంటి యొక్క తలుపు తెరవడానికి ఎదురు చూస్తూ ఉన్నారు. ప్రకృతి తీవ్రమైన వేగంతో శుభ్రం చేయడానికి ఎదురుచూస్తుంది.కనుక ఓ ఫరిస్తాలూ ! మీ యొక్క డబల్‌లైట్ ద్వారా వారి యొక్క నిరీక్షణను సమాప్తి చేయండి. ఎవరెడి అనే మాట అందరూ మాట్లాడుతున్నారు కానీ సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వటంలో ఎవరెడిగా ఉన్నారా? కేవలం శరీరం వదలడానికి ఎవరెడి అవ్వటం కాదు కానీ బాబా సమానంగా అయ్యి వెళ్ళటంలో ఎవరెడిగా అవ్వాలి.

మధువనం వారు ముందుకు వెళ్తున్నారు, సేవ కూడా చేస్తున్నారు, మంచిది. మధువనం వారు ఎవరెడిగా అయ్యారా? నవ్వుతున్నారు. మొదటి వరసలో కూర్చున్న మహారథీలు ఎవరెడిగా అయ్యారా? బాబా సమానంగా అవ్వటంలో ఎవరెడిగా అయ్యారా? ఇలా బాబా సమానంగా అయితే ఎడ్వాన్స్‌పార్టీలోకి వెళ్తారు, ఎడ్వాన్స్‌పార్టీ అనేది పెరుగుతూ ఉంటుంది. ఇప్పుడు దీనిలో బిజీగా అయిపోతారు కదా! వాణీ మరియు మనస్సు యొక్క సేవలో సమానంగా ఉంటే చాలా ఆశీర్వాదాలు లభిస్తాయి. డబల్‌ఖాతా జమ అవుతుంది. పురుషార్థం యొక్క ఖాతా మరియు ఆశీర్వాదాల ఖాతా కూడా జమ అవుతుంది. కనుక సంకల్పం ద్వారా, మాట ద్వారా, కర్మ ద్వారా, సంబంధ, సంపర్కాల ద్వారా ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు తీసుకోండి. ఒక విషయం చేయండి అంటే ఆశీర్వాదాలు ఇవ్వాలి అంతే. ఎవరైనా శాపం ఇచ్చినా కూడా మీరు ఆశీర్వాదాలు ఇవ్వండి. ఎవరైనా కోపంలోకి వచ్చినా మీరు కోపగించుకోకూడదు. మీరు రాజీగా ఉండండి. ఇలా ఉండగలుగు తున్నారా? 100 మంది కోపగించుకున్నా మీరు రాజీగా ఉండగలుగుతున్నారా? ఉండగలరా? రెండవ వరసలో ఉన్నవారు ఉండగలరా? ఇప్పుడు ఇంకా కోపంలోకి తీసుకువస్తారు. పరీక్ష అయితే వస్తుంది కదా! మాయ కూడా వింటుంది కదా! ఈ వ్రతం తీసుకోండి, ధృఢసంకల్పం తీసుకోండి - ఆశీర్వాదాలు ఇవ్వాలి మరియు ఆశీర్వాదాలు తీసుకోవాలి. అంటే మాయ భలే కోపగించుకొనేవిధంగా చేసినా మీరు రాజీ చేసేవారు కదా? కేవలం ఒక పని చేయండి అంతే. మనం కోపగించుకోకూడదు మరియు ఇతరులను కోపంలోకి తీసుకురాకూడదు. కావాలంటే వారు కోపంలోకి వస్తారు కానీ మీరు కోపంలోకి రాకూడదు. ఈ బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలి. వీరు ఇది చేస్తున్నారు,అది చేస్తున్నారు అని ఇతరులను చూడకండి. మనం సాక్షి అయ్యి ఆట చూసేవారిగా ఉండాలి, కేవలం రాజీగా ఉండేవిధంగా ఆట ఉండదు. మధ్యమధ్యలో కోపగించుకొనేవారి యొక్క ఆట కూడా చూడాల్సి వస్తుంది అయినా కానీ ప్రతి ఒక్కరు ఎవరికి వారు రాజీగా ఉండాలి. మాతలు ఉండగలుగు తున్నారా? పాండవులు ఉండగలుగుతున్నారా? బాప్‌దాదా మేప్ (పఠం) చూస్తారు. బాప్‌దాదా దగ్గర చాలా పెద్ద టీ.వి ఉంది. చాలా పెద్దది ఉంది.

Created by Universal Document Converter

ఏ సమయంలో ఎవరు ఏ కార్యం చేస్తున్నారు అని బాబా ప్రతి ఒక్కరిని చూస్తున్నారు కానీ బాబా మీకు చెప్పటంలేదు. చాలా రంగులు చూస్తున్నారు. దాచిదాచి ఏమి చేస్తున్నారో కూడా చూస్తున్నారు. పిల్లలలో నేర్పరితనం (చతురత) కూడా చాలా ఉంది. ఒకవేళ ఆ నేర్పరితనం గురించి బాబా వినిపిస్తే మీరు కొద్దిగా ఆలోచనలో పడతారు అందువలన బాప్‌దాదా చెప్పటంలేదు. మిమ్మల్ని ఆలోచనలో పడేయటం ఎందుకు అని బాప్‌దాదా చెప్పటంలేదు. కానీ చాలా తెలివితో చేస్తున్నారు. అందరికంటే తెలివైనవారిని చూడాలంటే బ్రాహ్మణాత్మలలోనే చూడాలి. కానీ ఇప్పుడు దేనిలో తెలివైనవారు అవుతారు? మనసాసేవలో తెలివైనవారు అవ్వండి. మొదటి నెంబర్ తీసుకోండి, వెనుక ఉండకూడదు. దీనిలో ఏ కారణాలు లేవు. సమయం లభించడంలేదు, అవకాశం లభించడంలేదు, ఆరోగ్యం మంచిగా లేదు, నన్ను అడగలేదు ఇవేమి దీనిలో ఉండవు.అందరు చేయగలరు. పిల్లలు పరుగుపెట్టే ఆట ఆడారు కదా! అలాగే ఇప్పుడు దీనిలో పరుగు పెట్టాలి. మనసాసేవలో పరుగు పెట్టాలి.

**నలువైపుల ఉన్నటువంటి సర్వశ్రేష్ఠ ఆత్మీయత యొక్క అనుభవం చేయించే ఆత్మలకు, సంకల్పం మరియు స్వప్నంలో కూడా పవిత్రత యొక్క పాఠం చదువుకునే బ్రహ్మాచారి ఆత్మలకు, సర్వ ధృఢసంకల్పధారి, మనసా సేవాధారులకు, తీవ్రపురుషార్థి ఆత్మలకు, ఆశీర్వాదాలు ఇచ్చే మరియు ఆశీర్వాదాలు తీసుకునే పుణ్యాత్మలకు బాప్‌దాదా యొక్క , మనోభిరాముడి యొక్క మనస్ఫూర్వకమైన, ప్రాణపదమైన మరియు ప్రేమతో నిండిన ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఈ క్రొత్త సంవత్సరంలో సఫలతభవ అనే వరదానం ద్వారా బాబా మరియు స్వయం యొక్క ప్రత్యక్షతను సమీపంగా తీసుకురండి ....31-12-01

ఈరోజు నవయుగ రచయిత, తన యొక్క మాస్టర్ రచయితలైన పిల్లలతో నవ సంవత్సరాన్ని జరుపుకునేటందుకు వచ్చారు. క్రొత్త సంవత్సరాన్ని అయితే ప్రపంచంలో అందరు జరుపుకుంటారు కానీ మీరందరూ నవయుగాన్ని తయారుచేస్తున్నారు. క్రొత్తయుగం రాబోతుంది అనే సంతోషం ప్రతి ఒక్కరిలో ఉంది. నవయుగం ఇప్పుడు రానే వచ్చింది అని తెలుసు. ప్రపంచంలోని వారు ఒక రోజు క్రొత్త సంవత్సరాన్ని జరుపుకుంటారు కానీ మీ అందరికీ అయితే సంగమయుగం అంతా జరపుకోవచ్చు. క్రొత్త సంవత్సరం రోజున సంతోషంగా ఉంటారు, ఒకరికొకరు బహుమతులు పంచుకుంటారు అలాగే మీ బహుమతి ఏమిటి? ఆ బహుమతి అయితే కొంచెం సమయమే ఉంటుంది. నవయుగ రచయిత అయిన బాబా, పిల్లలైన మీ అందరి కోసం ఏ బహుమతిని తీసుకువస్తున్నారు? స్వర్ణిమ బహుమతి అంటే స్వర్ణిమ ప్రపంచంలో అన్నీ స్వతహాగానే స్వర్ణిమంగా ఉంటాయి, క్రొత్తగా ఉంటాయి. ఇప్పుడు కొంచెం సమయం తర్వాత క్రొత్త సంవత్సరం ప్రారంభం అవుతుంది కానీ అన్నీ క్రొత్తవిగా అవ్వవు. కానీ మీ యొక్క నవయుగంలో ప్రకృతి కూడా క్రొత్తదిగా అయిపోతుంది. ఆత్మ కూడా క్రొత్త దుస్తులు (శరీరం) ధరిస్తుంది. ప్రతి వస్తువు క్రొత్తగా అంటే సతోప్రధానంగా,

Created by Universal Document Converter

ఏ సమయంలో ఎవరు ఏ కార్యం చేస్తున్నారు అని బాబా ప్రతి ఒక్కరిని చూస్తున్నారు కానీ బాబా మీకు చెప్పటంలేదు. చాలా రంగులు చూస్తున్నారు. దాచిదాచి ఏమి చేస్తున్నారో కూడా చూస్తున్నారు. పిల్లలలో నేర్పరితనం (చతురత) కూడా చాలా ఉంది. ఒకవేళ ఆ నేర్పరితనం గురించి బాబా వినిపిస్తే మీరు కొద్దిగా ఆలోచనలో పడతారు అందువలన బాప్‌దాదా చెప్పటంలేదు. మిమ్మల్ని ఆలోచనలో పడేయటం ఎందుకు అని బాప్‌దాదా చెప్పటంలేదు. కానీ చాలా తెలివితో చేస్తున్నారు. అందరికంటే తెలివైనవారిని చూడాలంటే బ్రాహ్మణాత్మలలోనే చూడాలి. కానీ ఇప్పుడు దేనిలో తెలివైనవారు అవుతారు? మనసాసేవలో తెలివైనవారు అవ్వండి. మొదటి నెంబర్ తీసుకోండి, వెనుక ఉండకూడదు. దీనిలో ఏ కారణాలు లేవు. సమయం లభించడంలేదు, అవకాశం లభించడంలేదు, ఆరోగ్యం మంచిగా లేదు, నన్ను అడగలేదు ఇవేమి దీనిలో ఉండవు. అందరు చేయగలరు. పిల్లలు పరుగుపెట్టే ఆట ఆడారు కదా! అలాగే ఇప్పుడు దీనిలో పరుగు పెట్టాలి. మనసాసేవలో పరుగు పెట్టాలి.

**నలువైపుల ఉన్నటువంటి సర్వశ్రేష్ఠ ఆత్మీయత యొక్క అనుభవం చేయించే ఆత్మలకు, సంకల్పం మరియు స్వప్నంలో కూడా పవిత్రత యొక్క పాఠం చదువుకునే బ్రహ్మాచారి ఆత్మలకు, సర్వ ధృఢసంకల్పధారి, మనసా సేవాధారులకు, తీవ్రపురుషార్థి ఆత్మలకు, ఆశీర్వాదాలు ఇచ్చే మరియు ఆశీర్వాదాలు తీసుకునే పుణ్యాత్మలకు బాప్‌దాదా యొక్క , మనోభిరాముడి యొక్క మనస్పూర్వకమైన, ప్రాణపదమైన మరియు ప్రేమతో నిండిన ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఈ క్రొత్త సంవత్సరంలో సఫలతభవ అనే వరదానం ద్వారా బాబా మరియు స్వయం యొక్క ప్రత్యక్షతను సమీపంగా తీసుకురండి ....31-12-01

ఈరోజు నవయుగ రచయిత, తన యొక్క మాస్టర్ రచయితలైన పిల్లలతో నవ సంవత్సరాన్ని జరుపుకునేటందుకు వచ్చారు. క్రొత్త సంవత్సరాన్ని అయితే ప్రపంచంలో అందరు జరుపుకుంటారు కానీ మీరందరూ నవయుగాన్ని తయారుచేస్తున్నారు. క్రొత్తయుగం రాబోతుంది అనే సంతోషం ప్రతి ఒక్కరిలో ఉంది. నవయుగం ఇప్పుడు రానే వచ్చింది అని తెలుసు. ప్రపంచంలోని వారు ఒక రోజు క్రొత్త సంవత్సరాన్ని జరుపుకుంటారు కానీ మీ అందరికీ అయితే సంగమయుగం అంతా జరపుకోవచ్చు. క్రొత్త సంవత్సరం రోజున సంతోషంగా ఉంటారు, ఒకరికొకరు బహుమతులు పంచుకుంటారు అలాగే మీ బహుమతి ఏమిటి? ఆ బహుమతి అయితే కొంచెం సమయమే ఉంటుంది. నవయుగ రచయిత అయిన బాబా, పిల్లలైన మీ అందరి కోసం ఏ బహుమతిని తీసుకువస్తున్నారు? స్వర్ణిమ బహుమతి అంటే స్వర్ణిమ ప్రపంచంలో అన్నీ స్వతహాగానే స్వర్ణిమంగా ఉంటాయి, క్రొత్తగా ఉంటాయి. ఇప్పుడు కొంచెం సమయం తర్వాత క్రొత్త సంవత్సరం ప్రారంభం అవుతుంది కానీ అన్నీ క్రొత్తవిగా అవ్వవు. కానీ మీ యొక్క నవయుగంలో ప్రకృతి కూడా క్రొత్తదిగా అయిపోతుంది. ఆత్మ కూడా క్రొత్త దుస్తులు (శరీరం) ధరిస్తుంది. ప్రతి వస్తువు క్రొత్తగా అంటే సతోప్రధానంగా,

Created by Universal Document Converter

బంగారుతుల్యంగా ఉంటుంది. అయితే ఈ క్రొత్త సంవత్సరాన్ని జరుపుకుంటూ మీ అందరి మనస్సులో, బుద్ధిలో నవయుగమే గుర్తు వస్తుంది కదా! లేక ఈరోజు క్రొత్త సంవత్సరం అనే జ్ఞాపకం ఉందా?

బాప్‌దాదా ముందుగా నవయుగం యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. దానితో పాటుగా నవ సంవత్సరం యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎందుకంటే మీరందరూ నవసంవత్సరాన్ని జరుపుకునేటందుకు వచ్చారు కదా! జరుపుకోండి, బాగా జరుపుకోండి. బాప్‌దాదా ద్వారా లభించిన అవినాశి బహుమతి యొక్క అవినాశి శుభాకాంక్షలు ఇచ్చుకోండి. సదా పరస్పరం శుభభావన యొక్క శుభాకాంక్షలు ఇచ్చుకోండి. ఇవే సత్యమైన శుభాకాంక్షలు. శుభాకాంక్షలు ఇచ్చేటప్పుడు స్వయం కూడా సంతోషంగా ఉంటారు మరియు ఇతరులు కూడా సంతోషపడతారు. సంతోషపడతారు కదా! అయితే సత్యమైన మనస్సు యొక్క శుభాకాంక్షలు అంటే ఒకరి పట్ల ఒకరు మనస్సుతో శుభభావన, శుభకామన యొక్క శుభాకాంక్షలు ఇచ్చుకోవాలి. శుభభావన యొక్క శుభాకాంక్షలు ఎంత శ్రేష్టమైనవి అంటే ఎవరి భావన లేదా భావం అయినా మంచిగా లేకపోయినా కానీ మీ శుభభావన వారి భావాన్ని కూడా మార్చేయగలదు. వారి స్వభావాన్ని కూడా మార్చగలదు. వాస్తవానికి స్వభావం అంటే స్వ అనగా సు (మంచి) అంటే శుభభావం, ప్రతి సమయం, ప్రతి ఆత్మకి ఇవే అవినాశి శుభాకాంక్షలు ఇస్తూ వెళ్ళండి. ఎవరు మీకు ఏమి ఇచ్చినా కానీ మీరు అందరికీ శుభభావన ఇవ్వండి. అవినాశి ఆత్మ యొక్క అవినాశి ఆత్మికస్థితిలో స్థితులైతే ఆత్మ పరివర్తన అయిపోతుంది. అయితే ఈ క్రొత్త సంవత్సరంలో ఏమి విశేషత చేస్తారు? స్వయంలోనైనా, ఇతరుల పట్లనైనా, సేవ పట్లనైనా కానీ క్రొత్తసంవత్సరం అని పేరు కదా అయితే ఏదోక నవీనత చేస్తారు కదా! ప్రతి ఒక్కరు నవీనత యొక్క ప్లాన్ తయారుచేసుకున్నారా? లేక కేవలం ఇప్పుడు క్రొత్త సంవత్సరం జరుపుకుంటారు అంతేనా? మిలనం జరుపుకున్నారు. క్రొత్త సంవత్సరాన్ని జరుపుకున్నారు అలాగే నవీనత యొక్క ప్రోగ్రామ్‌తయారుచేసుకున్నారా?

సమయ ప్రమాణంగా పిల్లలందరికీ ఈ సంవత్సరం కొరకు బాప్‌దాదా విశేషంగా సైగ చేస్తున్నారు. ఎదురుగా కూర్చున్న పిల్లలైనా, దేశ, విదేశాలలో విజ్ఞాన సాధనాల ద్వారా వింటున్నారు, చూస్తున్నారు. అందరినీ కూడా బాప్‌దాదా చూస్తున్నారు. చాలా విశ్రాంతిగా, మజాగా చూస్తున్నారు. ఇలా విశ్వంలో ఉన్న బాప్‌దాదా యొక్క అతిప్రియమైన, మధురమైన పిల్లలందరికీ బాప్‌దాదా ఇదే సైగను ఇస్తున్నారు – మీ యొక్క ఈ బ్రాహ్మణజీవితంలో అమృతవేళ నుండి రాత్రి వరకు పొదుపు యొక్క ఖాతాను పెంచుకోండి, జమాఖాతాను పెంచుకోండి. ప్రతి ఒక్కరు తమ కార్యాలను అనుసరించి ప్లాన్ తయారుచేసుకోండి. బ్రాహ్మణజీవితంలో ఏవైతే ఖజానాలు లభించాయో ఆ అన్ని ఖజానాల యొక్క పొదుపు యొక్క లేదా జమా ఖాతాను పెంచుకోండి ఎందుకంటే బాప్‌దాదా ఈ సంవత్సరాంతం వరకు ప్రతి పిల్లవాని యొక్క ఫలితం చూసారు. ఆ ఫలితంలో ఏమి చూసారు? తెలిసిపోయి ఉంటుంది. టీచర్స్‌కి కూడా తెలుసు, డబల్ విదేశీయులకు కూడా తెలుసు, మహారథీలకు కూడా తెలుసు. జమాఖాతా ఎంత ఉండాలో అంత......ఏమి అనాలి? మిగిలినది మీరే చెప్పండి. ఎందుకంటే బాప్‌దాదాకి తెలుసు సర్వఖజానాలను జమ చేసుకునే సమయం కేవలం ఈ సంగమయుగంలోనే. ఈ చిన్న యుగంలో ఎంత జమ చేసుకుంటారో దానిననుసరించి కల్పం అంతా ప్రాలబ్ధాన్ని ప్రాప్తింపచేసుకుంటూ ఉంటారు. మీ సూక్తి (స్లోగన్) ఉంది కదా! ఏ

Created by Universal Document Converter

స్లోగన్? ఇప్పుడు లేకున్నా.....తర్వాత ఏమిటి? ఇప్పుడు లేకున్నా మరెప్పుడూ లేదు. ఈ స్లోగన్ అయితే బుద్ధిలో జ్ఞాపకం ఉంది కానీ ఈ బ్రాహ్మణజీవితంలో శ్రేష్టతకి ఆధారమైన అన్నింటికంటే పెద్ద ఖజానా - సంకల్పం, సమయం, శక్తులు, జ్ఞానం. ఇక స్థూలధనం యొక్క ఖజానా అయితే సాధారణ విషయమే. కనుక బాప్‌దాదా చూసారు - ప్రతి ఒక్కరూ ఎంతగా శ్రేష్టసంకల్పం యొక్క ఖజానా ద్వారా స్వయాన్ని లేదా సేవని శ్రేష్టంగా చేయగలుగుతున్నారు అని. ఇప్పుడు ఈ విషయంపై మరింత అండర్‌లైన్ (ధ్యాస) చేసుకోవాలి. బ్రాహ్మణులైన మీ యొక్క ఒక శ్రేష్ట సంకల్పంలో లేదా శుభ సంకల్పంలో ఎంత శక్తి ఉంది అంటే దాని ద్వారా ఆత్మలకు చాలా సహయోగాన్ని ఇవ్వగలరు. సంకల్పశక్తి యొక్క గొప్పతనాన్ని ఇప్పుడు ఎంత కావాలంటే అంత పెంచుకోగలరు. విజ్ఞానసాధనమైన రాకెట్ ద్వారా ఎక్కడికి కావాలంటే అక్కడికి, ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఏ స్థానానికి కావాలంటే ఆ స్థానానికి సెకనులో చేర్చగలుగుతున్నారు. కానీ మీ శుభ సంకల్పం ముందు రాకెట్ యొక్క వేగం కూడా తక్కువే. పరిశుద్ధమైన విధి ద్వారా కార్యంలో ఉపయోగించి చూడండి, మీ విధి యొక్క విధి చాలా శ్రేష్టమైనది కానీ ఇప్పుడు అంతర్ముఖత అనే బట్టీలో కూర్చోండి. ఈ క్రొత్త సంవత్సరంలో స్వయానికి స్వయం సర్వఖజానాల పొదుపు యొక్క స్కీమ్ తయారుచేస్కోండి. జమాఖాతాను పెంచుకోండి. అంతర్ముఖత యొక్క బట్టీ కొరకు మొత్తం రోజంతటిలో స్వయమే మీ కొరకు సమయాన్ని నిర్ణయించుకోండి. మీకు మీరే చేసుకోగలరు. ఇతరులు చేయలేరు. బాప్‌దాదా ప్రత్యక్షత సంవత్సరం కంటే ముందు ఈ సంవత్సరాన్ని సఫలత భవ యొక్క సంవత్సరం అంటున్నారు. సఫలతకి ఆధారం - ప్రతి ఖజానాను సఫలం చేసుకోవటం. సఫలం చేసుకోండి, సఫలతను పొందండి. సఫలత ప్రత్యక్షతను స్వతహాగానే ప్రత్యక్షం చేస్తుంది. వాచా సేవ అయితే చాలా బాగా చేసారు కానీ ఇప్పుడు సఫలత యొక్క వరదానం ద్వారా బాబా యొక్క, స్వయం యొక్క ప్రత్యక్షతను సమీపంగా తీసుకురండి. ప్రతి ఒక్క బ్రాహ్మణుల జీవితంలో సర్వఖజానాల సంపన్నత ఆత్మలకు అనుభవం అవ్వాలి. ఈరోజుల్లో ఆత్మలందరూ అనుభవీ ఆత్మలైన మీ ద్వారా అనుభూతి చేసుకోవాలను కుంటున్నారు. వినటం తక్కువ, అనుభూతి ఎక్కువ కావాలనుకుంటున్నారు.

అనుభూతికి అధారం - ఖజానాల యొక్క జమాఖాతా. ఇప్పుడు మొత్తం రోజంతటిలో మధ్యమధ్యలో మీ యొక్క ఈ చార్ట్‌ని పరిశీలన చేసుకోండి.సర్వఖజానాలను ఎంత వరకు జమ చేసుకున్నాను? అని. జమాఖాతాను, లెక్కాచారాన్ని చూస్కోండి. ఒక్క నిమిషంలో ఎన్ని సంకల్పాలు నడుస్తున్నాయి? సంకల్పం యొక్క వేగం తీవ్రమైనది కదా! ఎన్ని సఫలం అయ్యాయి? ఎన్ని సాధారణంగా ఉన్నాయి? ఇలా పరిశీలించుకునే యంత్రం మీ దగ్గర ఉంది కదా! లేక లేదా? అందరి దగ్గర పరిశీలనా యంత్రం ఉందా? టీచర్స్ దగ్గర ఉందా? మీ సేవాకేంద్రాలలో కంప్యూటర్, ఈ మైల్స్ వంటివి ఉన్నాయి కదా అలాగే ఈ చెకింగ్ మిషన్ (పరిశీలనా యంత్రం) ఉందా? డబల్ విదేశీయుల దగ్గర ఉందా? యంత్రం పని చేస్తుందా లేదా మూసి ఉందా? పాండవుల వద్ద చెకింగ్ మిషన్ ఉందా? అందరి దగ్గర ఉంది. ఎవరి దగ్గరైనా లేకపోతే అప్లికేషన్ పెట్టుకోండి. ఎక్కడైనా ఆఫీస్ తెరుస్తున్నప్పుడు, తెరిచే ముందు కంప్యూటర్, ఈమైల్, టైప్ మిషన్, జిరాక్స్ మిషన్ వంటివి ఉన్నాయా లేదా అని చూసుకుంటారు కదా! ఈరోజుల్లో ఇవన్నీ కావాలి కదా! అలాగే బ్రాహ్మణ జీవితంలో మీ హృదయమనే ఆఫీస్‌లో ఈ అన్ని మిషన్‌లు ఉన్నాయా? లేవా? బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు - బాప్‌దాదా దగ్గరికి ప్రకృతి కూడా వస్తుంది, నేను

Created by Universal Document Converter

ఎవరెడి అని చెప్పడానికి. సమయం కూడా బ్రాహ్మణులని మాటిమాటికి చూస్తుంది – బ్రాహ్మణులు తయారేనా? అని. మాటిమాటికి బ్రాహ్మణుల చుట్టూ తిరుగుతుంది.

చేతులు అయితే బాగా ఎత్తుతున్నారు దానికి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు కానీ ఇప్పుడు ఎవరెడిగా ఉండాలి. ప్రతి సంకల్పం, శ్వాస, సెకను ఏదైతే గడిచిందో అది ఓహో! ఓహో అనేవిధంగా ఉండాలి. ఇప్పుడు కొద్ది సమయం ఓహో! ఓహో అనేవిధంగా ఉంటుంది, కొద్ది సమయం ఓహో! ఓహో అనడానికి బదులు ఎందుకు, ఎందుకు అనేవిధంగా అయిపోతుంది. కొన్ని సమయాలలో బిందువు పెడుతున్నారు, కొన్ని సమయాలలో ప్రశ్నార్థకం మరియు ఆశ్చర్యార్థకం పెడుతున్నారు. మీ అందరి మనస్సు కూడా ఓహో అనాలి, ఎవరి సంబంధ, సంపర్కంలోకి వచ్చినా అంటే బ్రాహ్మణుల ద్వారా లేదా సేవ చేసేవారి ద్వారా ఓహో, ఓహో అనే మాట రావాలి.

ఈ సీజన్ యొక్క చివరి మిలనానికి ఎంత సమయం ఉంది? (మూడు నెలలు) మూడు నెలల తర్వాత బాప్‌దాదా ప్రతి పిల్లవాని యొక్క పొదుపు ఖాతా యొక్క అకౌంట్ పరిశీలిస్తారు. సరేనా? మూడు నెలల తర్వాత పరిశీలించమని తయారయ్యేవారు చేతులు ఎత్తండి! తయారైపోతారా? ఎంత శాతంలో తయారవుతారు? ఉత్సాహం బావుంది. కొందరు ఎత్తడంలేదు. ఆలోచించుకుంటున్నారా? మూడు నెలల తర్వాత అకౌంట్ చెకింగ్ జరుగుతుంది. మీరు మీ అకౌంట్‌ని పరిశీలించుకోండి. తర్వాత బాప్‌దాదా పరిశీలిస్తారు పరిశీలించడానికి బాప్‌దాదాకి సమయం పట్టదు. ఇక్కడ (మధువనం) అయితే అకౌంట్స్ కొరకు ఎంతగానో బుద్ధిఉపయోగించాల్సి ఉంటుంది. ఉపయోగించవలసి ఉంటుంది కదా! అలసిపోతారు. మధువనం వారు అకౌంట్స్ పెట్టుకోవటంలో తెలివైనవారు కదా? అన్నీ ఓహో, ఓహో అయిపోతాయి ఏమీ పర్వాలేదు. టీచర్స్‌ని చూసి బాప్‌దాదా చాలా సంతోషిస్తారు. (అందరూ చప్పట్లు కొట్టారు) చప్పట్లు అయితే చాలా బాగా కొట్టారు. ఒకవిధంగా మీరు కూడా టీచర్సే కదా! లేక టీచర్స్ మాత్రమే టీచర్సా? కోర్సు చెప్తున్నారు లేదా బాబా సందేశం ఇస్తున్నారు అంటే ఏమి అవుతున్నారు? టీచర్ అవుతున్నారు కదా! ఈ సంవత్సరంలో బాప్‌దాదా ఒక నవీనత చూడాలను కుంటున్నారు. చెప్పమంటారా? చేస్తారా? పాండవులు చేస్తారా? పక్కాయేనా? పక్కాగా చేస్తారా? ఏమైపోయినా కానీ చేయాల్సిందే. తయారేనా? పాండవులందరూ తయారేనా? యువకులు కూడా తయారేనా? (యువకుల గ్రూప్ కూర్చున్నారు) బాప్‌దాదా చెప్పింది చేస్తారా? మాతలు చేస్తారా? మంచిది. బాప్‌దాదా పిల్లల యొక్క ధైర్యానికి శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఇప్పుడు ఒక విషయం వినండి, రెండు చేతులతో చప్పట్లు కొట్టకండి. ఒక చేయి ఊపండి. చాలు. చప్పట్లు కొడితే యుద్ధం అయిపోతుంది కదా! బాప్‌దాదా ఈరోజు వంశానికి ఆది పురుషుడు అయిన (గ్రేట్ గ్రేట్ గ్రాండ్‌ఫాదర్) బ్రహ్మాబాబాకి ఒక శుభ ఆశ ఉంది. బ్రహ్మాబాబా అన్నారు – వంశోద్ధారకులైన నా పిల్లలకు విశేషంగా ఒక విషయం చెప్పాలి అది ఏమిటంటే సదా ప్రతి పిల్లవాని ముఖంలో 1. సదా ఆత్మీయత యొక్క చిరునవ్వు కనిపించాలి. విన్నారా? చెవులు బాగా తెరుచుకుని వినండి. మరియు 2. నోటి ద్వారా వచ్చే మాటలు సదా మధురంగా ఉండాలి. ఒక మాట కూడా మధురత లేకుండా ఉండకూడదు. ముఖంలో ఆత్మీయత, నోటి ద్వారా మధురత మరియు మనస్సు, బుద్ధిలో సదా శుభభావన, దయాహృదయభావన, దాత యొక్క స్థితి కనిపించాలి. అయితే ఇది చేయగలరా? టీచర్స్ చేయగలరా? యువకులు చేయగలరా? బాప్‌దాదా దగ్గరికి యువకుల గ్రూప్ యొక్క ఫలితం

Created by Universal Document Converter

చాలా బాగా వచ్చింది. కోటానుకోట్ల శుభాకాంక్షలు. మంచి ఫలితం వచ్చింది. మంచి అనుభవాలు చేసుకున్నారు. బాప్‌దాదా సంతోషించారు. బాప్‌దాదా అనుభవం కూడా విన్నారు. ఇతరులు వినిపించగా విన్నది కాదు. స్వయంగా బాప్‌దాదా మీ అందరి అనుభవాలు విన్నారు కానీ ఇప్పుడు ఈ అనుభవాలను అమరభవ యొక్క వరదానం ద్వారా అవినాశిగా ఉంచుకోవాలి. మూడు నెలల తర్వాత మధువనానికి వచ్చినా, రాకపోయినా మీ అకౌంట్ ఉంచుకోవాలి. మూడు నెలల తర్వాత విదేశాల నుండి రారు కానీ మీ అకౌంట్ ఉంచుకోవాలి మరియు బాప్‌దాదాకి పంపించాలి. బాప్‌దాదా రైట్ పెడతారు లేదా ఎంత శాతం ఉందో ఫలితం చెప్తారు.అయితే చేతులు ఊపండి. మంచిది.

ఈరోజు శుభాకాంక్షల యొక్క రోజు మరియు బాప్‌దాదా శుభవార్త విన్నారు మరియు చూసారు కూడా! చిన్నచిన్న పిల్లలు కిరీటధారి అయ్యి కూర్చున్నారు. మీకయితే కిరీటం లభిస్తుంది కానీ వీరికి ఇప్పుడే లభించేసింది. నిల్చోండి, చూడండి. కిరీటధారుల గ్రూప్‌ని చూడండి. పిల్లలంటే సదా సత్యమైన మనస్సు కలిగినవారే కదా!మంచిది. చిన్న పిల్లల యొక్క మంచి ఫలితం కూడా బాప్‌దాదా చూసారు, శుభాకాంక్షలు. మంచిది. డబల్ విదేశీయులు నిల్చోండి. చాలా మంది ఉన్నారు. మంచిది.వీరి ఉత్తరాలను కూడా చూసారు. ఉత్సాహం యొక్క ఉత్తరాలు. కొంతమంది ఉత్సాహ, ఉల్లాసాలతో పరివర్తన అయినట్లు వ్రాసారు. వారిలో ఉన్న ఉల్లాసాన్ని వ్రాసారు. కానీ కొంతమంది కొంచెం సోమరితనాన్ని చూపించారు. ఎప్పుడూ సోమరిగా కాకూడదు. అలర్ట్‌గా ఉండాలి.

బాప్‌దాదాకి 1.సోమరితనం 2. మనస్సుని బలహీనం చేసుకోవటం అనేవి ఇష్టం అనిపించవు. ఏమైపోయినా కానీ హృదయాన్ని విశాలంగా ఉంచుకోండి. బలహీనుల హృదయం చిన్నదిగా ఉంటుంది.అందువలన సోమరిగా మరియు బలహీనంగా కాకూడదు. ఉత్సాహ, ఉల్లాసాలతో ఎగురుతూ ఉండాలి. డబల్‌వదేశీయులపై బాప్‌దాదాకి ఎన్నో కోట్ల ఆశలు ఉన్నాయి. భారతదేశంలోని ఆత్మలు ఆశ్చర్యచకితులైపోయేవిధంగా విదేశీయులు తమ ప్రభావాన్ని చూపిస్తారు. రానే వచ్చింది, ఆ రోజు రాబోతుంది, త్వరగా రావాలి.రావాలి కదా? ఆ రోజు రానున్నది కదా? ఆ రోజు వస్తుందా? (త్వరత్వరగా వస్తుంది) అలాగే బాబా అని చెప్పండి. బాప్‌దాదా ముందుగానే శుభాకాంక్షల యొక్క పళ్ళాలను నింపి ఇస్తున్నారు. ఇంత ధైర్యాన్ని డబల్ విదేశీయులలో బాప్‌దాదా చూస్తున్నారు కదా? అలాంటి వారే కదా? విదేశీయులపై చాలా ఆశ ఉంది. మంచిది.

యువకులు కూడా చాలా మంచిగా ఉన్నారు. ప్రవృత్తి వారు కూడా మంచిగా ఉన్నారు. కుమారీలు కూడా చాలా మంది ఉన్నారు. అద్భుతమే అద్భుతం. మంచిది.. సింధీ పరివారం వచ్చారు, మీరు ఏమి అద్భుతం చేస్తారు? సింధీ అని నిమిత్తమాత్రంగా అంటారు కానీ అందరూ బ్రాహ్మణులు. ఏమి చేస్తారో చెప్పండి? (బాబా పేరుని ప్రసిద్ధి చేస్తాం) అందరూ కలిసి చెప్పండి, ఎప్పుడు చేస్తారు? (ఈ సంవత్సరంలోనే) మీ నోటిలో గులాబ్‌జామ్. ధైర్యంగల వారు.(బాబా మీ వరదానం మా వెంట ఉంది) వరదాతయే వెంట ఉన్నప్పుడు ఇక వరదానం వెంట ఉండటం గొప్పకాదు. మంచిది.

ఈ కల్పంలో ఎవరైతే మొదటిసారి వచ్చారో వారు చేతులెత్తండి! మొదటిసారి వచ్చిన పిల్లలకు బాప్‌దాదా చెప్తున్నారు – వెనుక వచ్చినా కానీ వెళ్ళాల్సింది ముందుకి. మిమ్మల్ని చూసి

Created by Universal Document Converter

అందరూ సంతోషించేవిధంగా ముందుకి వెళ్ళిపోండి. అద్భుతం, అద్భుతం, అద్భుతం అనే మాట అందరి నోటి నుండి రావాలి. అంత ధైర్యం ఉందా? మొదటిసారిగా వచ్చిన వారిలో ధైర్యం ఉంది కదా? క్రొత్త సంవత్సరం జరుపుకోవడానికి వచ్చారు అంటే క్రొత్త సంవత్సరంలో ఏదోక అద్భుతం చేస్తారు కదా? అయినా కానీ బాప్‌దాదాకి పిల్లలందరూ అతి ప్రియమైనవారు. అయినా కానీ చాలా తెలివైనపని చేసారు.బాగా ఆలశ్యం అయ్యింది అనే దాని కంటే ముందే వచ్చారు. ఇప్పుడు ఈ హాల్‌లో కూర్చోవడానికి అయితే సీట్ దొరికింది కదా? ఉండటానికి స్థలం దొరికింది కదా? బాగా ఆలశ్యం అయిపోయింది అని బోర్డ్ పెట్టినప్పుడు క్యూలో నిల్చోవలసి వస్తుంది. అందువలన ఇప్పుడైనా కానీ మంచి సమయానికి బాప్‌దాదాని గుర్తించారు అంటే తెలివైన పనే చేసారు. మంచిది. పాత పాండవులు నిల్చోండి. మంచిది.

పాండవుల యొక్క మహిమ కూడా తక్కువైనది కాదు. బాప్‌దాదా యొక్క బిరుదు (టైటిల్) – పాండవపతి. ఇది పాండవుల యొక్క మహిమయే కదా! విజయీ పాండవులు అనే మహిమ కూడా ఉంది. శక్తులకు వరదాని అనే మహిమ ఉంది కానీ పాండవులకు విజయీ అనే మహిమ ఉంది. అయితే ప్రతి ఒక్క పాండవుని మస్తకంలో ఏ తిలకం పెట్టబడి ఉంది? విజయీ తిలకం. అయితే మీరు మీ మస్తకంలో విజయీ తిలకాన్ని చూసుకుంటున్నారా లేదా మర్చిపోతున్నారా? సదా మిమ్మల్ని మీరు విజయీ పాండవులుగా మరియు విజయీ తిలకం మెరుస్తున్నట్లుగా చూస్కోండి. విజయం అనేది ప్రతి పాండవుని యొక్క జన్మసిద్ధ అధికారం. మీరు అధికారులు కదా? అయితే బాప్‌దాదా పాండవులకు విజయీ రత్నాల రూపంలో శుభాకాంక్షలు ఇస్తున్నారు. చాలా మంచివారు మరియు పాండవులు తక్కువైనవారు కాదు.ఆదిలో పాత మాతలు నిల్చోండి. మాతల యొక్క విశేషత ఏమిటి? ఉన్నతోన్నతమైన కర్తవ్యంలో ఉన్నవారు మీ చరణాలపై వంగుతారు.గురుమాత అని మహిమ ఏదైతే ఉందో అటువంటి సత్యమైన పాత్ర మాతలైన మీరు అభినయిస్తారు. ఏదైనా గొప్పరోజున భారతమాతకి జై అంటారు.ఇక ముందు ముందు మాతలైన మీకు జై జై కారాలు చెప్తారు. ఇంత ఉన్నతమైన కర్తవ్యం బాబా మాతలకి ఇచ్చారు. మాతలు జై జై కారాల ధ్వని వింటారా? గురుమాత యొక్క మహిమను ప్రత్యక్షరూపంలో చూపిస్తారు. అటువంటి మాతలే కదా! నిద్రపోయే ఆత్మలను మేల్కొల్పుతారు.మాతలది చాలా మంచి పాత్ర. ఎవరైతే మిమ్మల్ని నిందించారో వారు మిమ్మల్ని కీర్తిస్తారు ఎందుకంటే మీరు బాబా వారిగా అయిపోయారు కదా! ఉన్నతోన్నతమైన భగవంతునికి తోడుగా అయ్యారు. ఈ ఆత్మికనషా ఉంది కదా? అయితే అటువంటి మాతలకి బాప్‌దాదా కూడా నమస్తే చెప్తున్నారు. మంచిది.

కుమారీలు నిల్చోండి – కుమారీలు చేతులు ఊపండి. కుమారీలు కూడా చాలా మంది ఉన్నారు. ఇప్పుడు మీరు సాధారణ కుమారీలు కాదు. ఇప్పుడు మీరందరూ సుకుమారీలుగా, శ్రేష్ఠ కుమారీలుగా అయిపోయారు. కుమారీల గురించి బాప్‌దాదా యొక్క మనస్సులో ఒక ఉత్సాహం ఉంది చెప్పమంటారా? కుమారీలు వింటారా? కుమారీలకు మహిమ ఉంది – 21 వంశాలను ఉద్ధరించేవారు అని. అయితే బాప్‌దాదా చెప్తున్నారు – ఈ సంవత్సరంలో ప్రతి ఒక్క కుమారీ 21 వంశాలను వదిలేయండి కానీ ఒక్కొక్కరూ ఒక్కొక్క వారసులను తయారుచేయాలి, చేయగలరా? ధైర్యం ఉందా? కుమారీలు ఎంతమంది ఉంటారు? (1000 మంది) అంటే 1000 మంది వారసులు ఈ సంవత్సరంలో తయారవుతారు. ఇప్పుడు వారసుల మాల తయారుచేయాలి.

Created by Universal Document Converter

కుమారీలు సరేనా? వారసులు అని ఎవరిని అంటారు? వారసులైన వారి లక్షణాలు ఏవిధంగా ఉంటాయి? అనే ట్రైనింగ్ క్లాస్ ముందుగా దాదీల నుండి తీస్కోండి. అర్థమైందా? ఇలా ఈ సంవత్సరం ఒక్కొక్కరూ ఒక్కొక్క వారసుడిని తయారుచేస్తే అప్పుడు బాప్‌దాదా వారసుల మాలను తయారుచేస్తారు. సరేనా? ఈ సంవత్సరంలో ఏదోక నవీనత చేస్తారు కదా!

మధువనం వారు లేవండి. మధువనం వారు చతురమైనవారు. మధువనం వారికి ముందు స్థానం లభిస్తుంది. మధువనం వారి యొక్క సేవా చమత్కారం కూడా అందరినీ మధువనానికి ఆకర్షితం చేస్తుంది. ఎవరిని అడిగినా అందరి నోటి నుండి మధువనం మధువనమే అనే మాట వస్తుంది. సేవలో నెంబర్‌వన్ అని. ఈవిధంగా ఉన్నారా? నెంబర్‌వన్‌గా ఉన్నారా లేదా నెంబర్‌వారీగా ఉన్నారా? నెంబర్‌వన్‌గా ఉన్నారు. బాప్‌దాదా సదా మధువనం నివాసీయులను నెంబర్‌వన్ దృష్టితో చూస్తారు. నెంబర్‌వారీగా ఉండకూడదు. నెంబర్‌వన్‌గా ఉండాలి. నెంబర్‌వన్ కదా! ఎవరు దాదీ దగ్గర ఫిర్యాదు చేయకూడదు. అందరు సంపూర్ణంగా అవుతున్నారు కనుక ఏవిధమైన ఫిర్యాదులు ఉండకూడదు. మంచిది. అయినప్పటికీ అందరు అలసిపోని సేవాధారులు. అందరు మధుబన్ సేవాధారులనే అడుగుతారు. మహా మండలేశ్వరులు కూడా మధువనం సేవాధారులను మాకు పంపించండి అని చెప్పి వెళ్తారు. నెంబర్‌వన్ అయితే అయ్యారు కదా! మంచిది, పక్కాగా కూడా ఉన్నారు, మంచిగా కూడా ఉన్నారు. బాప్‌దాదా అలానే చెప్తారు అని అనుకోకండి. బాప్‌దాదాకి అయితే మంచిగా అనిపిస్తున్నారు. మరలా బాప్‌దాదా చూస్తున్నారు అప్పుడప్పుడు ఎక్కువ పని అయినప్పుడు ఎక్కువ బరువు కూడా అవుతున్నారు కానీ అమరంగా ఉంటున్నారు. అమరభవ యొక్క వరదానం లభించింది. అమరంగా ఉన్నారా? మంచిది.శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

మంచిది, టీచర్స్ లేవండి, బాప్‌దాదా టీచర్స్‌ను సదా ఇదే దృష్టితో చూస్తారు – ప్రతి టీచర్ యొక్క ముఖకవళికలలో బాప్‌దాదా కనిపించాలి అని. ముఖంలో బ్రహ్మాబాబా యొక్క ముఖకవళికలు మరియు భృకిటిలో జ్యోతిర్బిందువు యొక్క రూపం కనిపించాలి. ఏ టీచర్‌ని చూసినా అందరి నోటి నుండి వీరు బాబా సమానమైనవారు అనే మాట రావాలి. వీరు బ్రహ్మాబాబాలా అనిపిస్తున్నారు, శివబాబాలా అనిపిస్తున్నారు అని రావాలి. బ్రహ్మాబాబా యొక్క స్లోగన్ ఇదే ఉండేది – నేను ఏ కర్మ చేస్తే నన్ను చూసి అందరు అదే చేస్తారు అని. అదేవిధంగా ప్రతి ఒక్క టీచర్‌కి ఇదే స్లోగన్ స్మృతి ఉండాలి – ఏ కర్మ, ఏ వృత్తి, ఏ మాట, ఏ విధితో మనం చేస్తామో అందరు అదే చేస్తారు అని. బ్రహ్మాబాబా యొక్క గద్దె టీచర్స్ అయిన మీకు కూర్చోవడానికి బాప్‌దాదా ఇచ్చారు. మురళి వినిపించడానికి నిమిత్తులు టీచర్స్ కనుక బాబా యొక్క గద్దె లభించింది. డ్రామానుసారం టీచర్స్ అయిన మీకు చాలా, చాలా ఉన్నతమైన కర్తవ్యం లభించింది. బాప్‌దాదా కూడా సదా టీచర్స్‌ను ఇదే విశేషమైన మహత్వంతో చూసారు. మహానాత్మలు, మహత్వం కలిగినవారు. ఇలా ఉన్నారు కదా? ఎప్పుడైనా విద్యార్థి నుండి సర్టిఫికెట్ తీసుకున్నారా? బాప్‌దాదా అయితే చూస్తూ ఉంటారు. ప్రేమతో పట్టుకున్నారు కనుకే టీచర్స్‌గా అయ్యారు. బాబా అయితే ప్రేమతో పట్టుకున్నారు ఇప్పుడు దాదీలు మీ చెవి పట్టుకుంటారు. అయినప్పటికీ ధైర్యం పెట్టుకుని నిమిత్తంగా అయ్యారు కదా! (టీచర్స్ చాలా మంచివారు అని దాదీ చెప్తున్నారు) చాలా మంచిది, శుభాకాంక్షలు. ఒకవేళ టీచర్స్ కనుక లేకపోతే ఇన్ని సేవాకేంద్రాలు ఎలా తెరవబడుతాయి? మీ అందరికీ శుభాకాంక్షలు.

Created by Universal Document Converter

బాప్‌దాదా అయితే చాలా, చాలా శ్రేష్టదృష్టితో చూస్తారు. టీచర్స్ కూడా చాలా మంది వచ్చారు. మంచిది, ధైర్యం మరియు శ్రమకి శుభాకాంక్షలు.

హాస్పటల్ వారు మిగిలి ఉన్నారు. హాస్పటల్ వారు కూడా క్రొత్త సంవత్సరం యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు చాలా మంచిగా వ్రాసారు మరియు బాప్‌దాదాకి సదా నిశ్చయం మరియు నిశ్చింత ఉంటుంది.ఈ హాస్పటల్ అనేకాత్మలను బ్రాహ్మణజీవితంలోకి తీసుకుస్తుంది అని. బ్రాహ్మణుల యొక్క సేవ కూడా చేస్తున్నారు మరియు బ్రాహ్మణులను కూడా తయారుచేస్తున్నారు. పెద్ద,పెద్ద వి.ఐ.పిలు కూడా హాస్పటల్ పేరు విని ప్రభావితం అవుతారు. ఇప్పుడు మీ దగ్గరికి వస్తారు.చార్ట్ కూడా మంచిగా వ్రాసారు మరియు ప్రతిజ్ఞ కూడా మంచిగా చేసారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. సంకల్పానికి నిమిత్తంగా మీరు అయ్యారు కానీ అందరు చాలా అభిరుచితో చేసారు. మంచిది. మీ అందరి యొక్క ప్రతిజ్ఞ పత్రం చదివి బాప్‌దాదా సంతోషం అవుతున్నారు, అందువలన శుభాకాంక్షలు. ఇప్పుడు ఎవరైతే విజ్ఞాన సాధనాల ద్వారా వారు కూడా బాప్‌దాదా మా యొక్క పేరు తీసుకోలేదు అని సంతోషం అవుతున్నారు కానీ బాప్‌దాదా చూస్తున్నారు - ఎవరు ఎక్కడ చూస్తున్నా, వింటున్నా వారు కూడా లేవండి! సంతోషం అవుతున్నారు. విని సంతోషిస్తున్నారు మరియు నవ్వుకుంటున్నారు. బాప్‌దాదాకి పిల్లలందరి యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు మరియు మనస్సు యొక్క ప్రేమ చాలా శ్రేష్టంగా అనిపిస్తుంది. మనస్సు యొక్క ప్రేమ ఉంటే సమయానికి చేరుకుంటారు. చాలా ఉత్సాహంతో వింటున్నారు కూడా, చూస్తున్నారు కూడా! కొంతమంది చూడటంలేదు కానీ వింటున్నారు.చాలా మంది వింటున్నారు.బాప్‌దాదా ప్రతి ఒక్క పిల్లవాడికి పేరు,పేరున మరియు విశేషత అనుసరించి శుభాకాంక్షలు ఇస్తున్నారు. వారు కూడా చేతులు ఎత్తుతున్నారు మరియు చేతులు ఊపుతున్నారు. మంచిది.

పిల్లలందరి యొక్క కార్డులు మరియు పత్రాలు, క్రొత్త సంవత్సరం యొక్క శుభాకాంక్షలు చాలా, చాలా వచ్చాయి. బాప్‌దాదా చెప్తున్నారు - పిల్లలూ! మీ యొక్క కార్డ్ కంటే ముందు మీ యొక్క హృదయం నా దగ్గరికి చేరుకుంది అని. బాప్‌దాదా అందరి యొక్క హృదయం చూసి సంతోషిస్తున్నారు.ఖర్చు అయితే అవుతుంది మరలా రేపు ఈ కార్డులన్నీ స్మృతిచిహ్న రూపంలో ఉండిపోతాయి. కానీ బాప్‌దాదా ఈ విషయానికి సంతోషం అవుతున్నారు, ఖర్చు చూడటంలేదు. పిల్లల మనస్సు యొక్క ధ్వని ఏమిటి అనేది బాప్‌దాదా చూస్తున్నారు. మనస్సులోని ప్రేమ చేతుల ద్వారా కార్డులోకి వచ్చింది కనుకే ఒకరి కంటే ఒకరు మంచి, మంచిగా కార్డులు తయారుచేసారు. కార్డులు ఇక్కడ ఉన్నాయి కదా మీరు చూడండి. మంచిది.

**విశ్వంలో నలువైపుల ఉన్నటువంటి సఫలతామూర్తి పిల్లలకు, అన్నీ సఫలం చేసుకునే తీవ్రపురుషార్థి పిల్లలకు, సదా మీ యొక్క అకౌంట్‌ని పరిశీలించుకునే పరిశీలకులకు మరియు భవిష్యత్తుని తయారుచేసే శ్రేష్టాత్మలకు, సదా మీ యొక్క ప్రతి అడుగులో బాబాని ప్రత్యక్షం చేసే గ్రేట్, గ్రేట్ గ్రాండ్‌ఫాదర్ యొక్క గ్రాండ్ సన్స్‌కు బాబా మరియు దాదా యొక్క చాలా, చాలా, చాలా, చాలా ప్రియస్మృతులు, శుభాకాంక్షలు మరియు నమస్తే.**

Created by Universal Document Converter